
ఆంధ్ర సచిత్ర వారపత్రిక



24-10-80

ఒక రూపాయి

దసరా సంచిక



"మానవుడు - మహనీయుడు" లో
శోభన్ బాబు, సుజాత.

రు. 43-00 ఆదా చేయండి

కవిసమ్రాట్ శ్రీ విశ్వనాథ సత్యనారాయణ గారి 4వ వర్ధంతి సందర్భముగా

ఆంధ్ర పాఠక లోకానికి ఒక అపూర్వ అవకాశం

విశ్వనాథవారి "పురాణవైర గ్రంథమాల" పునర్ముద్రణ

(భారతదేశ చరిత్ర ఆధారంగా రచింపబడిన రాజకీయ నవలలు)

బాపు పంచరంగుల ముఖ చిత్రములతో

నవంబరు 2వ తారీఖున వెలువడుతున్నాయి

1. భగవంతుని మీద పగ	15·00	7. అమృతవల్లి	12·00
2. నాస్తిక ధూమము	15·00	8. పులిమ్రుగ్గు	12·00
3. ధూమరేఖ	15·00	9. నాగసేనుడు	12·00
4. నందోరాజా భవిష్యతి (రాక్షస మంత్రి నీతి)	15·00	10. హెలీనా (గ్రీకు సేనాపతి సెల్యూకస్ కుమార్తె వివాహగాథ)	15·00
5. చంద్రగుప్తుని స్వప్నము (చాణక్యమంత్రి నీతి)	15·00	11. వేదవతి	15·00
6. అశ్వమేధము	12·00	12. నివేదిత •	15·00

1. 168/రు.ల విలువగల పై పూర్తిసెట్టు విడుదలనాటికి ముందుగానే మీరు రిజర్వు చేసుకొంటే 125/రు.లకే ఉచిత పోస్టేజితో లభ్యమగును. మీరు చేయవలసినదల్లా రు.120/- వెంటనే డి.డి. ద్వారాగాని, M.O. ద్వారాగాని పంపటమే. విడుదల అయిన తరువాత మీ సెట్టు, మిగిలిన అయిదు రూపాయలకు V.P.P. ద్వారా పంపబడును.

2. విడి పుస్తకములు కావలసినవారు పుస్తకముల ఖరీదులో రూపాయి తగ్గించి M.O చేసినచో పోస్టు ఖర్చులు మేమే భరించి ఆ ఒక్క రూపాయికి V.P.P. పంపగలము.

3. ఈ అవకాశం నవంబరు 2వ తారీఖు వరకే. ఆ తేదీ లోపల మాకు అందిన ఆర్డర్లు మాత్రమే అంగీకరించబడును వెంటనే మీ సెట్టు తగ్గింపబడిన ధరకే రిజర్వు చేసుకొనండి.

"DOLPHIN"

VISWANADHA PAVANI SASTRY B.Com;

V.S.N & CO, MARUTHI NAGAR, VIJAYAWADA-520004, Phone: 61378

లోకంపోకడ * డిటిమోన్



ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు :
[1938—1972]

శుక్రవారం : 24–10–'80
రవుద్రినామ సం. ఆశ్వియుజ బ. పాడ్యమి
సంపుటము 74 : సంచిక 6

సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్టులో ఏడాది చందా రు. 54–60
ఆరు మాసాల చందా రు. 27–30
విడి ప్రతి వెల ఒక రూపాయి
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

అందరికీ
ఆంధ్రసచిత్ర వారపత్రిక
దసరా శుభాకాంక్షలు!



తలలో ముడుచుకున్నట్టే మీ శరీరాన్ని అలంకరించుకోడానికి రంగు రంగుల పువ్వుల గుత్తులు...

మీ శరీరాన్ని పువ్వులతో అలంకరించుకొనేందుకు ఆకర్షణీయంగా అందాలుచిందే ఇంపైన పువ్వుల విన్యాసంతో క్రొత్తరకం మెట్టూర్ ప్రింటులను ప్రవేశ పెడుతున్నారు.

కని విని ఎరుగని అప్పుడే వికసించిన మనోహరమైన పువ్వులవర్ణ విలాసము పసుపుపచ్చని చామంతులు. పరవశపరచే చంపకాలు. సొగసుగా వికసించిన ఎఱ్ఱ గులాబీలు కంటికి ఇంపైన వంగపుఛాయ పువ్వులు. కనకాంబరాలు, కాశీరత్నాలు ఇంకా ఎన్నెన్నో....

ప్రత్యేకంగా తయారైన మెట్టూర్ ప్రింటులు అలాగే ఉపయోగించవచ్చు లేకపోతే సూపర్ ఫైన్ మెట్టూర్ పాప్లిన్‌లతో జోడించి వాడుకోవచ్చు.

అంతేగాకుండా అలరించే మెట్టూర్ ప్రింటులు మరియు మెట్టూర్ పాప్లినులు ఎంతో మన్నికైనవి... రంగు వెడనివి మా క్రొత్త క్రొత్త రకాలు ఒక్కసారి వచ్చి చూడండి.

మెట్టూర్ ప్రింటులు, పాప్లిన్‌లు

మీరు అభిమానించే
మెట్టూర్ మల్లులు, లాంగ్‌క్లాత్
తయారుచేసేవారే వీటిని తయారుచేస్తున్నారు.


OBM 6352 TG



మార్కండేయ పురాణం

'కాత్యాయని' తొమ్మిది అవతారాల గాథలు!

కాత్యాయని తొమ్మిది అవతారములు దాల్చి ఒక్కొక్క అవతారమునందు ఒక్కొక్క రాక్షసుని వధించి విశ్వమును రక్షించెనని, ఆ దేవీ అవతారముల ఉత్పత్తిని గురించి "మార్కండేయ పురాణము" నందు కొన్ని కథలున్నాయి.



మధుకైటభుల వధ

దేవి ప్రథమావతారము 'మాయాదేవి'— పూర్వము విష్ణువు శేషతల్పంపై యోగనిద్రా పరవశుడై యుండగా, ఆయన కర్ణముల నుండి జనించిన మధు, కైటభులను రక్కసులు బ్రహ్మగురించి తపస్సుచేసి "నీరు లేని ప్రదేశంలో తప్ప తమకు చావు లేకుండా" వరము పొంది అహంకార పూరితులై తమ వరపు దాత అయిన బ్రహ్మపైననే దాడి చేయగా, గత్యంతరంలేక బ్రహ్మ యోగమాయ (కాత్యాయని అవతారం)ను శరణు వేడెను. యోగమాయ విష్ణువును మేల్కొలుపగా దీర్ఘకాలము వారిరువురతో పోరాడి వారిని జయింప నశక్యుడై పోయెను. అప్పుడు మాయ వారిని మాయా మోహితులుగా చేయగా వారు విష్ణువును తమతో అంతకాలము పోరాడి నందులకు వరమేదైనా కోరుకొమ్మనగా, విష్ణువు వారి మరణమును కోరి వారిని నడుముల వరకు ఎత్తి తన తొడలపై నుంచి సంహరించెను. తన ప్రభావముచే విష్ణువుకు విజయము లభింపజేసి దనుజ సంహారము చేసిన ఈ యోగ మాయయే మహాకాళి!

మహిషాసుర మర్ధన

దేవి ద్వితీయావతారము 'మహిషాసుర మర్దని'— ఒకానొకసారి మహిష రూపుడైన నొక రాక్షసుడు బలదర్పమున దేవతలపై దాడి చేసి ముల్లోకములను ముప్పతిప్పలుపెట్టి ఇంద్రుని పదవీభ్రష్టుని చేయగా, విష్ణువు, పరమేశ్వరుడు మహిషునిపై కోపోద్రిక్తులు కాగా వారి ముఖము నుండి జ్వాలా రూప తేజస్సు వెలువడెనట. ఆ తేజస్సుకు సకల దేవతల శక్తులు తోడై సింహాసనియై ఒక మహాశక్తి యుద్భవించి మహిషాసురుని అంతము చేసి 'మహిషాసుర మర్దని'గా నిలిచిపోయినది.


శుంభ, నిశుంభులు!

దేవి మూడవ అవతారము 'చాముండి'— పూర్వము గంగా స్నాన సమయమున పార్వతీ దేవి దేహము నుంచి ఒక దివ్యాంగన ఉద్భవించెనట. ఆమెను శుంభ, నిశుంభులను రాక్షసులు మోహించి తమ్ము వివాహమాడమని కోరిరట. ఆమె అందుకు అంగీకరించకపోగా ధూమ్రలోచనుడను తమ సేనానిని పంపగా, వానిని ఆమె వధించెనట. తర్వాత చండ ముండులను వారిని పంపగా ఆ సుందరి ప్రళయాకృతి దాల్చి చండుని శిరస్సు నరికి, ముండుని శూలముతో వంతమొందించి 'చాముండి' అనే పేరు పొందెనట. చివరకు శుంభ, నిశుంభులే పోరుకు తలపడగా, వారిని సైతం మెదిరించి వారిని వధించెనట.

'నంద' వృత్తాంతం

నాలుగవ అవతారము 'నంద' నందుని గృహమున 'నంద'గా జన్మించి, వసుదేవునిచే కంసునివద్దకు కొనిపోబడి, కంసుడామెను చంపుటకు పైకి విసరగా అంతరిక్షములో అలాగేనిలిచి 'నీ పతనమునకు హేతువయిన శక్తిస్వరూపుడు నందునింట పెరుగుచున్నాడు' అని చెప్పి అదృశ్యమై రాక్షస పతనానికి నాంది పలికినదట.

ఆంధ్రదేశంలో బొమ్మలకొలువులో కూడా అమ్మవారి తొమ్మిది అవతారాలు పెడతారు!



రక్తదంతి

అయిదవ అవతారము 'రక్తదంతి' — లోకశాంతికి నిరోధకులుగానున్న రాక్షస గణాలను చీల్చిచెండాడటం మూలంగా ఆమె దంతాలు రక్తసిక్తములైనందున ఈ నామధేయం వచ్చిందని పురాణం!

శాకంభరి గాథ

ఆరవ అవతారము 'శాకంభరి'— ఒకానొక సారి లోకమంతా కాటకం వచ్చి, ప్రజలు ఆహార, పానీయాలు లేక ఎన్నో ఇక్కట్లకు గురికాగా, దేవి ప్రజలకు శాకములు, ఫలములు, ఇత్యాది వస్తు సముదాయమును ప్రసాదించి ప్రోచుటచే 'శాకంభరి' అనే వ్యవహార మేర్పడెనట.

'భ్రామరి' వృత్తాంతం

ఏడవ అవతారమున 'దుర్గ'ముడనే రాక్షసుని వధించి 'దుర్గ' అనియు, ఎనిమిదవ అవతారమున 'మాతంగుని' సంహరించి 'మాతంగి' గాను, వ్యవహార మేర్పడెను. తొమ్మిదవ అవతారమున దేవి 'అరుణుడ'నే రాక్షసుని భ్రమరముల సహకారముతో నంత మొందించినందున 'భ్రామరి'యని సార్థకనామధేయురాలయ్యెను.

సమస్త దేవతల శక్తుల సమ్మైక్య స్వరూపంగా దుర్గాదేవి భాద్రపద బహుళ అమావాస్యనాడు అవతరించి, లోకకళ్యాణార్థం దానవత్వాన్ని విర్జించిన ఈ నవరాత్రులు 'దేవీనవరాత్రులు' అయ్యాయి!


ప్రళయానంతరం, అంధకారాన్ని చీలుస్తూ దేవి చల్లని చూపులు శరత్కాల వెన్నెల కాంతులను ప్రసరించాయి. ఆమె మందహాసములో శరశ్చంద్రికలు వెల్లివిరియ చేసిన ఈ నవరాత్రులు 'శరన్నవరాత్రులు'గా పేరుపొందినవి. దేవి నిశా సమయంలో రాక్షస వధ గావించినది కనుక దేవీపూజకు రాత్రిసమయమే నిర్దేశితమైనది.

దేవి కన్యాత్వంలో నవాంశాలు ధరించినది కనుక పాడ్యమి నుండి నవమి వరకూ దుర్గాపూజ మంత్రోక్తంగా చేయుటయేగాక నవదుర్గలను అను తొమ్మిది దినాలు తొమ్మిది మంది కన్యలను సత్కారించుట కూడ సంప్రదాయమైనది. దుర్గాదేవి వీర రసస్ఫూర్తికి ప్రతీక కనుక నవరాత్రులలో 'ఆయుధ పూజ' కూడ ఆచారంగా చోటు చేసుకొన్నది.

'సర్వరక్షాకరస్వరూపిణి, అజ్ఞానధ్వాంత నాశని' అయిన 'దుర్గామాత'ను ఈ నవరాత్రి శుభపర్వదిన తరుణంలో వాంఛితార్థసిద్ధికీ, సకల అనర్థ నాస్తికీ యిలా స్తుతించుతారు—

"సర్వమంగళ మాంగల్యే, శివేసర్వార్థసాధకే శరణ్యే త్ర్యంబకేగౌరీనారాయణీనమోస్తుతే"

మారుతి





మువ్వల మురళి



సీరియల్ — ఆర్. సంధ్యాదేవి

44

(గత సంచిక తరువాయి)

జరిగిన కథ —13 : పి. యు. సి. పాసయిన మల్లిఖార్జునరావు చెల్లెలు హరితకు, తెచ్చిన ఏ సంబంధమూ నచ్చటంలేదు. తన పెద్ద మామయ్య శంకరంగారి కూతురు లీల పెళ్ళికి మద్రాస్ వెళ్తుండగా ఆమెకు ట్రైన్‌లో 'కృష్ణసుమంత్'తో పరిచయ మేర్పడుతుంది. అతని అందాన్ని మనసులో మెచ్చుకొంటుంది. మళ్ళీ అతను లీల పెళ్ళిలో కనబడ్డప్పుడు ఆమె కలవరపడుతుంది. మామయ్య కొడుకయిన కుమార్ భార్య శైలజ కోరగా ఆమెతో బలభద్రరావుగారింటికి వెళ్తుంది హరిత. విజయమ్మా, బలభద్రరావు గార్ల ఏకైక పుత్రుడే ఈ కృష్ణసుమంత్ అని తెలుసుకుంటుంది హరిత. విశాఖపట్నంలో లాయర్‌గా పనిచేస్తున్న కృష్ణసుమంత్‌కి రామనాథం మేష్టారు ద్వారా పరిచయమైన తండ్రిలేని రోజాను, ఆమె తల్లి సీతమ్మను సంరక్షిస్తుంటాడు. తన ఫ్రెండ్ తమ్ముడికి ఉద్యోగం వేయించమని అడగటానికి వస్తాడు మల్లిఖార్జునరావు. అతనికే విషయమూ మరునాడు చెబుతానని చెప్పి, వచ్చేటప్పుడు హరితను కూడా తీసుకురమ్మని వాళ్ళని డిన్నర్‌కి ఆహ్వానిస్తాడు కృష్ణసుమంత్. మల్లిఖార్జునరావు చాకచక్యంగా హరితను డిన్నర్‌కు తీసుకువెళ్తాడు. కృష్ణసుమంత్ ఫ్రెండ్ శాస్త్రి ద్వారా అతని తల్లిదండ్రుల అడ్రస్ కనుకొని, వెళ్ళి హరిత పెండ్లి విషయం మాట్లాడివస్తాడు మల్లిఖార్జునరావు. కృష్ణసుమంత్ తల్లిదండ్రులు వచ్చి, హరితతో అతని పెళ్ళి నిశ్చయం చేసి వెళ్తారు. కృష్ణసుమంత్, హరితల వివాహం అతివైభవంగా జరిగిపోతుంది. కొన్ని కారణాలవల్ల కృష్ణసుమంత్, హరితల మధ్య ఘర్షణలు మొదలౌతాయి. రోజా తల్లి చనిపోగా, ఆమె కర్మకాండలన్నీ కృష్ణసుమంతే జరిపిస్తాడు. రోజా కృష్ణసుమంత్‌ల మధ్య అక్రమ సంబంధం ఉన్నదని ఒకామె ద్వారా తెలుసుకొన్న హరిత, భర్తను నిలదీసి అడుగుతుంది. అతని నుండి ఏ సమాధానం రాకపోయేసరికి, తన అన్నగారు వాళ్ళ వూరినుండి రాగానే వాళ్ళదగ్గరకు వెళ్ళిపోవడానికి నిశ్చయించు కొంటుంది హరిత. ఈలోగా తను వుంటున్న వీధిలోని వాళ్ళంతా సూటిపోటి మాటలతో కాకుల్లా పొడుస్తుంటే భరించలేక కృష్ణ సుమంత్ ఇంటికి వచ్చినరోజాను అతను తన గెస్ట్‌రూంలో వుంచుతాడు. హరిత ఇంటి విషయాలు పట్టించుకోకుండాముభావంగా ఉండటం చూసి కృష్ణసుమంత్, ఆ ఇంటి బాధ్యతలు అన్నీ రోజాకే అప్పగించేస్తాడు. రోజా కృష్ణసుమంత్‌ల చనువును చూసి సహించలేక, తను ఆ ఇంట్లో నుంచి వెళ్ళిపోతున్నట్లు ఉత్తరం ద్వారా తెలియజేసి వెళ్ళి పోతుంది హరిత. చెల్లెలి సంసారం ఎలాగైనా చక్కదిద్దాలని ప్రయత్నిస్తుండగా, అనుకోని విధంగా ఓ ఖూనీకేసు నెత్తిమీదపడి జైలుపాలవుతాడు మల్లిఖార్జునరావు.

హరిత ఆ రాత్రి అంతా ఆలోచిస్తూ పడుకుంది. ఆమెలోఅభిమానం, అహంకారం, ఒకపక్క తలెత్తుతూంది. అన్నా వదినల దీన వదనాలు కళ్ళ ముందు నిలుస్తుంటే, తల్లిశోకాలు, బాబుఏడ్పు చెవుల్లో మారు మ్రోగుతుంటే, హరితకు దుఃఖంతో గుండెలు అవిసిపోతున్నాయి.

భర్త దగ్గరకు వెళ్ళి ప్రాధేయపడి అడగాలా! వద్దా? పెంచుకున్న అభిమానాన్ని, అహంకారాన్ని త్రుంచేసుకుని ఆయన సహాయం కోరి వెళ్ళాలా! వద్దా?

ఆమె మనసులో సంఘర్షణ బయలు దేరింది.

వెళ్ళాలా? వద్దా ?

వెళ్ళాలా? వద్దా?

ఇవే ప్రశ్నలు ఆమె మస్తిష్కంలో పరిభ్రమిస్తున్నాయి. హరితకు పిచ్చెత్తిపోతున్నట్టుగా వుంది.

భగవంతుడా! ఎంత నిర్దాక్షిణీయుడివి అయ్యా! నా పంతం, పౌర్షం చెల్లకుండా చెయ్యడానికి నాకీ పరీక్ష పెట్టావా! కాదని గడపదాటి వచ్చేశాక, తిరిగి ఆయన కాళ్ళ దగ్గరకు ఎలా వెళ్ళను? వెళ్తే ఆయన తనని నిరసనగా చూడరా?

ఆ రోజా గుప్పెట్లో చిక్కుకున్న ఆయన తనతో అసలు మాట్లాడతారా ?

హే భగవంతుడా! ఇప్పుడు నన్నేం చెయ్యమంటావు!

మనసులోనే కుళ్ళి కుళ్ళి ఏడ్చింది, ఏటూ నిర్ణయించుకోలేక సతమత మవుతూ.

*   *   *

కృష్ణసుమంత్ ఈ వార్త వినటంతోనే మతి పోయినట్లు అయింది.

మల్లిఖార్జునరావుని సెంట్రల్ జెయిల్లో పెట్టిన తరువాత, కోర్టుకి హాజర్ పరచటం ప్రాసిక్యూటర్ అతను ఈ హత్య చేశాడా? లేదా? అని ప్రశ్నించటం, మల్లిఖార్జునరావు అన్నిటికి సమాధానం చెప్పటం జరిగింది.

మీ తరపున లాయర్స్ ఎవరైనా వున్నారా అని అడిగితే, అతను వెంటనే ఏం చెప్పలేక పోయాడు. క్షణం ఆలోచించి కృష్ణసుమంత్ పేరు చెప్పాడు. కేసు రిజిష్టర్ అయిపోయింది. మళ్ళీ అతన్ని జైలుకి తీసుకెళ్ళారు.

ఇక మల్లిఖార్జునరావు ఆ హత్య చేశాడా? లేదా! అన్నది తేల్చాలి. ఈ విషయాలు

అన్నీ తెలుసుకుని, అతను వెంటనే సెంట్రల్ జైయిల్ కి వెళ్ళి, సూపరెంటెండెంట్‌తో మాట్లాడాడు కృష్ణసుమంత్.

కటకటాల వెనక మల్లిఖార్జునరావు మాసిన గడ్డంతో, లోతుకుపోయిన కళ్ళతో, దిగులుగా దీనంగా కనిపించాడు. ఆ క్షణంలో కృష్ణసుమంత్‌ని చూడగానే మల్లిఖార్జునరావు కళ్ళు సంతోషంతో తళుక్కున మెరిశాయి. గుండెల్లో ఆనందం ఒక్కసారి పొంగి పొర్లింది.

'నాకోసం, నన్ను చూడడానికి వచ్చారా?' అన్నట్టు చూశాడు.

అతనివైపు జాలిగా చూశాడు కృష్ణసుమంత్.

మల్లిఖార్జునరావు ఆ ఖూనీ చెయ్యలేదని అతనికి తెలుసు, న్యాయ ధర్మాన్ని, వృత్తి ధర్మాన్ని బట్టి ఆలోచిస్తే! వాళ్ళ యిద్దరి మధ్యా వున్న పంతాలు, పట్టుదలలు విస్మరించి న్యాయంకోసం పోరాడి, అతను నిర్దోషి అని నిరూపించి, అతన్ని విడుదల చేయించాలి! అప్పుడే తను నిజమైన న్యాయవాది. మనసులో గట్టిగా నిర్ణయించుకున్నాడు.

కృష్ణసుమంత్‌ని చూడగానే మల్లిఖార్జునరావు తప్పు చేసినట్టు తల వంచుకున్నాడు. అతనితో కాసేపు మాట్లాడి ఇవతలకు వచ్చేశాడు.

*   *   *

హరితను చూడగానే సెక్రటరీ కంగారు పడిపోయాడు. 'లోపలకు వెళ్ళండి' అన్నాడు.

హరిత మౌనంగా లోపలకు వెళ్ళింది. నౌకర్లు అంతా ఆశ్చర్యంగా 'అమ్మగారూ!' అన్నారు. రాని నవ్వు బలవంతంగా పెదవుల మీదకు తెచ్చుకుని వాళ్ళను పలకరించింది.

"బాబుగారు లోపల వున్నారా!" అంటూ ప్రశ్నించింది.


"మేడమీద వున్నారమ్మా! ఇప్పుడే ఎక్కడికో వెళ్ళి వచ్చారు" అని చెప్పాడు నౌకరు, హరిత మేడమీదకు వెళ్తుంది అన్న వుద్దేశంతో.

ఆమె మేడమీదకు వెళ్ళే ప్రయత్నం ఏమీ చెయ్యలేదు. అక్కడ సోఫాలో కూర్చుంటూ అంది—

"బాబుగారితో నేను వచ్చాను అని చెప్పు."

నౌకరు తల వూపి వెళ్ళిపోయాడు.

హరిత హాలంతా కలయ చూసింది. ఆ



మువ్వల మురళి

హాలులో ప్రతీవస్తువూ తనకి చిరపరిచితాలే. కళ్ళనీళ్ళు గిర్రున తిరిగాయి. ఎన్ని ఆశలు గుండెల్లో నింపుకుని ఈ యింట్లో అడుగు పెట్టింది తను. తన యిల్లు, తన సంసారం అని ఎంత మురిసిపోయింది! కాని యిప్పుడు! తనకి మిగిలింది ఆశలన్నీ కరగిపోయి, కన్నీళ్ళు మిగిలాయి. ఆలోచిస్తూ అలా బొమ్మలా కదలకుండా కూర్చుంది.

మేడమెట్ల దగ్గర చప్పుడు అయితే చివ్వున తల ఎత్తి చూసింది. అతను మేడ మెట్లు దిగి వస్తున్నాడు. అప్రయత్నంగా లేచి నిలబడింది, హరిత.

క్షణం ఇద్దరి చూపులు కలుసుకున్నాయి.

"హరితా!" అతని కళ్ళలో కాంతి తొంగి చూసింది. పెదవులపై దరహాసం మెరిసింది.

అతని పిలుపుకి ఆమె మెత్తబడి పోలేదు. బింకంగా అంది—

"మీతో పర్సనల్‌గా మాట్లాడాలని వచ్చాను." కోపంగా చూస్తూ.

తలవూపి, ఆమెకు పక్కనున్న డ్రాయింగ్ రూమ్‌లోకి తీసుకువెళ్ళాడు.

అతని వెంట డ్రాయింగ్ రూమ్‌లో అడుగు పెట్టింది. ఆమెకు ఎదురుగా సోఫాలో కూర్చుంటూ, "ఊఁ ఏమిటో మాట్లాడాలి అన్నావు" అన్నట్టు ఆమెవైపు చూశాడు.

ఆమె క్షణం ఆగి అడిగింది. "మా అన్నయ్య అరెస్ట్ అయ్యాడని మీకు తెలుసా?"

అతను మాట్లాడలేదు. క్షణం మౌనం వహించి అన్నాడు— "నేను వూళ్ళో లేను, తరువాత తెలిసింది."

"మీరు... మీరు" అంటూ ఆగింది. ఆపై చెప్పడానికి అభిమానం అడ్డువచ్చింది.

ఏమిటని? అన్నట్టు భార్యవైపు చూశాడు.

"అదే, మా అన్నయ్యను మీరు ఎలా అయినా విడిపించమని... అదే మా వదిన నన్ను మీ వద్దకు పంపించింది."

అతని ముఖం గంభీరంగా మారింది.

"మీ అన్నయ్యను విడిపించటం అంత సులభం కాదు." తాపీగా చెప్పాడు.

ఎందుకని? అన్నట్టు చూసింది.

"అతను ఈ హత్యచేసి వుంటే విడిపించటం తేలిక కాదు. నేరంచేసినవాళ్ళు తప్పక శిక్ష అనుభవించవలసిందే."

"లేదు, మా అన్నయ్య ఈ హత్య చెయ్యలేదు" అంది ఆవేశంగా.



"చెయ్యలేదని గ్యారంటి ఏమిటి! నీకు ఏమిటి అంత నమ్మకం?" సూటిగా ప్రశ్నించాడు.

"లేదు. మా అన్నయ్య అటువంటివాడు కాదు. ఈ హత్య మా అన్నయ్య చేయలేదు. మా అన్నయ్య హంతకుడు కాదు. నిర్దోషి" అంది దృఢనిశ్చయంగా.

"ఏమిటి అంత నమ్మకం?" అతని కంఠస్వరంలో రవ్వంత హేళన మిళితమై వుంది.

"మా అన్నయ్య సంగతి నాకు బాగా తెలుసు కాబట్టి."

"రక్తసంబంధంపై అంతనమ్మకమా?" అతను అదోరకంగా నవ్వాడు.

హరిత ఆ మాట వింటూనే దెబ్బ తిన్నట్టు చూసింది.

"అంటే! అంటే ఈ నేరం మా అన్నయ్య చేశాడనా మీ వుద్దేశం?" అంది ఎర్రబడిన ముఖాన్ని పైకెత్తి, సూటిగా అతని కళ్లల్లోకి చూస్తూ.

"ఏమో! అప్పుడే ఎలా తెలుస్తుంది! న్యాయాలయంలో తేలాలి అసలు నిజం ఏమిటో."

హరిత ముఖం తెల్లగా పాలిపోయింది. అతని మాటల్లో మొండితనం చూస్తుంటే, తమకి ఏమాత్రం సాయం చేసేట్టుగా కనిపించటంలేదు. పైగా అతని ప్రతీమాటలో హేళన తొంగి చూస్తోంది.

ఆమె హృదయం భగ్గుమంది. ఇలా రావటం చాలా పొరపాటు చేసేనేమో! తొందరపడ్డానేమో! అని మనసులోనే విచారించింది.

"మా అన్నయ్యే నేరం చేసివుంటే నేను మీ దగ్గరకు ఎందుకు వస్తాను! మా అన్నయ్య ఆ ఖూనీ చెయ్యలేదు. మా అన్నయ్య నిర్దోషి" అంది ఆవేశంగా.

"నేరం చేసి జైలుకువెళ్లినవాళ్ళు అంతా అలాగే అంటారు".

'ఆ చెప్పటం, మేము వినటం అది మామూలే' అన్నట్టు చూశాడు భార్యవైపు.

"అంటే మీకు నా మాటమీద నమ్మకం లేదన్నమాట" అంది భర్తవైపు సూటిగా చూస్తూ.

"అంటే, నీ మాట పట్టుకుని నన్ను న్యాయాలయాన్నే ఎదురించ మంటావా?" హేళనగా చూశాడు.

"లాయర్లు అంతా అంతేగా!" నిర్లక్ష్యంగా చూసింది.

"అంటే నేరం చేసిన మీ అన్నయ్యను విడుదల చేయించి, మరో నిర్దోషికి ఆ శిక్ష పడేటట్టు చెయ్యమనా?"

"మా అన్నయ్య ఆ నేరం చెయ్యలేదంటే వినిపించుకోరేం" అంది కోపంగా.

"మీ అన్నయ్య ఆ నేరం చెయ్యలేదని, ఆ హత్య చెయ్యబడ్డ సుబ్బారావు వచ్చి నీతో చెప్పాడా?" కృష్ణసుమంత్ కళ్ళు నవ్వాయి.

భర్త మాటలకి హరితకు రోషం ముంచుకు వచ్చింది.

"నాతో ఎందుకు చెప్తాడు! వచ్చిమీతోనే చెప్తాడు. కేసు మీరు తీసుకుని వాదిస్తారు కాబట్టి."

పట్టలేని కోపంతో హరిత ముఖం ఎర్రగా కందిపోయింది. ఎర్రబడిన ఆమె వదనం ఎంతో అందంగా, చక్కగా కనిపించింది అతని కళ్ళకు. నవ్వు ఆపుకున్నా ఆగలేదు, అతనికి. భర్త నవ్వు చూస్తే హరితకు ఒళ్ళు మండింది.

"నువ్వు క్లయింటుగా వచ్చినా, నాకు భార్యవు అన్న సంగతి మర్చిపోకుండా నాతో పోట్లాడుతున్నావు."

హరిత ముఖం పక్కకు తిప్పుకుంది రోషంగా.

"పోని నువ్వే చెప్పు! ఏ క్లయింట్ అయినా లాయర్‌తో ఇలాగే మాట్లాడతారా?"

హరిత మాట్లాడలేదు.

"ఇది మరోకేసు మరొకటికాదు. ఖూనీ కేసు. నాకు నమ్మకం కుదిరితేనే గాని నేను ఈ కేసు తీసుకోను." అన్నాడు ఖచ్చితంగా చెప్తూ.

హరిత మాట్లాడలేదు, మౌనంగా లేచి నిలబడింది. కృష్ణసుమంత్ భార్యవైపు అలా రెప్పవాల్చకుండా చూశాడు.


"నీ మనసూ, నీ జవాబు నాకు ఎప్పుడో తెలుసు. మావదిన మాట తీసేయలేకవచ్చాను. వస్తాను" అంటూ అడుగు వేసింది. అతను అభ్యంతరం చెప్పలేదు.

"తను వెళ్తుంటే 'హరితా' అంటూ చెయ్యిపట్టి ఆపేసి, దగ్గరకు లాక్కుని, "నువ్వు లేకపోతే నేను బ్రతకలేను. నువ్వు వెళ్ళవద్దు హరితా!" అంటూ ఆమెను మరింత గట్టిగా హృదయానికి హత్తుకుంటాడు" అని ఆశించింది.

అసలు అతను ఆమెను, హరితా! అప్పుడే వెళ్ళిపోతావా? అని కూడా అనలేదు. ఓ క్లయింట్‌తో మాట్లాడి పంపేసినట్టుగా వుంది, అతని వాలకం—అంతేగానియిల్లు విడిచి వెళ్ళిపోయిందన్న బాధ అతనికి లేదు.

హరితకు దుఃఖం పొంగి పొర్లింది. ఆయన ఇంత కఠినంగా ఎలా మారిపోయారు? ఇన్నాళ్ళు చూపించిన ప్రేమ అంతా నటనా? హరితకు జీవితం అంటే అసహ్యం కలిగి పోతూంది.

ఇంటికి వెళ్తుంటే, కారులో వెళ్ళమని కూడా అతను అనలేదు. బస్సుస్టాండ్ వైపు బయలుదేరింది.



ఇంటికి వచ్చిన హరితకు తల్లి ముఖంలో వదిన ముఖంలో సంతోషం తొంగి చూసింది ఆశ్చర్యంగా చూసింది వారివైపు.

తల్లి అంది, "ఆ గదిలో ఎవరువున్నారో వెళ్ళి చూడు."

ఎవరు వచ్చారా! అని ఆశ్చర్యంగా గదిలో అడుగు పెట్టింది. మల్లికార్జునరావు చెల్లెల్ని చూసి నీర్సంగా నవ్వాడు.

"అన్నయ్యా!" ఆపుకోలేని ఆనందంతో వెళ్ళి అతన్ని చుట్టేసి, బావురుమంటూ ఏడ్చేసింది.

"వూరుకోమ్మా! ఏం చేస్తాం! అంతా మన దురదృష్టం. మనకి ఆ భగవంతుడే వున్నాడు." అంటూ చెల్లెల్ని ఓదారుస్తూ, తల నిమురుతూ వుండిపోయాడు. అతని కళ్ళు కూడా నీళ్ళతో నిండిపోయాయి.

సంతోషం, దుఃఖం ఆమెలో పోటీపడి ఆలోచించే శక్తిని నశింప చేశాయి. కొద్ది సేపటికి దుఃఖంలోంచి తేరుకుని, తలపైకి ఎత్తి కళ్ళు తుడుచుకుంటూ, కనుబొమ్మలు ముడివేస్తూ, చూపుడు వేలు అన్నగారి వైపు పెట్టి చూపిస్తూ "నువ్వు, నువ్వూ" అంటూ అర్థం కానట్టు అయోమయంగా అడిగింది.

తల్లీ, వదినా ఆ గదిలోకి వచ్చారు.

చెల్లెలు అనుమానాన్ని అర్థం చేసుకున్నట్టుగా చిరునవ్వు నవ్వాడు. చెల్లెలికి అంతా వివరంగా చెప్పాడు.

కృష్ణసుమంత్ తనని బెయిల్‌మీద విడిపించి యింటికి తీసుకొచ్చాడు అనీ, ఈ కేసు తను తీసుకుంటాననీ, నన్ను ఏం బెంగపడ వద్దనీ చెప్పి, మీ వదినకు కూడా ధైర్యం చెప్పి వెళ్ళాడనీ చెప్పటంతో హరిత అలా కళ్ళు అప్పగించి, వుండిపోయింది.

మరి తను వెళ్తే అలా మాట్లాడాడు!

మీ అన్నయ్య ఆ నేరం చెయ్యలేదని నమ్మకం ఏమిటి? నమ్మకం కుదిరితేనేగాని నేను ఆ కేసు తీసుకోనని అంత ఖచ్చితంగా చెప్పేశారు ఆయన!

తను అక్కడికి వెళ్ళేటప్పటికే ఆయన అన్నగార్ని బెయిల్‌మీద విడిపించి యింటికి తీసుకువెళ్ళి, అందరికీ ధైర్యం చెప్పి రావటం జరిగిపోయింది.

(50 వ పేజీ చూడండి)

21 లక్షల క్రొత్త వ్యక్తులు గత సంవత్సరం డెట్ బిళ్లను వాడారు

దీనికి ఒక ప్రబల కారణం వుంది— డెట్ యొక్క ఉజ్జ్వలమైన ఉతుకు

ఇప్పుడు ముందుకంటే ఎంతో ఎక్కువ మంది డెట్ బిళ్ల యొక్క ఉజ్జ్వలమైన ఉతుకును ఇష్టపడుతున్నారు, వారంటారు; ఇది మిరమిట్లు తెలుపును, ఎంతో ఎక్కువ పొదుపును ఇస్తుంది.

ఉత్తమమైన డిటర్జెంట్ బిళ్లల వృద్ధి	
	క్రొత్త గ్రాహకులు
డెట్ బిళ్ల	**21,00,000**
రెండవ ఉత్తమ బిళ్ల	14,00,000
మొత్తము 49,00,000 క్రొత్త గ్రాహకులు	

మూలం: రిటైల్ స్టోర్ ఆడిట్ రిపోర్ట్: జనవరి-డిసెంబర్, 1979
వాడకపు ఆధారం: 1 బిళ్ల, ప్రతి నెల, ప్రతి వ్యక్తి

21,00,000 క్రొత్త వ్యక్తులు డెట్ బిళ్లను వాడడం మొదలెట్టారు.
మరి మీరు?



డెట్ బిళ్ల

వాడండి
తెలుపును పొందండి

Sbhloi-DM-14A/80 T

స్వర్గానికెళ్ళినా....!

హుష్‌నాబాదుకుచెందిన చిత్తగుప్ప అనే ఫూరిలో ఒకామె చనిపోయిందట. ఆమెకు కావాల్సిన వారంతా ఆమె శవం మీద పడి విలపించా కాగల కార్యానికి సన్నాహాలు చేయనారంభించారట. అన్నీ అయ్యాక ఆమె కొడుకు ఆమె చుట్టూ తిరిగి కాళ్లకు దణ్ణం పెడ్తుండగా ఆమె కదిలిందట. ఏమిటనాశ్చర్య పోయేలోగా ఆమె చటుక్కున లేచి ఏమిటి అనడిగిందట. అంతా కొయ్యబారిపోగా కాస్త తెందరాలేతేరుకున్ననాడొకడు సంగతి వివరించాడట. దానికామె చిరునవ్వు నవ్వి "అవును. నేను చచ్చి పోయాను. స్వర్గానికి వెళ్లాను. అక్కడ జాగా లేదు పొమ్మని అంటే నరకానికి వెళ్లాను. అక్కడా లేదు పొమ్మని తిరిగి భూమ్మీదకే పంపించేశారు" అన్నదట. ఏమాశ్చర్యము !!

ఫెల్యూని డైరి

అక్కడా జాగా లేదా ! ఇహెలా, యీ భూమినెవరు కాపాడగలరు!

బీరుతాగే రేడియో !

న్యూజిలాండులో జిమ్‌కాయన్ అనే ఆయన బీరుతో పనిచేసే రేడియో కనిపెట్టారట. మనం (!) త్రాగే బీరులో విద్యుచ్ఛక్తి అణిగి వున్నదనీ, దీని సహాయంతో రేడియో పని చేయగలదనీ, ఆ రేడియోకు కరెంటు గానీ, బ్యాటరీలు గానీ అవసరం లేదనీ, వో బుడ్డి బీరు పోస్తే చాలనీ ఆయననడమే గాక నిరూపించాడట. న్యూజిలాండ్‌లోనూ, ఆస్ట్రేలియాలోనూ యీ బీరు రేడియోలు చాలా వాడకంలో వున్నాయట. మనమో బాటిలు కొట్టేసి, ఆ రేడియోకో బాటిలు పోస్తే సరన్నమాట ! త్రాగుబోతు రేడియో !

బీరు స్నానం !

ఆస్ట్రేలియాలో అప్పుడే పుట్టిన పిల్లలను బీరుతో స్నానం చేయిస్తున్నారట. బీరు శరీరమంతా పోసి రుద్దుతున్నారట. అలా చేస్తే పిల్లల శరీరం వజ్ర శరీరమవుతుందనీ, చర్మ రోగం గాక, సాధారణ చిన్న చిన్న రోగాలు వంటివి రావడం, ఎప్పుడూ అనారోగ్యంగా వుండటంవంటి వుండవని డాక్టర్లే ఒప్పుకుంటున్నారట.

ముక్కు పిండుకున్న ముసలాళ్ళు !

అమెరికాకు చెందిన టాంపా అనే పట్టణంలో 70 ఏళ్ళ రిచర్డ్‌సన్ అనే ఆయనకు, 72 ఏళ్ళ లాసన్ అనే పక్కింటాయనకూ ప్రహరీ గోడ మీద కట్టిన ముళ్ళ తీగ సంబంధంగా తగువు వచ్చిందట. దాంతో ఆ యిద్దరూ గోడ దగ్గర నిలబడి వో పుంజిడు తిట్లు తిట్టుకుని టక్కున ఒకరి ముక్కు ఒకరు పట్టుకుని శక్తి వంచన లేకుండా పిండుకుని, స్పృహతప్పి పడిపోయారట. ఈ కేసు పరిశీలించిన న్యాయమూర్తి అలా ఒకరి ముక్కు మరొకరు గానీ, ఎవరి ముక్కు వారు గానీ అంత చేటు పిండుకోరాదనీ, ముక్కు శరీరాంగాలలో చాలా సున్నిత మైనదీ, ముఖ్యమయినదీ అనీ, దానిని ధ్వంసం చేసి, చేసుకునే చర్యలు చట్ట విరుద్ధమనీ తీర్పిచ్చి, యిద్దరికీ అపరాధం విధించి హెచ్చరించారట. అయ్యో ! ఆ దేశాలలో యిలాంటివే ఎక్కువా !


ప్రళయానికైనా చెక్కుచెదరని గూడు !

స్విట్జర్లాండుకు చెందిన డాక్టర్ వెర్నర్ అనే ఆయన 'గూడు' అనే వో చిన్న సాధనాన్ని తయారు చేశారట. ఆ గూడులో సుమారు పన్నెండు మంది కూర్చుని మూత వేసేసి కోవచ్చుట. ఏవిధమైన అణు బాంబులూ, రాకెట్టులూ, పిలెట్టులూ ఆ గూడును ఏమీ చేయలేవట. వూరు వూరంతా భస్మమై పోయినా, ఆ గూడులో కూర్చున్న పన్నెండు మందీ ఆ గూడుతో సహా ఎంచక్కా వుంటారట. — ఇంతకీ ఆ గూడులో గాలొస్తుందా? పిల్లి క్వెశ్చన్.

కూర్చొని వంటచేస్తే ఆరోగ్యం !

స్త్రీలు వంట చేసేటపుడు, పిండి రుబ్బేటపుడు కూర్చొని ఆయా పనులు చేయడం ఆ స్త్రీ వంటికి చాలా మంచిదనీ, వంట సమయంలో కూర్చుని లేస్తూ వుండడం వల్ల శరీరానికి చక్కని వ్యాయామమై శరీరం ఆరోగ్యంగా అందంగా తయారవుతుందట. నిలబడి వంట చేయడం, నిలబడి పప్పు రుబ్బడం వంటివి చేసే స్త్రీల కన్నా క్రింద కూర్చుని వంటలు చేసే స్త్రీలే చక్కని అవయవ సౌష్ఠవంతో, ఆరోగ్యంగా అందంగా వుంటారని విజ్ఞాన శాస్త్రం కూడా అంటోందట. ఈ విషయాలను విఖ్యాత మనోతత్వ విజ్ఞాని డాక్టర్ రవీంద్రనాథ్ సేన్ అన్నారట. విన్నారా!

"హెర్క్యులిస్ సైకిల్‌ని అమర్చడంలో ఏ విధమయిన సమస్యా లేదు... అంతే కాదు, దీనిని కొన్నవారు ఎవరూ ఫిర్యాదు చేయడానికి అవకాశమే లేదు"



యస్.ఆర్. ముత్తుస్వామి
సైకిల్ మెకానిక్, సేలం, తమిళనాడు-

సైకిల్‌ని అమర్చడం సులభమయిన పని కాదు. కాని, హెర్క్యులిస్ సైకిల్ తీసుకుంటే ఆ పని నాకెంతో సంతోషం కలిగిస్తుంది. హెర్క్యులిస్ ప్రతి విభాగమూ సరిగ్గా సరిపోతుంది— అమర్చేటప్పుడు కష్టపడి సర్దుబాటు చేయవలసిన పని వుండదు. నిజానికి, ఒక గంటలోపునే హెర్క్యులిస్‌ని నేను అమర్చగలను. (కొన్ని సైకిళ్ళకి, ఆ పనికి రెండు గంటలవరకూ పట్టుంది) హెర్క్యులిస్ సైకిల్‌ని అమర్చడంలో కాలం మిగుల్తుంది, శ్రమా తగ్గుతుంది. అంతేకాదు, దీనిని కొన్నవారు ఎవరూ ఫిర్యాదు చేయడానికి అవకాశమే లేదు. హెర్క్యులిస్ నాణ్యత గురించి అనేక మంది సైకిల్ మెకానిక్‌లు ఘనంగా చెప్పడానికి ఎన్నో సబబయిన కారణాలు వున్నాయి.

హెర్క్యులిస్ : పరీక్షించడం లోనూ, నాణ్యతా విధానాలు అమలు పెట్టడంలోనూ పూర్తి శ్రద్ధ తీసుకుంటారు.


ప్రతి హెర్క్యులిస్‌కి ముడిపదార్థాలని పరీక్షింఛడంతో సహా 67 పరీక్షలు విడిగా చేస్తారు.

ప్రతి బ్యాచ్ నుంచి ఒక హెర్క్యులిస్‌ని తీసుకుని 'చిత్రహింస' పరీక్ష చేస్తారు— అంటే ఒక వారం రోజులు విరామం లేకుండా తిరిగేటట్లు చూడడం !

రిమ్ములు, ట్యూబ్‌లు మరియు టైర్లు డన్‌లప్ నుంచే కొంటారు. (టిఐ సైకిల్స్ శ్రేష్ఠమయినవాటినుంచే కొంటుంది.

మీ హెర్క్యులిస్: సులభంగా ప్రయాణం చేయడానికి వీలుగా ప్రత్యేకమైన బాల్ బేరింగ్‌లు

రెండు పూర్తి వరసల హై-క్రోమ్ స్టీల్ బాల్స్ సులభంగా ప్రయాణం చేయడానికి వీలుగా వుంటుంది. మరియు ఎక్కువ బరువులు తీసుకువెళ్ళేటప్పుడు సులభమయిన ఫ్రీ-వీలింగ్‌కి తోడ్పడతాయి. హెర్క్యులిస్ బాడీ హై-బేకెడ్ ఎనామల్ మరియు హెవీ క్రోమియమ్ ప్లేటింగ్‌లతో తుది మెరుగులు యివ్వబడింది. ఫలితం• మీ హెర్క్యులిస్ సైకిల్ తన అందమయిన ఆకారాన్ని సంవత్సరాల తరబడి కాపాడుకుంటుంది.



హెర్క్యులిస్

TIC-2251

మెత్తని పులి

కాటూరు శ్రీమూర్తి
టి భానుమూర్తి



"వేణ్ణీళ్లు పెట్టావురా ధర్మయ్యా ?" చొక్కా విప్పుకుంటూ అడిగేడు పర్వతాలరావు.

"పెట్టానండి బాబయ్యా..." వినయంగా సమాధానం చెప్పి చొక్కా అందుకుని, దాన్నలాగే చిలక్కొయ్యకు తగిలించాడు ధర్మయ్య.

కూనిరాగం తీస్తూ బాత్‌రూమ్‌లో కడుగు పెట్టాడు.

చక్కటి సువాసనలు వెదజల్లుతున్న 'సాండిల్' సబ్బుని పాకెట్లోంచి తీసి సబ్బు పెట్లో ఉంచాడు ధర్మయ్య.

చల్లని వాతావరణంలో వేన్నీళ్ల స్నానం ఆహ్లాదంగా ఉంది. చెంబు, చెంబు మధ్య కూనిరాగం తీస్తున్నాడు, పర్వతాలరావు.

వీపు రుద్దుతూ రొప్పుతున్నాడుధర్మయ్య.

పర్వతాలరావుది పేరుకుతగ్గ శరీరం. పెద్దలు వదలిన ఆస్తితో అది స్వేఛ్ఛగా పెరిగిపోయింది.

ఆస్తితోబాటు పెద్దలు అతన్ని వంటరిగా వదిలేసి ఆకాశమార్గం పట్టేశారు.

ఇప్పుడా యింట్లో అన్నీ అతనే.

అతనికి నమ్మినబంటు ధర్మయ్య–నిజంగా ధర్మరాజే.

యజమానికి నీడ.

ఆ యింటికి మూలస్థంభంకూడా.

"టవలిచ్చి వెళ్లరా" అన్నాడు స్నానం ముగించి పర్వతాలరావు.

*　　*　　*

"ఓరి ... ఓరి ... ఏమ్మిటా యిది ?" ఆశ్చర్యంగా చూస్తూ అన్నాడు ప. రావు.

"ఇది మా అత్తకూతురు బాబు ... సిన్నతనం నుండీ అనుకున్న సంబందం లెండి. అత్తకి ఉబ్బసంరోగం ఉంది. మొన్న రోగ బయమేసి గుళ్లోకి లాక్కెళ్లి మూడు ముళ్లే యించింది..."

వాడు మాట్లాడుతున్నంతసేపూ కలువ మొగ్గలా ముడుచుకుపోయి, నక్కి దాక్కుంది నర్సమ్మ.

"ఓరోరి నీ పెళ్లానికి సిగ్గు మా జాస్తిలా ఉందే" నవ్వుతూ మూడు పదికాగితాలు తీసి "మంచి చీర కొనిపెట్టు..." అన్నాడు.

ఆనందంగా అందుకుని, పెళ్లాన్ని ముందుకులాగి "అయ్యగార్కి దండం పెట్టేహే–" అన్నాడు.

గంగిరెద్దులా తలవంచి యాంత్రికంగా చేతులు జోడించింది.

"సర్లే వెళ్లండి. యివాళ పనికి రావద్దులే..."

ధర్మయ్య గాలిబుడగలా తేలిపోయాడు.

"వస్తా బాబూ" మరోదణ్ణం పెట్టి పెద్ద అంగలు వేస్తూ నిష్క్రమించాడు నర్సమ్మతో.

నవ్వుకున్నాడు, పర్వతాలరావు.

వాళ్లు వెళ్లిపోయినా, అతని కళ్లముందింకా నర్సమ్మ సొంపులే మెదుల్తున్నాయి.

"నల్ల కలువలు మాత్రం అందానికేమి తక్కువ!" అనుకున్నాడు.

* * *

"ఒసేయ్ ఎర్రమ్మా..."

"వత్తన్నా బాబూ..." చీపురు నేలమీద వదిలేసి కేక వినిపించిన వైపు వెళ్లింది.

పర్వతాలరావు కూనిరాగం తీసేది ఒక్క 'బాత్‌రూమ్'లోనే !

"ఏంటి బాబూ" అంది అంతదూరంలో నిలబడి.

"మీ ఆయనేడీ ?" అన్నాడు. సబ్బు రాసుకున్న మొహం యిటుతిప్పి, కళ్లు సగం, సగం తెరిచి చూస్తున్న అతనికి మోకాళ్లపైకి చీరబిగించి, లోతైన బొడ్డు కనిపించేలా పమిట వేసుకున్న నర్సమ్మ భంగిమ మతి పోగొట్టింది.

"మారికెట్టుకెళ్లాడు గదండీ" అంది లేడిలా చూస్తూ.

"అరే ... మర్చేపోయాను ... వో చిన్న పన్జెయ్యి..."

"సెప్పండి బాబూ..."

"ఈ సబ్బు తీసుకుని వీపు రుద్దు..."

సిగ్గుతో బిక్కచచ్చిపోయి నోట మాట రాక నిలబడి పోయింది.

"అదేంటే వీపు రుద్దమంటే బొమ్మలా నిలబడ్డావు ?"

ఆ కేకతో చలించి, ఎటూ తేల్చుకోలేక "నాకు సాతకాదు బాబయ్యా..." అంది చేతులు ఉద్దుకుంటూ.

"చేస్తూ ఉంటే అదే వాతవుతుంది. నే చెబుతాగా రా..."

అడుగు ముందుకు వెయ్యక తప్పిందికాదు.

"గట్టిగా అదిమిరుద్దు...ఆఁ అట్లా..." గోడ మెత్తినట్లుంది నర్సమ్మకి.

"నీళ్లుపొయ్యి..."

నర్సమ్మకంతా కొత్తగా, బెరుగ్గా ఉంది. అయిష్టంగానూ ఉంది.

"ఈ బాబేటి నురీ..." అనుకుంటోంది మనసులో.

అది ఆలోచనల్లో ఉండగానే పర్వతాల రావు గుండెలకు దాని గుండెలు తాకాయి.

అది కంగారుగా ఏదో అనేలోపుగానే "ష్ అరవకు ..." అంటూ నోరు మృదువుగా కప్పేసాడు !

నర్సమ్మ పాదాల నుండీ వణుకు పుట్టింది.

అది వెన్నులోకి పాకి, వళ్లంతా వణికించింది.

"ఈది తలుపు వెయ్యలేదు బాబూ"అంది రొప్పుతూ ...

"అదేంపని ? వెళ్లి వేసిరా..." అన్నాడు చేతులొదిలి.

అదేసందని "(బతుకు జీవుడా!" అని పాదరసంలా జారిపోయింది.

* * *

"ఏమిట్రా ధర్మయ్యా, అలా నిలబడ్డావ్ ?" అన్నాడు పర్వతాలరావు చదువుతున్న పుస్తకం సగంమూసి.

"డబ్బు లెక్కజూసివ్వండి ... ఎల్తా" అన్నాడు ముక్తసరిగా.

ఉలిక్కిపడి "లెక్కేమిట్రా" అన్నాడు అనుమానంగా.

"అదంతేనండి... నేని య్యాల్నుండి పనొదులు కుంటున్నా... యింకావర్నైనా జూసుకోండి..." విసురుగా అన్నాడు.

పర్వతాలరావుకి సంగతి అర్థమయింది ! కానీ—తనుగా బయటపడ దల్చుకోలేదు.

"ఎందుకని మానేస్తున్నావ్ ?" వీలయినంత తాపీగా అడిగాడు.

వాడు కోరచూపులు చూసేడు.

ఆ కళ్లల్లో ఎర్రదనం కెంపురాయిలా మెరిసింది.

'వీడిన్నాళ్లూ పిల్లిఅనుకున్నాను...కాదు మెత్తనిపులి సుమా' అనుకున్నాడు పర్వతాలరావు.

"చెప్పు—ఎందుకు పని మానెయ్యాలనుకుంటున్నావ్ ?" మళ్లీ అడిగేడు.

"ఏయ్ నరిసీ ... రాయే లోపలికి ..." గుమ్మంవైపు చూస్తూ అరిచేడు, ధర్మయ్య.

అంతవరకు తెరచాటున ఉన్న నర్సమ్మ తప్పటడుగులు వేస్తూ తల దించుకుని లోపలికొచ్చింది.

"సెప్పండి... యిది మీ కళ్లకి నంజలా కన్పిస్తోందా ? పేదోళ్లంటే పైసలకి కదుపమ్ముకుంటారేగానీ, వళ్లమ్ముకోరు దొరా... నీ అసంటోడి కాడ యిన్నాళ్లూ పన్జేసినందుకే సిగ్గుయితాంది..."

వంట్లో నెత్తురంతా చల్లబడినట్లు ఫీలయ్యాడు పర్వతాలరావు.

"చూడొరేయ్ ధర్మయ్యా..." సర్దిచెప్ప బోయేడు.

"వొద్దొద్దు...మీరింకేమీ నాకు సెప్పొద్దు —పైసలిచ్చెయ్యండి...నేనెల్లి పోతా..."


"పైసలు నీ కెంత రావాలనుకుంటున్నావ్ ?"

"ఎంతేముందీ ? నేను నెలకి యాభై రూపాయలు చొప్పున ఆరేళ్లనుండీ దాచిన దెంతైతే అంత..."

"అదంతా యిచ్చితీరాలని ఎక్కడుంది?"

"నా ఆడదాని మీద సెయ్యేసినోళ్లు అంతమాటంటారని తెల్సు... అందుకే దీన్ని తీసుకొచ్చా..." తళుక్కుమంది కత్తి !

పర్వతాలరావ్ బెదురుతూ ఓటమిగా చూసేడు.





వంటలు

పాలమిఠాయి

కావలసిన వస్తువులు :— చిక్కనిపాలు—2 లీటర్లు, పంచదార—పావుకిలో, మైదా పిండి—1 కప్పు, ఏలకుపొడి—కొద్దిగా.

చేయువలసిన విధానం :—పాలు కోవా చేయవలెను. గరిట జారుగా వున్నప్పుడు దించవలెను. మైదాపిండిని పాలలో వుండలు లేకుండా కలిపి పోసి సన్నని సెగమీద బాగా కలిపి, ఏలకుపొడి వేసి స్టీలు పళ్ళెములో వుంచి బాగా మర్ధించవలెను. మృదువుగా ముద్దగా వచ్చును. పంచదారను ముదురుతీగె పాకము బట్టి కోవా ముద్దను వేసి బాగా కలిపి, నేయిరాసిన పళ్లెములో గుమ్మరించి ముక్కలు కోసుకొనవలెను. కొన్ని రోజులు నిలవ వుండును.

టిక్కీలు

కావలసిన వస్తువులు :— గోధుమపిండి—1 కప్పు, బియ్యపుపిండి—1 కప్పు, నూనె—పావుకిలో, వెన్న—నిమ్మకాయంత, కారప్పొడి, ఉప్పు, జీలకర్ర, వంటసోడా.

చేయువలసిన విధం :— 2 కప్పుల నీరు కొలిచి మరిగించవలెను. దించి కారప్పొడి2 చెంచాలు, తగినవుప్పు, జీలకర్ర, చిటికెడు వంటసోడా వేసి కలిపి గోధుమపిండి, బియ్యపు పిండివేసిపీటమీద మర్ధించవలెను.పిండిగట్టిగా వుండును. గనుకనూనె చేతికి రాసుకొనవలెను. అరటి ఆకు మీద నిమ్మకాయంత వుండను వుంచి పలచగా తట్టి కాల్చవలెను. 2రోజులు కరకరలాడుతూ వుండును. టిక్కీలు పిల్లలకు జబ్బు చేయవు.

— కారుటూరి పద్మావతి



దసరా మామూళ్లు
పంఢరి నాథ్
"ఈ ఏడు మా వారికి బాగా దసరా మామూళ్లొచ్చాయి పిన్నీ- వాట్ని పెట్టే ఈ డిజైన్ చీర కొన్నాను- బావుందా?"
10 9 14 16 19 18 100 45 8 6 20 5 40 15 2 4 3 10 8 6 4 40 50 5 75 91 30 4 18 25 30 60 5 6 2 38 35 8 1 8 3
పాపం, చెప్తున్నా వినకుండా ఈ కొత్త ప్యూనగాడు అయ్యగార్ని పండగ మామూలడిగాడే..!!
మేనేజర్
"అవునోయ్! బోలెడు మామూళ్లు సంపాదిస్తానని తెలిసే మా ఆవిడ ఇలాంటి జేబుల చొక్కా కుట్టింది..!!"
ఊ, పదండి ఆఫీసుకి- మిమ్మల్ని ధురామామూలు ఎవరు అడుగుతారో నే చూస్తా...హ్హా!!
మన 'ధురారోజు' చిత్రాన్ని దసరారోజు విడుదల చెయ్యొద్దంటే వినే- ఇప్పుడు చూడండి ప్రేక్షకులకి ధురామామూళ్లిస్తే కాని ఆ సినిమా చూడమంటున్నారట, ప్రతిసెంటర్లో..!!
నిర్మాత
డైరక్టర్

ప్రేమతీర్థం

వైజ్ఞాని సోమరాజు

అమ్మ అన్న చివరి మాటలు నా హృదయాన్ని బ్రద్దలు చేశాయి. అలా, అందమైన ఒక దృశ్యాన్ని చూడలేక ఎవరో పిచ్చి గీతలు గీసినట్లు, హాయిగా కబుర్లు చెప్పుకుంటున్న మా కుటుంబంలో తెలియని చిన్న చిచ్చు రేగింది. ఆ రోజు అమ్మా, నాన్న వాళ్ళ గదుల నుండి కిందకు రాలేదు. వండిన భోజనం వండినట్లుగానే వుంది. ఎవ్వరూ భోజనం చేయలేదు. దీని కంతకు ఒక విధంగా నేనే కారణం ఏమో అన్పించింది. అలా అని వాళ్ళు చెప్పినట్లు విని 'వనిత'ను పెళ్ళి చేసుకోలేను. మనసా, వాచా 'సీత నా భార్య' అనుకున్నాను ఇన్నాళ్ళు. ఏమైనా ఈ విషయంలో నా పట్టుదలే నెగ్గించుకోవాలని దృఢంగా అనుకున్నాను.

(గత సంచిక తరువాయి)

9

రోజులు నిర్లిప్తంగా గడుస్తున్నాయి. అమ్మా, నాన్న నాపట్ల ముభావంగానే వుంటున్నారు. కాని నాలో మార్పు కలుగుతుందని ఆశిస్తున్నారనుకుంటాను. సీతని మామూలుగా కలుసుకుంటూనే వున్నాను. కాని ఇంట్లో జరిగిన గొడవలు గురించి ఆమెతో అనలేదు. మరొకవైపు ఉద్యోగ ప్రయత్నాలు జోరుగా చేస్తూనేవున్నాను. కాని, ఏది కలిసిరావటంలేదు.

ఒకరోజు నేను, సీత ఇందిరా పార్క్‌కి వెళ్ళాము. సీత ఎందుకో డల్‌గా కన్పించింది ఆ రోజు. హఠాత్తుగా తనే అంది —

"అమ్మా, నాన్న వచ్చి నాలుగు రోజులైంది చంద్రా! బహుశ ఈసారి నాకేదో మాచ్ సెటిల్ అయితేగాని వెళ్ళరనుకుంటాను. అన్నయ్య, నాన్న చాలా సీరియస్‌గా సంబంధాలు చూస్తున్నారు. బహుశ చూచాయగా, మనిద్దరి విషయం ఎవరో చెప్పగా వాళ్ళకు తెలిసిందనిపిస్తోంది."

ఇక నేను వుండబట్టలేక మా ఇంట్లో జరిగిన రాద్ధాంతం అంతా చెప్పాను. ఆ విషయం విని చాలా కలవరపడింది సీత.

"నువ్వు అలా అనకుండా వుండాల్సింది చంద్రా. ఈ సీతని అంత గాఢంగా ఏం చూసి ప్రేమించావో అర్థం కావటంలేదు. ఇప్పుడైనా మించిపోయింది ఏమీలేదు. రేపే మీ వాళ్ళకు చెప్పు, మీరు చెప్పిన సంబంధం చేసుకుంటానని."

"సీతా ..." చికాగ్గా అరిచాను. "నీకు నేనంటే ఇష్టం లేదంటే, పెళ్ళి విషయం వదిలెయ్యి. అంతేకాని పిచ్చి సలహాలివ్వకు."

"నీకు తెలియదు చంద్రా! ఇప్పుడు ఏదో వేడిమీద ఇలా త్వరపడి నిర్ణయాలు తీసుకున్నా, తరువాత సమస్యలు, చికాకులు ఎదురైనప్పుడు, అప్పుడు మన ప్రేమకు ఎంత విలువుందో తెలుస్తుంది. అప్పుడు నువ్వు ఇంత గాఢంగా ప్రేమించి పెళ్ళిచేసుకున్న ఈ సీత అన్నా విసుగే వేస్తుంది."

"ఇన్ని డొంక తిరుగుడు మాటలెందుకు? 'నేను నిన్ను ప్రేమించటంలేదు' అని చెప్పు, నా దారి నే పోతా !"

సీత కళ్ళు నీళ్ళతో నిండాయి.

"నేను నిన్ను ప్రేమించాను. ఓ అందని చందమామలా వూహించే ప్రేమించాను. నీ చుట్టు సిరిసంపదలు కట్టని గట్టిగోడలు వున్నాయని తెలిసే ప్రేమించాను. కాని వాటిని ఛేదించి నువ్వు నా కోసం వస్తావని ఊహించలేదు. అలా రావటం నాకే మాత్రం ఇష్టం

జరిగిన కథ—5 : పెళ్ళి కాకుండనే తల్లి కాబోతున్న కూతురు దీపను పురుడు అయ్యేవరకు తనదగ్గర వుంచుకోమని న్యూయార్క్‌లో ఉంటున్న చెల్లెలు భామనుతి, అక్కయిన శారదమ్మకు ఉత్తరం వ్రాస్తుంది. ఆమె అనుమతితో శారదమ్మ పొలం వ్యవహారాలను చూస్తున్న చంద్రం ఏర్‌పోర్ట్‌కి వెళ్ళి దీపను తీసుకువస్తాడు. దీప వేషధారణను చూసి ఆ పల్లెలోవాళ్ళు ఆశ్చర్యంతో వింతజంతువును చూసినట్లు ప్రవర్తిస్తుంటారు. చంద్రం ప్రతీనెలా దీపను తీసుకెళ్ళి విజయవాడలోని లేడీడాక్టర్‌కు చూపించి తీసుకు వస్తుంటాడు. తనకు పుట్టబోయేబిడ్డను ఏ అనాథాశ్రమంలోనో జేర్పించి, తన తల్లిదండ్రుల వద్దకు వెళ్ళిపోతానని చెప్పిన దీపనుచూసి నివ్వెరపోతాడు చంద్రం. అలా ఆమె వదలివెళ్ళిపోయే పక్షంలో, పుట్టబోయే ఆ బిడ్డను తాను పెంచుకుంటానని చంద్రం శారదమ్మతో చెప్తాడు. దీప బలవంతంమీద, తనకూ సీతకు గల పూర్వ వృత్తాంతాన్ని ఆమెకు చెప్తుంటాడు చంద్రం. చదువు ముగించుకొని ఇంటికి వస్తున్న చంద్రానికి రైల్వేస్టేషన్‌లో సీత పరిచయం అవుతుంది. ఆ తరువాత వాళ్ళ పరిచయం దినదినాభివృద్ధి చెందుతుంది. ఓ నాడు చంద్రం తన తల్లిదండ్రులతో సీత అనే పేదపిల్లను ప్రేమిస్తున్నాననీ, ఆమెనే పెళ్ళి చేసుకొంటాననీ చెప్పగా వారు నిరాకరిస్తారు.

లేదు. ఎందుకంటే, సీతను పెళ్ళి చేసుకుంటే వరించేది బీదరికం అని నాకు తెలుసు. నీ తల్లిదండ్రులు ఈ బీదపిల్లని కోడలిగా ఆదరిస్తారని ఆశ నాకు కల్లోకూడా లేదు.''

''డబ్బుంటే తప్ప మనుష్యులెవ్వరూ సుఖపడరనా నీ ఉద్దేశ్యం?''

''డబ్బు లేకపోతే అవస్థపడక తప్పదని నా ఉద్దేశ్యం.''

''అసలు విషయం నాకు తెలుసు సీతా ! ఇప్పుడు నన్ను పెళ్ళి చేసుకుంటే, నా వెనక ఆస్తి ఏమి రాదు ... అందుకని నువ్వు నిరాకరిస్తున్నావు.''

''పోనీ, అలాగే అనుకో ... వదిలెయ్యి నన్ను ... నాకు తగ్గవాళ్ళని పెళ్ళి చేసుకొని సుఖపడతాను.''

''మరి ఎందుకంత డల్‌గా చెప్పావ్, 'సంబంధాలు చూస్తున్నారు నాకు' అని.''

సీత పలకలేదు.

''సీతా ! నీకు నేను కావాలి. నాకు నువ్వు కావాలి. మన పెద్దవాళ్ళ కెవ్వరికీ ఈ పెళ్ళి ఇష్టం వుండకపోవచ్చు. కాని అంత మాత్రాన, నిరుత్సాహపడకు. కొన్నాళ్ళు పోయాక, వాళ్ళే మన్ని క్షమించి ఆదరిస్తారని ఆశిద్దాం... ఏం సీతా ! ఓ. కే. అను.''

సీత చాలాసేపటికిగాని తన అంగీకారం తెలుపలేదు. ''అయితే ఒక షరతు'' అంది.

''ఏమిటి ?''

''పెళ్ళి ఇప్పుడే కావాలి. ఉద్యోగం అంటూ వంకపెట్టకూడదు.''

''నామీద నమ్మకం లేదా !''

''ఛ...అదేం కాదు. మావాళ్ళు ఈలోగా ఏదో సంబంధం చూసి నా పెళ్ళి అయిందనిపిస్తారు. అది నా భయం.''

నేను ఆలోచనలోపడ్డాను. ఉద్యోగం లేకుండా పెళ్ళి చేసుకొని, సీత సంపాదనమీద ఆధారపడటం నా కిష్టంలేదు.

''నాకు తెలుసు, నువ్వేం ఆలోచిస్తున్నావో ! నేను సంపాదిస్తుంటే, నువ్వు వూరికే కూర్చోవాలంటే బాధగా వుంది కదూ ?''

''అదేం కాదు సీతా ! ముందు ఉద్యోగం దొరికితే, ఆర్థికంగా కాస్త స్థిరపడతాం కదా !''

''నా సంపాదన, నీ సంపాదన కాదా ! అయినా నీకు ఉద్యోగం దొరకదన్న బాధ ఎందుకు ? అంత చదువు చదివి.''

''సరే, నీ ఇష్టం... ముందు మీవాళ్ళకు చెప్పు. వాళ్ళు అంగీకరిస్తే కొంత సంతోషం'' అన్నాను.

సీతను పెళ్ళి చేసుకోబోతున్నందుకు చాలా ఆనందంగా వున్నా, ఉద్యోగం లేకుండా పెళ్ళి చేసుకుంటే, ఎలాటి ఇబ్బంది పడాలో కదా అన్న బెంగ లేకపోలేదు. ఆ తరువాత రెండు రోజులకు సీత ఫోన్ చేసి చెప్పింది, ''ఇంట్లో ఎవ్వరూ ఈ పెళ్ళికి అంగీకారం తెలియచేయలేదని, 'ఆస్తి, అంతస్తు, ఉద్యోగం ఏమిలేని అతన్ని పెళ్ళి చేసుకొని ఏం సుఖపడతావ్ !' అని బెదిరించార''ని కూడా చెప్పింది.

అయితే ఇద్దరం ఈ విషయంలో గట్టి నిర్ణయానికి వచ్చాక బ్రహ్మరుద్రాదులు వచ్చినా ఆపలేరు అనిపించింది. అందుకే ఎవ్వరికీ తెలియకుండా యాదగిరి గుట్టమీద మా పెళ్ళి చాలా సామాన్యంగా జరిగిపోయింది. పెళ్ళికి కొద్దిమంది నా ఫ్రెండ్స్, సీత కొలీగ్స్ మటుకువచ్చారు. తరువాత సీత వాళ్ళింటికి వెళ్ళాం. ఎవ్వరూ రమ్మని ఆహ్వానించకుండానే, లోపలికి వెళ్ళాము. సీత నాన్నగారు, అన్నయ్య మటుకు ముభావంగా పలకరించారు. తల్లి అస్సలు బయటకు తొంగి చూడలేదు. వాళ్ళ వదిన మాత్రం వచ్చి, ''మంచిపని చేసావ్ సీతా ! నీకు తగ్గవాడిని ఎంచుకున్నావ్. ఎక్కడున్నా వదికాలాలపాటు సుఖంగా వుండండి'' అంటూ ఎవరూ చూడకుండా దీవించి వెళ్ళింది.

''మంచిది బాబూ! మీ నిర్ణయాలు మీరు తీసుకున్నాక, ఇక ఇప్పుడు మాత్రం మా గొడవ మీ కెందుకు. మీ దోవ మీరు చూసుకోండి'' అంటూ సీత తండ్రి అంటుంటే, సీత చెయ్యి పట్టుకొని ఇవతలకి తీసుకొచ్చేశాను. ఇలాటి ఆదరణే చూపిస్తారని ఊహించి వెళ్ళాం కాబట్టి, పెద్దగా ఇద్దరం బాధపడలేదు.



ప్రేమ తీర్థం

తరువాత మా ఇంటికి వెళ్ళాం. అమ్మా, నాన్నా బయటకు ఎక్కడికో వెళ్ళబోతున్నారు. నమ్మల్ని అలా చూసి స్థాణువులైయ్యారు.

"నాన్నగారూ ..." అనబోయాను.

"నీకు ఎవ్వరూ లేరు. యూ ప్లీజ్ గెటౌట్" అంటూ గొంతు చించుకొని మరీ అరిచారు.

అమ్మ నిప్పు రాల్చుతున్న కళ్ళతో చూస్తూ, "ఛీ, సిగ్గు లేదురా! చిన్నప్పటి నుంచి కంటోల్లో పెట్టుకొని పెంచితే, మాకు నీవు ఇచ్చిన గౌరవం ఇదా! పైగా ఏ మొహం పెట్టుకొని నీ పెళ్ళాన్ని ఇక్కడక్కూడా తీసుకొచ్చావ్! వెళ్ళు... ఇంకొంచెంసేపు మీ ఇద్దరూ ఇక్కడుంటే, మా ఇద్దరికీ పిచ్చి ఎక్కుతుంది."

సీత ఏదో చెప్పబోయింది. కాని, వద్దన్నట్లు సౌజ్ఞచేసి... వచ్చేసాము.

* * *

సీత తన ఫ్రెండ్స్ సహాయంతో రెండు గదులున్న చిన్న ఇల్లు సంపాదించింది. ఇల్లు చిన్నదే అయినా, అన్నీ విడిగా వుండటంతో మాకు అదే స్వర్గంలా వుండేది. సీతకి పగలంతా ఆఫీస్‌లో గడిచిపోయేది. నాకు ఉద్యోగపు వేటలో ఆఫీసులు చుట్టూ తిరగటంతో పొద్దుపోయేది! అయితే పగలు పడ్డ శ్రమ సాయంకాలం ఒకళ్ళనొకళ్ళు చూసుకొని సేద తీరేవాళ్ళం. ఇద్దరం కలిసి కబుర్లు చెప్పుకుంటూ వంట చేసేవాళ్ళం. సీతక్కూడ పెద్దగా వంటరాదు. పక్కవాళ్ళను ఎలా చేయాలో అడిగి, వాళ్ళ సలహా ప్రకారం చేసేవాళ్ళం. ఏవాడూ సరిగ్గా కుదిరేవి కావు ఏవి! అయినా ఆనందంగానే భోజనం చేసేవాళ్ళం.

సీత సంపాదన జాగ్రత్తగా ఖర్చు చేస్తూ, మా బ్రతుకులు హాయిగానే గడిచిపోయేవి. డబ్బు తగినంత లేకపోయినా, కడుపు నింపగలిగినంత సంతోషం ఇద్దరి హృదయాల్లోను వుంది.

ఒకసారి, నెలకావల్సిన సరుకుల కోసం, ఇద్దరం సూపర్ మార్కెట్‌కు వెళ్ళాం... సీత సరుకులన్నీ తీసుకుంటుంటే, నేను సీత కిష్టమని, కాడ్‌బరీస్ పాకెట్స్ రెండు తీసుకొన్నాను. వాటిని చూడగానే సీత మొహం ఆనందంగా విప్పుకుంటున్నదనుకున్నాను. కాని సీత —

"ఇప్పుడివన్నీ ఎందుకు తీసుకున్నావ్ చంద్రా! వేస్ట్." అనేసరికి నీరు కారిపోయాను.

ఒకప్పుడు సీత స్వేచ్ఛా విహంగంలా వుండేది. ఈనాడు బాధ్యతగల ఇల్లాల్లా కబుర్లు చెబుతుంటే, ఆశ్చర్యం, బాధ రెండు వచ్చాయి. ఇదంతా నా నిరుద్యోగత వలనే అన్పించింది. 'పాపం! సీత తన కోరికలన్నిటికి సమాధి కట్టేసింది కాబోలు, పెళ్ళి అయ్యాక' అనుకోకుండా వుండలేకపోయాను.

ఇంటికొచ్చాక, "అదేం అలా వున్నావ్, నేను ఏమైనా తప్పుగా అన్నానా!" అంది సీత.

"నో ... నో ... అదేం లేదు. నాకు ఉద్యోగం వస్తుందన్న ఆశ రోజు రోజుకి సన్నగిల్లుతోంది సీతా!"

"అబ్బ ... ఎన్నిసార్లు చెప్పాను. వెధవ ఉద్యోగం గొడవ మర్చిపొమ్మని. మనమేమైనా పస్తులుంటున్నామా? దొరికినప్పటికే దొరుకుతుంది. నువ్వు అలా దిగులుగా కూర్చుంటే, నాకు పిచ్చెక్కుతుంది."

"అది కాదు సీతా! నువ్వు ఒక్కదానివే కష్టపడుతూ, ఈ కుటుంబాన్ని నడపటం నాకు బాధగావుండదా?"

"బాగుంది, నీవరస. నేను పెళ్ళి కాక ముందు నుంచే ఈ ఉద్యోగం చేస్తున్నాను. నీ కోసం నేనేమీ కష్టపడటం లేదు ... నాక్కావాల్సింది మనం హ్యాపీగా వుండటం..."

"పెళ్ళి పేరుతో సంకెళ్ళు వేసుకున్నావేమో నువ్వు!"

"ఔను! సంకెళ్ళే. అందమైన సంకెళ్ళు ..." అంటూ నా రెండు చేతులూ, తన నడుం చుట్టూ వేసుకొని, "చెప్పు. ఈ సంకెళ్ళు అందమైనవి కాదూ!"

"నీ చిన్న కోరికలు కూడా నేను తీర్చలేకపోతున్నాను."


"మరేం, బెంగపడకు. నీకు ఉద్యోగం రాని. హాయిగా ఇంట్లో కూర్చుని, అయ్యగారివి రోజుకొక కోరిక కోరుతుంటాను..."

"నువ్వు ఆనందంగా వున్నావా సీతా?" అని అడిగాను, ఆమె కళ్ళల్లోకి చూస్తూ.

"నేను చాలా చాలా ఆనందంగా వున్నాను..." అంటూ నన్ను చుట్టుకొని, నా హృదయంపై తల వాల్చిన సీతను, ఆపేక్షగా దగ్గరకు తీసుకున్నాను.

* * *

రోజులు వారాల్లా, వారాలు నెలలుగా, ఆయిదారు నెలలు ఉద్యోగపు వేటలోనే గడిచాయి. కొన్ని ఉద్యోగాలకు నా చదువు సరిపోయేదికాదు, మరికొన్నిటికి నా చదువు ఎక్కువయ్యేది. చాలాచోట్ల, నాకు తెలిసిన మొహం, ఇంటర్వ్యూ బోర్డులో కన్పించేది. "అదేమిటి? నువ్వేమిటి, ఈ ఉద్యోగానికి రావటం, మీ నాన్నేమో పెద్ద బిజినెస్‌మాన్ అయుండి. ఇదేమంత మీ ఫ్యాక్టరీకంటే పెద్దదికూడా కాదే" అంటూ అక్కడకక్కడే, తమ సందేహాలను వెలిబుచ్చేవాళ్ళు. ఇక ఆ ఉద్యోగానికి అంతటితో నీళ్ళు వదులుకొనేవాడిని. సీత ఎదురుగుండా నిశ్చింతగా, హాయిగా వుండే నా మనసు, సీత కనుమరుగ



కాగానే, విరుద్యోగపు సమస్య నన్ను చుట్టు ముట్టేది. అయితే ఆమె ముందు ఏనాడు నా బాధని వ్యక్తపరచి, ఆమెను బాధపెట్ట లేదు ఆ తరువాత.

ఒకరోజు సీత కోసం ఎదురు చూస్తూ వాకిట్లో కూర్చున్న నా దగ్గరకు మా ఇంట్లో పనిచేసే, మా నౌకర్ వచ్చాడు. వాడిని చూడగానే నా వాళ్ళందరినీ చూసినంత ఆనందం కలిగింది.

"అయ్యగారు మిమ్మల్ని రమ్మన్నారు బాబూ! ఏదో మాట్లాడాలంట" అన్నాడు.

హఠాత్తుగా నాన్నగార్కి నేను గుర్తు రావటం ఆనందం కలిగించినా, తనంతట తాను రాక పనివాడిని పంపించటం బాధ కలిగించింది. అయితే నాన్నగారితో పంతాలు పెట్టుకోదలుచుకోలేదు. కారణం ఏదైనా వెళ్ళటానికే నిశ్చయించుకున్నాను. సీత వచ్చాక, సీతతో కూడా ఈ మాట చెప్పి బయలుదేరాను.

నేను వెళ్ళేసరికి, ముందు హాల్లో నాన్నగారు ఒక్కరూ కూర్చుని, పైప్ నోట్లో పెట్టుకొని పేపర్ చూస్తున్నారు.

నన్ను చూడగానే పేపర్ మడిచి పక్కన పడేసి, "రా...కూర్చో" అన్నారు ముభావంగా.

నేను కూర్చోలేదు.

"భార్య సంపాదన మీదే ఆధారపడ్డావన్న మాట."

ఆయన వెక్కిరింపు అర్థం కాకపోలేదు.

ప్రేమ తీర్థం

అయితే నా గురించి అంతా తెలుసుకుంటూనే వున్నారన్నమాట.

"అవాడు 'వనిత'ను వద్దన్నది ఇందుకేగా. ఊఁ ... నీ ఉద్యోగం ఏమైంది?"

"దొరకచ్చు, త్వరలో!" వాలో అహం పలికింది.

"ఔను. ఏ ఉద్యోగాన్ని చూసినా బోలెడు రిజర్వేషన్స్. ఉద్యోగం అంటే తేలిగ్గా లేదని ఈపాటికే నీకు తెలిసి వుండాలే! అది సరేలే ... నిన్ను పిలిపించింది, మీ అమ్మమ్మ చనిపోతూ తన ఆస్తి అంతా నీకే వ్రాసివెళ్ళింది, వేరే అబ్బాయిలు లేనందు వల్ల. అది నీకు అప్పచెప్పేసెయ్యమని మీ అమ్మ తొందరపెడుతోంది. ఇవిగో దస్తావేజులు... అవి... నీ ఇష్టం. ఏం చేసుకొన్నా, ఎలా తగలెట్టుకున్నా సరే" అంటూ కొన్ని కాగితాల కట్టలు నాముందు పడేసారు నాన్నగారు.

వద్దని నిరాకరించాలని నా మనసు ప్రేరేపించినా, ప్రస్తుతం నేనున్న పరిస్థితికి ఆ ఆస్తి చాలా అవసరం అనిపించింది. తీసుకొని నాన్నగార్కి "థాంక్స్" చెప్పేసి వెనుతిరిగాను. అమ్మ కోసం నా కళ్ళు వెదికాయి, కాని కన్పించలేదు.

* * *

అలా అయాచితంగా లభించిన ఆస్తి మూలంగా నా జీవితం ఒక పెద్ద మలుపు తిరిగింది! అయితే ఆస్తి అంతా అమ్మి వర్క్‌షాప్ పెడదామా, మరేదైనా వ్యాపారం పెడదామా అన్న ఆలోచనతో సీతకు, నాకూ చాలా రోజులు దొర్లిపోయాయి. చివరకు అమ్మమ్మ ఆస్తిపాస్తులు వున్న ఆ వూరికే పోదాం అన్న నిశ్చయానికి ఇద్దరం వచ్చాం! సీత పుట్టింది, పెరిగింది పల్లెటూరే కావటం వలన, ఆమె అక్కడ తేలిగ్గా ఎడ్జస్ట్ అవుతుందనిపించింది. అమ్మమ్మ నా పేర వ్రాసిన అయిదు ఎకరాల మాగాణితోపాటు, ఓ చిన్న డాబా ఇల్లు కూడా నా పేర వుంది. అక్కడ చేరగానే, నాన్నగారు అంతకుముందు నుంచి పొందుతున్న ఆ పొలం అవేజ్ పంపారు. ఆయన నన్ను ఎంత కాదనుకున్నా అడుగడుగునా నాకు సహాయపడుతూనే వున్నారు.

ఆ డబ్బుపెట్టి ముందు ఇల్లుని అధునాతనంగా మార్పించాను. మిగిలిన డబ్బు పొలం ఖర్చులకు వుంచి, కొంత బ్యాంక్‌లో వేసాను.


పొలం వ్యవహారాల్లో ఏ మాత్రం ప్రవేశం లేకపోవడం వలన చాలా రోజులు కష్టపడాల్సి వచ్చింది. ఎంతోమంది దగ్గర సలహాలు తీసుకునేవాడిని. ఆ ఏడాది పంటల్లో పెద్దగా లాభాలేమి రాలేదు. అయితే వ్యవసాయంలో కష్టనష్టాలు బాగా అర్థమయ్యాయి. ఆ తరువాత ఆధునిక పరికరాలన్నిటినీ తెప్పించాను. పొలం పనులతో నాకు చాలావరకు కాలం గడిచిపోయేది. కొత్త ఇంటిని అలంకరించటం, మొక్కల పనితో, ఇరుగు పొరుగు పిల్లల్ని కూర్చోపెట్టి చదువు చెప్పటంతో సీతకు పొద్దుపోయేది. సీతకు మీ పెద్దమ్మగారితో మంచి స్నేహం ఏర్పడింది. ఆమె దగ్గర వంట చేయడం నేర్చుకొంది.

"సీతా! నీకే పల్లెటూళ్ళో బోర్‌కొడితే చెప్పు. మళ్ళీ హైదరాబాద్ వెళ్ళిపోదాం" అనే వాడిని అప్పుడప్పుడు.

"నాకేం బోరుకొట్టటం లేదుగాని, చూడబోతే అబ్బాయిగార్కి వ్యవసాయంమీద ఇంట్రస్ట్‌పోయిందేమిటి? మళ్ళీ హైదరాబాద్ అంటున్నారు" అని నన్నే ఎగతాళి చేసేది సీత.

మరుసటి సంవత్సరం అందరికంటే పంట ఎక్కువ పండించగలిగిన కీర్తి నాకే దక్కింది. పెద్దరైతులు ఆపేక్షతో మెచ్చుకుంటే, మరి కొంతమంది ఈర్ష్యపడ్డవాళ్ళు కూడా లేకపోలేదు.

(ఇంకా వుంది)




నా సౌందర్యం అంటే ఆయనకు ఎంతో ప్రీతి!
ఆ విషయం ఆయన చెప్పనవసరం లేదు — ఆయన కళ్ళ
లోకి చూస్తేనే చాలు! అలా కలిగే ఆనందానికి హద్దులేదు.
ఆ ఆనందం వలన ఇంటి పనులలో నాకు — కష్టమే కలగదు.
నిజం చెప్పాలంటే నాకు వివాహమయి పది
సంవత్సరాలు పూర్తయిందంటే నమ్మలేరు గదా...కాదా?
ఆ రహస్యం — ఆయనకు, నా సౌందర్యానికి సహాయం
చేస్తోన్న పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్‌కి మాత్రమే తెలుసు.
Pond's
POND'S
VANISHING CREAM
పాండ్స్ వ్యానిషింగ్ క్రీమ్
మీరు కూడా సౌందర్యంతో శోభించండి.

PIL 1840 R

గవరమ్మగారి ఉక్రోశం!

కృష్ణప్రియ

ఆకుపచ్చని లాన్‌లో కూర్చుని భావనా ప్రపంచంలో విహరించటం నా కిష్టం! ఎదురుగా టీపాయ్‌మీద ట్రేలో టీ సరంజామా వుంది.

వర్షం కురిసి వెలిసిన ప్రశాంత ప్రకృతిలో నీలగోరింట పూలు నేలమీద రంగోలిమర్చినట్లు ఎంత బాగున్నాయి!

పాటకి పక్క వాద్యానసరమైనట్లు నా ఊహాగానానికి లయగా లోపలనుంచి గవరమ్మగారి అష్టోత్తరనామాలు, వాటితోపాటు ప్రక్కింటి భజన్‌సింగ్ వంటగదిలో గిన్నెలతో ఆడే కొత్తరకం శబ్దాలు యివన్నీ అలవాటు మరి...

ఈ రోజు 'ఇంత నిశ్శబ్దంగా, గవరమ్మగారి గొంతు మాధుర్యం వినకుండా — ఈ టీ సహితం త్రాగబుద్ధి కావటంలేదు. ఈ రోజు సెలవు రోజు కాదుగ! పండుగ కానేకాదు — అయినా పండుగ రోజులు పనిలేనివారిక్కదా తెలిసేది. ఆదివారం కూడా పనిలో కొట్టుకునే నాలాంటివారికి — పండుగ తిరుబాటు మాత్రమెక్కడ?

'ఇంతకీ గవరమ్మగారు బెజవాడ బండెక్కెయ్య లేదు కదా? ఆవిడకింకా ఈ వ్యామోహాలెందుకో? ఎంత దసరా అయితే మాత్రం బొమ్మల కొలువులు చూడాలనే బుద్ధి ఏమిటి! 'అలా అనుకుంటుంటే— నాకు సిగ్గుగానే వుంది — ఎందుకంటే — నేను బొమ్మలంటే పడిచస్తాను. ఇన్నేళ్ళొచ్చినా. 'ఇంకా ఇదేం చిన్నతనం చేష్టలని — ఎవరైనా నవ్విపోతారని... పైకి పెద్దతరహాగా ప్రవర్తిస్తాను.

బొమ్మల మకాణం ముందునుంచి వెళ్తాంటే — అడుగులు తడబడ్తాయి నాకు. పాపం గవరమ్మగారూ అంతే. నా అన్నవాళ్ళు లేక — నావెంట ఢిల్లీ వచ్చినా ఆవిడ మనసంతా బెజవాడ మీదే! ఈ దసరా వచ్చిందంటే మరీని —

గవరమ్మగారు 'ఢిల్లీవచ్చి రెండేళ్ళయినా, ఒక్క హిందీ వాక్యం పట్టుపడకపోవటానికి కారణం ఆవిడ అంగికాభినయం!' ఆవిడ చెప్పే తీరుతోపాటు చే సైగలు ద్వారా అసలు విషయం అర్థమై పోతుంది.

అంతే కాని — బంగాళా దుంపలవాడు "కిలో రెండురూపాయలు చెప్తే!"

"నీ మొహం ఈడ్చా... ఇంకో రెండు దుంపలు వెయ్యిరా నాయనా!" అంటూ చనువుగా తీసుకుని బుట్టలో వేసుకుంటూంటే — ఆదేదో తనని ప్రేమగా దీవిస్తుందని కూరగాయలవాడు అడ్డు చెప్పకపోవటమే కాక — మరో దుంప ఆవిడ బుట్టలో వేసి వినమ్రంగా నిలబడతాడు. అప్పుడావిడ — "నీ వ్యాపారం చల్లగుండా!" అంటూ ఆదరంగా నవ్వి మరీ వెళ్తుంది లోపలికి.

ఈరోజు ఆవిడ ఇంట్లో తిరుగుతున్న అలికిడే లేదు. అసలు వంటగదిలో గిన్నెలు చప్పుడు కావటం లేదు. భజన్‌గాడు గోళ్ళు గిల్లుకుంటున్నాడు అంటే —నేను వెళ్ళే సమయానికి బ్రేక్ ఫాస్టు దొరకదన్నమాట!

"గవరమ్మగారెక్కడబ్బా? రాత్రి కూడా చూడలేదామెని. నేనొచ్చే సమయానికి ఆవిడ - గణేష్‌యోగిగారి గెస్టుహౌస్‌కి వెళ్ళినట్లు తెలిసింది. తిరిగి రాలేదేమిటి చెప్మా? ఆ పక్కనే వున్న మిసెస్ కర్తార్‌సింగ్‌గారింట్లో వుండిపోయారేమో!"

మిసెస్ కర్తార్‌సింగ్ మిలటరీ కర్నలు భార్య. ఆవిడకి అంతపెద్ద ఇల్లు దానిలో నానావిధ జాతుల ఫల, పుష్పములు గల తోట శోభాయమానంగా వుంటుంది. విధివశాత్తు గవరమ్మగారు కూరగాయల విండిన సంచులు భజన్‌చేత పట్టించుకుని — మిసెస్ కర్తార్‌సింగ్ ఇంటి ముందుగా వస్తున్నారు. గవరమ్మగారి నాసికాపుటాలకి సోకిన పరిమళం ఆవిడని ముందుకి పోకుండా నిల్పడం చూపిన భజన్ కూడా మంత్రం వేసినట్లు ఆగిపోయాడు. గవరమ్మగారు కట్టిన కంచిపట్టు చీరను చూసి — ఆవిడ కంటి చూపులానిన చెట్టుని పరికించి. నిముషంలో పసికట్టిన కర్తార్‌సింగ్‌గారి బీబీజీ చట్టున బయటికొచ్చి సందెడు కరివేపాకు రెమ్మలు విరిచి అంతతో ఊరుకోక లోపలికి పరుగెత్తి ఫ్రిజ్‌లో భద్రపరిచిన నాలుగు ములక్కాయలు కరివేపాకుతో చేర్చి, గవరమ్మగారి సందిట సమకూర్చి సరసంగా నవ్విందట! గవరమ్మగారు తెలుగులోను, మిసెస్ కర్తార్‌సింగ్‌గారు హిందీలోను పరిచయాలు చెప్పుకుని, మళ్ళీ కలుసుకునేట్లు ఒప్పందాలు కుదుర్చుకుని — అప్పుడు వీడ్కోలు తీసుకున్నారట.

మిసెస్ కర్తార్‌సింగ్‌గారు 'హోదా వున్న రోజుల్లో' పొషల్ గేదరింగ్సులో బాగ అరితేరిన వారు. మిలటరీ క్యాంపుల్లో దక్షిణాదివారితోనే ఎక్కువ స్నేహం చేసేవారు. అప్పుడు మాత్రం భాషను గూర్చిన దిగుల్లేదు. అందరికీ వచ్చిన ఇంగ్లీషు భాషలో నిరభ్యంతరంగా 'చర్చలు' సాగిపోయేవి — మిసెస్ కర్తార్‌సింగ్‌గారు అప్పటి రుచులు మరువలేదట! ఇప్పుడు గవరమ్మగారి పరిచయంతో తిరిగి ప్రారంభించబడ్డాయి. మొదట్లో ఇల్లింత సందడితో వర్ధిల్లుతుంటే, నా ఏకాంతానికి భంగం కలిగి విసుగ్గా వుండేది — గవరమ్మగారు గ్రహించేసి నేను పనిమీద వెళ్ళిపోయేక — ప్రారంభోత్సవాలు ప్రారంభించేవారు.

"ఈ రోజేమిటో గవరమ్మగారు గురించే ఇంత ఆలోచనలు? కొంపతీసి గవరమ్మగారు బెజవాడ రైలెక్కెయ్యలేదుకదా?" ఆవిడ వెళ్ళిపోతే ఈ ఇంటి పడవ నడిపేదెవరు బాబోయ్!

"మాతాజీ కహాఁహై?" భజన్‌ని అడిగేను ఆత్రంగా.

"క్షమేమెహై — బహుత్ సోచ్నేమే లగ్గయి హైఁ!..."

ఆలోచనల్ని కట్టేసి 'టీ' పాట్ పట్టుకుని ఆవిడ గదిలోకి వెళ్ళి ఆలోచనాముద్రలో వున్న గవరమ్మగారి మంచంమీద ఓ పక్క కూర్చుని



"అయ్యో తల్లీ! ఎంత అనాచారమే! మోకాళ్ళు దిగని గౌన్లు తొడిగి, హారతిచ్చేందుకు తయారయ్యేరు - వాళ్ళ మొహాలు, మంటపెట్ట! సాధుగారికి బుద్ధి జ్ఞానం లేదుటే అమ్మలూ!"

అప్పుడు టీ త్రాగాలనిపించగా కప్పులో పోసుకు చప్పరించేను. అప్పుడడిగేను.

"ఏమిటిలా వున్నారు? మిసెస్ కర్తార్‌సింగ్ గారింటిలో డిన్నర్‌పార్టీకి పెరుగువడలు చెయ్యమన్నదా?" అన్నాను.

'సమాధానంగా' లే...దన్నట్లు తలమాత్ర మూపిందావిడ.

"మరింకేమయిందమ్మా... పనివాళ్ళుగాని మీ తిట్లు తినలేక ఎదురుతిరిగేరా?" ఈ అనుమానం నాకు చాలాకాలంగా వుంది.

"ఉహూఁ"

"బెజవాడ వెళ్ళాలనుందా?" అడగలేకే అడిగేను.

"చిన్నపిల్లలా అలా బేలగా అడుగుతున్న నన్ను ఆర్ద్రంగా చూసేరు గవరమ్మగారు. మాదెక్కడి అనుబంధమో? ఈ ఇంటిలో నిజంగానే గవర్నరు, ఎవరొచ్చినా ముందు నమస్కరించేదామెకే! ఆవిడ ధోరణి కలవాటుపడిన ప్రతి ఒక్కరూ ఆవిడని గౌరవించేరు. తిట్ల ధోరణిలో సాగే ఆవిడ వాక్ప్రవాహం — ఆనకట్ట ఎవరూ వెయ్యరు. ఎందుకంటే తెనుగు తిట్ల కర్థం — ఈ హిందీ వాళ్ళకు తెలియదు కనుక.

అప్పుడు గుర్తొచ్చింది. ఈవిడ మిసెస్ కర్తార్‌సింగ్‌తో కలిసి గణేష్‌యోగి గెస్టుహౌసుకి దర్శనార్థం వెళ్ళేని. అక్కడ గణేష్‌యోగిగారి నిలువెత్తు విగ్రహం సింహాసనంమీద ప్రతిష్ఠించబడి వుంటుంది. వారికి వెనుకగా సప్తఋషులు కూర్చుని వుంటారు. వారికి వెనకగా, అంటే చిట్టచివరగా విష్ణు, మహేశ్వరులతోపాటు — నాలుగు తలలతో బ్రహ్మకూడా విలసిల్లుతుంటాడు. అందరికన్నా అభయముద్రలో గణేష్‌యోగిగారు కూర్చుని వుంటారు. ఇదంతా మయసభలాగా కళ్ళు చెదిరి పోయేలా, ఒళ్ళు జలదరించేలా వుంటుంది. విష్ణు, మహేశ్వరులు అంగరక్షకులవలె వెనక సీట్లో నిర్జీవంగ నిలబడి జాలిగొలుపుతూంటారు పాపం. ఆ దారిన వస్తున్న నేను రోడ్డుమీద పరిచిన ఎర్ర మొహమల్ తివాచీలు చూసి దేశ సేవకులెవరైనా విచ్చేస్తున్నారేమోనని విస్తుపోతూ, కారు పక్కగా దిగి నిలబడ్డాను. తెల్లటి పొడుగాటి గడ్డమూ, ధనదర్పమనిపించే విధంగా గణేష్‌యోగి మొఖమల్ బట్టమీదుగా నడిచి, గెస్టుహౌసు ముందాగారు. అప్పటివరకు ఎక్కడ నక్కేరో మరి. అంగనామణులు ప్రాంగణం నిండుగా రంగు రంగుల గౌన్లు ధరించి చేత కొవ్వొత్తుల హారతులతో గణేష్‌యోగిగార్ని సమాదరించి లోపలికి తీసుకుపోయేరు. యోగిగారు కూర్చున్న వెంటనే ఓ గొప్ప పారిశ్రామికవేత్త బంగారు చెంబులో భార్య నీరు అందించగా, వెండి పళ్ళెంలో ఆయన కాళ్ళు కడిగి నెత్తిమీద జల్లుకున్నారు. ఆ దృశ్యం చూసిన నాకు, ఆంధ్రుల కన్యాదానాలు గుర్తొచ్చాయి. దశమ్రగహశాంతి ప్రకారం అల్లుడు కాళ్ళు అత్తమామలే కడుగుదురు. నే చూసిన సంగతి ఇది. ఇప్పుడు గవరమ్మగార్నింత స్తబ్దు పరచిన సందర్భమేమై వుంటుందో మరి?

అసలీవిడకి గణేష్‌యోగిగారి మయసభ చూడాలనెందుకనిపించిందో? గవరమ్మగార్కి ఢిల్లీ పట్నం చాలా నచ్చిందట! కానీ బొమ్మల కొలువులు, కార్తీకదీపాలు, తద్ది పేరంటాళ్ళు ఎక్కడా కనపడక "ఇది ఊరా! పల్లకాడా?" అని చాలాసార్లు విస్తుపోయారు. మునుపెన్నడూ చూడని సమాజాన్ని, ఇక్కడివారి మెచ్చుకోలు మాటలు ఆవిడకి చాలా నచ్చినవి. ఎటొచ్చి ఈ పండుగలప్పుడు మాత్రం ఈ సందడులు కనిపించక — ఈ ఊరుమీద విరక్తి కలిగించుకొంటుంటారు. మిసెస్ కర్తార్‌సింగ్‌గారు గవరమ్మగారి అభిలాష కనిపెట్టేసి — గణేష్ యోగిగారి కొలువుకి తీసుకెళ్ళారు.

నా టీ త్రాగటం పూర్తయింది. ఆవిడ మౌనాన్ని ఛేదించటం ఇష్టంలేదు. వెళ్ళేందుకు లేచేను. అప్పుడు గవరమ్మగారు తలెత్తేరు.

"రాత్రి యోగిగారింటిలో బొమ్మలకొలువు చూసేను" అన్నారు.



⋑ అవినీతి ధ్వజం! ⋐

నీతికీ అవినీతికీ
మధ్య యుద్ధం ముగిసింది!
నీతి పరుగెదుతోంది
తలదాచుకోడాని 'కింత'
పిసరు చోటుకోసం —
మంచి మనిషి మనో మందిరంలో
ఏదైనా ఒక మూల
'ధైర్యం' దాక్కొందేమోనని—
అన్వేషిస్తూ అలమటిస్తూ
నీతి నిర్శాశ్రయంగా పరిగెదుతోంది!

అవినీతి దారుణంగా 'ధ్వజ'
మెత్తుకొని మంచివాడి
వెంటపడి వేటాడుతోంది
"వేటాడి గొంతు నులిమి
'పార్టీ ఫిరాయించ' మంటూ
ఉరిమి ఉరిమి బెదిరిస్తోంది!
అవినీతి మూతిమీద
'నల్ల ధనం మీసాలు' వాటిమీద
నిమ్మకాయలు రాజకీయాల
కుళ్లు కుతంత్రాలు!

'చట్టా'న్ని కాలిక్రింది చెప్పులాగ
తొక్కిపెడ్తా నంటూ
రక్కసి అవినీతి సవాల్ చేస్తోంది!
ఈ కరాళ నృత్యం అంతమొందించే
'పరాశక్తి' కోసం పట్టండి
తోరణాలు పిరణాలు
చెయ్యండి పూజలూ సంబరాలు
ఈ ఏడు కాకపోయినా వస్తుందేమో
'ఆ ప్రజా శక్తి' మరునటేడు!!

— వి రా జీ

గవరమ్మగారి దుఃఖం

ముడిపడివుంటుందిగాని. ఇక లేచి — భజన్‌సింగ్‌వి మనసారా దీవించండి!'' అన్నాను.

సంభాషణ దారిలోపడింది కదాని ఆసక్తిగా వినేందుకు కూర్చున్నాను.

త్రిమూర్తులు ద్వారపాలకుల్లా కడపారి నిలబడ్డారు. యోగిగారు సింహాసనం మీద కూర్చున్నారు — ఎంత పాపిష్టిజన్మ నాది. ఎంత పాపం చూసేనే తల్లీ!... రాత్రంతా పీడకల్లే తల్లీ! నోరూ వాయీలేని పసిపిల్లలు సహితం బొమ్మల కొలువు క్రమపద్ధతిలో తీర్చగా చూసేను. అయినా తన ప్రతిమకి పూజ చేయించుకుంటూ తనే దీవిసా డేమిటి?

గవరమ్మగారి మౌనవ్రతానికి కారణం తెలిసింది. ఈవిడ ఆలోచన గణేష్‌యోగిగారి పూజాగృహం గురించి. అక్కడ యోగిగారి నిలువెత్తు బొమ్మకి సర్వోపచారాలుచేసి డాలర్లతో తాంబూలాలు సమర్పించబడుతుంటాయి. యోగిగారి అనుయాయులు తమ వసతి గృహంలో నివసించేవారినుంచి కేవలం 'డాలర్లు' మాత్రమే స్వీకరిస్తారు. అలా అనుకునేకన్నా డాలర్లు చెల్లించగలవారికే గణేష్ యోగిగారి దర్శనము. వసతిగృహంలో విశ్రమించే అవకాశమూను... పాపం గవరమ్మగారు ఆంధ్రుల ఆడపిల్లల బొమ్మల కొలువులకి సాపత్యంచేసి చూస్తున్నారు.

''అయ్యో తల్లీ! ఎంత అనాచారమే! మోకాళ్ళు దిగని గౌన్లు తొడిగి, హారతిచ్చేందుకు తయారయ్యేరు — వాళ్ళ మొహాలు, మంటపెట్ట! సాధుగారికి బుద్ధి జ్ఞానం లేదుటే అమ్మలూ!''

'ఎంచక్కా' పట్టుపావడా కట్టి, జడకుచ్చులు పెట్టి, చామంతిపూలు తురిమిన — ఆడపిల్లలు కర్పూరహారతి పడితే — ఎంత పుణ్యము— ఎంత...'

గవరమ్మగారి వాక్ప్రవాహమింకాగదు మరి — అందుకే అన్నాను.

''ఇంతచేసి — మన అమ్మాయిల హారతులు — రూపాయలకి వారి హారతులు ఖరీదు — డాలర్లకి, ''నువ్వేన్నైనా అనమ్మాయ్! యిది చాలా అన్యాయం! యిలా దేవుడ్ని మోసగించటం ఏం బాగుందో చెప్ప?''

నిలేసి అడుగుతూందావిడ... నవ్వొచ్చింది నాకు.

ఇచ్చే వారుంటే పుచ్చుకునేవారుంటారమ్మా! దేవుళ్ళనీ వాళ్ళ ఏజంటుల్ని వొదిలెయ్యండి — ఈత కాయిచ్చి — తాటికాయ పుచ్చుకునే — మీ మిసెస్ కర్తార్‌సింగ్ మాటేమిటి?


ఇది చాలాకాలం నుంచి నా మనసులో మసులుతున్న ప్రశ్న.

ఆవిడా యోగిగారి శిష్యురాలేనను కొండి. ఏదో ఒక చాకచక్యం ఉపయోగించి వారినుంచి వీరినుంచి డబ్బు రాబట్టుకొనటానికి ఉపయోగించే విద్యలివి. గణేష్‌యోగి పదివేల రూపాయల అద్దె మాసానికి చెల్లిస్తారు. పరివారానికి మరో పదివేలు మాసపు ఖర్చులట. ఇదంతా ఏదో విధంగా సంపాదించాలిగా మరి. హృషికేశ్‌లో కాలీకంబ్లీవాలా కొండ చెరియల్లో ముక్కు మూసుక్కూర్చుంటే ఇంత అట్టహాసంగా ఎలా సంపాదించగలడూ?

నిజానికక్కడ కూడా అమెరికన్ల అభిరుచి ప్రకారం కొండగుహ అలంకరించేరని, మిలియన్ డాలర్సు ఖర్చయ్యాయని ప్రతీతనుకోండి.

నా మాటలకి గవరమ్మగారు తలపంకించేరు. లేవబోతూ గోడమీదున్న కేలెండర్లోకి చూశాను. విజయదశమికి గవరమ్మగారు గుర్తుగా పెట్టుకున్న మార్కు కొట్టొచ్చినట్లుంది. ఆవిడ మరచిపోని చిన్ననాటి కొలువుల గురించి నేను ఊహించగలను. గణేష్‌యోగిగారి బొమ్మల కొలువు మాత్రం అన్ని కాలాలలోను, ఢిల్లీ ప్రజలకు కనువిందు చేయుచుందును. కాదంటే దసరా బొమ్మల కొలువుల్లో దేవదేవులు ముందు సీట్లలో కాక—వెనక తరగతిలో నిల్చివుంటారు.

మహిషాసుర మర్దని



-ఫొటో : యడవల్లి సుధాకర్.




"ఎందుకంటే మేము సూపర్ డస్ట్ టీనే వాడతాం. దానియొక్క చిక్కటి డికాక్షన్, అమోఘమైన రుచి మా అందరికీ ఎంతో నచ్చుతుంది. అదిగాక అది వాడితే చాలా మితవ్యయం కూడా. సూపర్ డస్ట్ టీ తప్ప మరియే యితర టీ మా కుటుంబంలో వాడేందుకు ఒప్పుకోరు. అందుకని మా కుటుంబం "సూపర్" కుటుంబం అని పిలువబడుతుంది."

సూపర్ రుచి. సూపర్ డికాక్షన్. సూపర్ మితవ్యయం.

బ్రూక్ బాండ్
సూపర్ డస్ట్

భారత దేశంలో అత్యధికంగా అమ్ముబడుచున్న ప్యాకెట్ టీ

సుబ్రమణ్యంగారి కుటుంబం ఎందుకు 'సూపర్' కుటుంబం అయింది?



HTC-BBI-3986



"శుభోదయం"లో

శిష్యుని చిత్రానికి గురువు దర్శకత్వం

"నేనొకప్పుడు అసోసియేట్ డైరెక్టర్‌గా పని చేసిన కె. వి. నందనరావుగారికి గురుదక్షిణగా మా తారక ప్రభు ఫిలివ్స్ తాజా చిత్రానికి దర్శకత్వాన్ని అర్పిస్తున్నాను," అన్నారు దాసరి నారాయణరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, మాటలు రచించి నిర్మించే "జయ—సుధ" చిత్రంలో జయసుధ, మురళీమోహన్, మోహన్‌బాబు, ఆదిగాగలవారుంటారు.

గురువు పర్యవేక్షణలో శిష్యుని దర్శకత్వం

దాసరి తన శిష్యుడు రేలంగి నరసింహారావుకు కె. పి. ఫిలివ్స్ ఇంటర్నేషనల్‌వారి "చందమామ" చిత్ర దర్శకత్వాన్ని అప్పగించారు. మాదిరెడ్డి సులోచన నవల "సంధ్య"కు తెరరూపం ఈ "చందమామ". జయలక్ష్మి, సరిత, మురళీమోహన్, ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, ప్రసాద్‌బాబు, పుష్పలత, ముఖ్య తారాగణం. "ఇది తల్లీ, ఇద్దరు కూతుళ్ళ మధ్య జరిగే సెంటిమెంటల్ కథ. వేర్వేరు వాతావరణాల్లో పెరిగిన ఇద్దరు అక్కచెల్లెళ్ళ విభిన్న మనఃప్రవృత్తుల మధ్య ఘర్షణ... ఒకరు చేసిన నేరానికి మరొకరు బలి అవడం... ఆఖరికి నిజం బయటపడక తప్పదుగా? విశిష్టమైన ఇతివృత్తం," అన్నారు రేలంగి నరసింహారావు. "అక్టోబర్ 19 నుంచి నవంబర్ 21 వరకు, మళ్ళీ నవంబర్ 21 నుంచి డిసెంబర్ 21 వరకు జరిగే రెండు షెడ్యూల్స్‌లో పిక్చర్ ఫినిష్ అవుతుంది," అన్నారు నిర్మాత కోవై చెళియన్. కన్నప్ప శిష్యుడు కోటేశ్వరరావు తొలిసారిగా ఈ చిత్రానికి ఛాయాగ్రహణం నిర్వహించడం మరో విశేషం. సత్యం సంగీత దర్శకుడు. స్క్రీన్‌ప్లే, మాటలు, పర్యవేక్షణ : దాసరి నారాయణరావు.

నాటి బేబీడాలీయే నేటి సులక్షణ

దసరా అంటే నాలాంటి అమ్మాయిలందరికీ ఎంతో సరదా. పైగా, ఇంట్లో నన్నందరూ 'డాలీ' అని పిలుస్తారు. అంటే, నా ముద్దు పేరులోనే బొమ్మ ఉందన్నమాట! నా అసలు పేరు శ్రీదేవి అనుకోండి. నేను బేబీ డాలీగా 1970లో 'పచ్చని సంసారం'తో సినిమారంగ ప్రవేశం చేశాను. అప్పట్నుంచీ తారలందరికీ నేను తెలుసు. నేను ప్రతి ఏడూ బొమ్మలకొలువు పెట్టినప్పుడల్లా తారలందర్నీ కూడా పిలిచేదాన్ని. జమున, షావుకారు జానకి, జయసుధ, చంద్రకళ, విజయలలిత, రమాప్రభ – ఎందరో వచ్చి నన్ను ఆశీర్వదించేవారు. ఆ నవరాత్రులూ దుర్గా పూజ చేసేదాన్ని.

ముగ్గులు పెట్టడమంటే నాకెంతో ఇష్టం. బొమ్మలు కూడా గీస్తాను. 'శంకర్స్ వీక్లీ' వారు నిర్వహించిన బాలల చిత్రకళ పోటీలో 1973లో బహుమతి పొందాను. దూదితో చిన్న చిన్న బొమ్మలు తయారు చేస్తుంటాను కూడా. ఒకసారి దూదితో ఓ కోడిబొమ్మను తయారు చేసి అక్కడక్కడ రంగులు పూశాను. అది అచ్చం కోడిలాఉందని మెచ్చుకున్నారందరూ. కొలువులో పెట్టిన బొమ్మలన్నిటిలోకీ అదంటే నాకెంతో ఇష్టం. దానికి దుమ్ము అంటకుండా చాలా జాగ్రత్తపడేదాన్ని. అందువల్ల దాని పక్కనున్న కాకిబొమ్మకు అసూయ కలిగి ఉండాలని అనుకునేదాన్ని. కాకి కూడా నక్కలా జిత్తులమారి కదా?

దసరా క్ర

కాకి – కోడి

ఒక రాత్రి జోరుగా వర్షం కురుస్తోంది. "అలా షికారు కెళ్ళొద్దాం రా!" అంటూ ఆ దూదికోడిని, జిత్తులమారి కాకి బయటకు తీసుకెళ్ళింది. అంతే... వర్షంలో నా ముద్దుల కోడి పూర్తిగా తడిసి ముద్దయిపోయింది. కెవ్వున కేకవేశాను. "ఏమిటి, డాలీ?" అంటూ మా అమ్మ కల్యాణి లేపింది. కాస్సేపటికిగాని నాకు తోచింది కాదు – నేను కల కన్నానని! ఆ తర్వాత బొమ్మలకొలువులో దూదికోడి చెక్కుచెదరకుండా ఉండడం చూసి 'హమ్మయ్య' అనుకున్నాను.

ఇప్పుడు పదవ తరగతి చదువుతున్నాను. మా తల్లి కల్యాణి నిర్వహించే నృత్య శిక్షణాలయంలో శిక్షణ పొందాను. నాట్య ప్రదర్శనలు కూడా ఇస్తుంటాను.

సినిమా విశేషాలు

—జి.వి.జి.

ఛాయాగ్రాహకుడు దేవరాజ్ కథ, స్క్రీన్‌ప్లేలో చిత్రాలు

రాముడు, భీముడుగా రెండు ఎద్దులు ప్రముఖ పాత్ర వహించే శ్రీ చేతన చిత్రవారి "మన వూరి రాముడు — భీముడు" చిత్రాన్ని పి. విజయకుమార్, ఎస్. మోహనరాజా, పి. సుందరీ దేవరాజ్ నిర్మిస్తారు. అక్టోబర్‌లో పాటలు రికార్డు చేయబడతాయి. నవంబర్, డిసెంబర్ నెలల్లో కాకినాడ, రాజమండ్రి ప్రాంతాల్లో షూటింగ్ జరుగుతుంది. ఈ సంస్థ తదుపరి చిత్రం "మన వూరి మంగమ్మ".

సత్యనారాయణ ముఖ్య భూమిక నిర్వహించే "విజీ సత్యం" చిత్రాన్ని తలాటం వెంకటేశ్వరరావు నిర్మిస్తారు. డిసెంబర్ 9న తొలి గీతం ధ్వనిముద్రిక చేయబడుతుంది. ద్రాక్షారామం, లక్ష్మీనరసాపురం, విశాఖపట్నం పరిసర ప్రాంతాల్లో డిసెంబర్, జనవరి మాసాల్లో షూటింగ్ జరుగుతుంది. చేతన చిత్ర ఆర్ట్స్ చిత్రమిది.

పై రెండు చిత్రాలకూ కాశీ విశ్వనాథ్, సత్యం, రంగారావు, ఎం. కన్నయ్య, పోలవరపు ప్రకాశరావు తెరవెనుక కృషి చేస్తారు.

పేరాల సుబ్రహ్మణ్యం దర్శకత్వంలో పి. దేవరాజ్ సమర్పించే "మన వూరి రాముడు" (ఏ-సర్టిఫికేట్ చిత్రం) అక్టోబర్‌లో విడుదలవుతుంది.

"గజదొంగ"గా ఎన్.టి.ఆర్.





తల్లితో బేబీ డాలీ


...బుర్లు !

ఇంతవరకు బేబీ డాలీగా దాదాపు 60 చిత్రాల్లో నటించాను. "పచ్చని సంసారం, పండంటి కాపురం, దొరబాబు, పవిత్రబంధం, బాలరాజు కథ, ద్రోహి, అమాయకురాలు, శాంతి నిలయం, కత్తుల రత్తయ్య, కన్నెవారిల్లు, శారద, జీవితం", తమిళంలో "పుదియువాళ్వు, కావ్యతలైవి", హిందీలో "దుల్హన్, సమాజ్‌కే బదల్‌డాలో, రాణీ ఔర్ జానీ", కొన్ని కన్నడ చిత్రాలుకూడా ఉన్నాయి. మరి కొన్ని చిత్రాలపేర్లు సమయానికి జ్ఞాపకం రావడంలేదు. ఈ చిత్రాలు ఎన్నయితేనేం — నా నట జీవితంలో 'శుభోదయం' — అదే పేరు గల చిత్రంతో. అందులో నాది లక్షణమైన హీరోయిన్ పాత్ర. బేబీ డాలీకి — 'కుమారి డాలీ' కాకుండా సులక్షణగా పేరు మార్చారు ఈ "శుభోదయం" చిత్రంలో. హీరోయిన్‌గా నా తొలి చిత్రం డైరెక్టర్ కె. విశ్వనాథ్ గారిదవడం నా పూర్వజన్మ సుకృతమే. ఎంతో ఓపికగా నానుంచి కావలసిన ఎఫెక్ట్ రాబట్టుకున్నారాయన. నిర్మాత సి. హెచ్. నరసింహారావుగారు 'రాయల్ ట్రీట్‌మెంట్' ఇచ్చారు. చివరన డబ్బింగ్ సమయంలో అసోసియేట్ డైరెక్టర్ నండూరి విజయ్‌గారు నాపట్ల ఎంత శ్రద్ధ వహించారో, ఎంత శ్రమ తీసుకున్నారో చెప్పలేను. శ్రీ రామా ఆర్ట్ పిక్చర్స్ యూనిట్‌లోని వారందరికీ నేను కృతజ్ఞతలు చెప్పుకోవాలి. ఈ విజయదశమినాడే ప్రముఖ కన్నడ హీరో డాక్టర్ రాజకుమార్ గారి సరసన నాయికగా ఓ కన్నడ చిత్రంలో నటించబోతున్నాను.

నా నట జీవితంలో శుభోదయం కానున్న యీ విజయదశమి సందర్భంలో అందరి శుభాశీస్సులూ ఆకాంక్షించే —

— సులక్షణ —





'దీపారాధన'లో శోభన్‌బాబు, మురళీమోహన్, జయప్రద, మోహన్‌బాబు

రిజిస్టర్ అయిన టైటిల్స్

విజయ కళామందిర్ "అపరంజి బొమ్మ", అంకాళమ్మా మూవీస్ "ఓ పక్కింటి అబ్బాయి", డి. వి.కె. ఫిలిమ్స్ "వేశ్యలొస్తున్నారు జాగ్రత్త!", ప్రియదర్శిని క్రియేషన్స్ "పసుపు కుంకుమ", నవోదయ ఎంటర్‌ప్రైసెస్ "మంగళ దీపం", రాధికా ఆర్ట్ పిక్చర్స్ "కానుక", ఉత్తమ్ ప్రొడక్షన్స్ "మూసీ కినారే", జ్యోతి చిత్ర "రాగం తానం పల్లవి", హేమ్‌నాగ్ ఫిలిమ్స్ "గర్జన", గోదావరి సినీ ఎంటర్‌ప్రైసెస్ "చార్మినార్", వి. ఆర్. ఇంటర్నేషనల్ "జాబిల్లి కూనలు", సంచలన చిత్ర "పట్టుకోక", జ్యోతి చిత్ర "రామన్న — భీమన్న", నవత ఆర్ట్స్


సినిమా

"స్వరబ్రహ్మ త్యాగరాజు", రాజా ఇంటర్నేషనల్ "గరమ్ మసాలా", సరస ఏజెన్సీస్ "మిస్టర్ మైకేల్", సంగీత చిత్ర "బందిని", హరిశరణ్ క్రియేషన్స్ "కలియుగంలో రామబాణం", నవత ఆర్ట్స్ "త్యాగరాజ రామాయణం", జ్యోతి చిత్ర "కాంచన సీత", శ్రీ రామకృష్ణ ఆర్ట్ ప్రొడక్షన్స్ "కట్నాలు — కన్నీరు", మదర్ లాండ్ ప్రొడక్షన్స్ "మన సీమ", అశ్విని క్రియేషన్స్ "ప్రతిజ్ఞ", సంగీత చిత్ర (హైదరాబాద్) "సమాజం", విశ్వచిత్ర సినీ ఎంటర్‌ప్రైసెస్ "ఆటో రాజా", మారుతి ఆర్ట్ ప్రొడక్షన్స్ "నోముల పంట", నవభారత్ ఇంటర్నేషనల్ "నవభారత నిర్మాతలు", జ్వాలా ఆర్ట్ క్రియేషన్స్ "యిచిమరిగిన పులి", మదర్ లాండ్ ప్రొడక్షన్స్ "తిమింగలం", రాఘవేంద్రశ్రీ ఆర్ట్స్ "అంతం చూసిన ఆడది", విజయదుర్గ ఆర్ట్ పిక్చర్స్ "గోల్డ్ మాన్", ప్రభు చిత్ర "రంగు మారిన పూలు", మారుతి ఆర్ట్ క్రియేషన్స్ "మహా నటి జోహార్", సీత ఎంటర్‌ప్రైసెస్ "కీర్తి శేషులు", రాఘవేంద్ర ఎంటర్‌ప్రైసెస్ "పేదరికం", ప్రభు [illegible]త "రాగ తరంగాలు", స్టార్స్ ఇంటర్నేషనల్ "రంజా బావ", జననీ సినీ ప్రొడక్షన్స్ "సంపూర్ణ భారత యాత్ర".

హైదరాబాద్‌లో అక్కినేని పుట్టినరోజునాడు 'శ్రీధర్' తీసిన ఫోటోలు : శ్రీవారి ముచ్చట్లు సెట్‌లో






దాసరి నారాయణరావు
VIJAYALAKSHMI MOVIES
MADRAS-17
విజయలక్ష్మి మూవీస్
బండోడు-గుండమ్మ
శాయికృష్ణా ఫిలిమ్స్
నిర్మాత: జి.వి.యస్.రాజు
ఈస్ట్‌మన్ కలర్
సంగీతం: చక్రవర్తి
Rama Rao Arts
THARAKAPRABHU ADVERTISERS



'గోలనాగమ్మ'లో ఒక దృశ్యం

ఊటీలో మరో మూడు చిత్రాలు

ఆట్లూరి పూర్ణచంద్రరావు సమర్పణలో జి. బాబు నిర్మించే బాబా ఆర్ట్స్ తొలి చిత్రానికి సెప్టెంబర్ 11 నుంచి 16 వరకు ఊటీలో షూటింగ్ జరిగినట్లూ; శోభన్‌బాబు, శ్రీదేవి, జయసుధ, కొందరు పిల్లలపై కొన్ని పాటలు చిత్రీకరించినట్లూ డైరెక్టర్ తాతినేని రామారావు చెప్పారు. సత్యనారాయణ, అల్లు రామలింగయ్య, కాంతారావు, మిక్కిలినేని, వెంకన్నబాబు, రమాప్రభ వగైరా నటవర్గం. గొల్లపూడి, చక్రవర్తి, కన్నప్ప, జి. వి. సుబ్బారావు, బాలు, పుల్లారావు, సత్యనారాయణ ప్రభృతి సాంకేతికవర్గం.

సరిపెల్ల చిట్టిబాబు దర్శకత్వంలో విశ్వచిత్ర సినీ ఎంటర్‌ప్రైజెస్‌వారి "టాక్సీ డ్రయివర్" చిత్రానికి సెప్టెంబర్ 12న ఊటీలో తొలి షెడ్యూల్‌ను మొదలెట్టినట్లు నిర్మాత జి. ఆర్. కె. రాజు తెలియజేశారు. కృష్ణంరాజు, జయప్రదలపై కొన్ని పాటలు, ముఖ్య సన్నివేశాలు చిత్రీకరించారు. మోహన్‌బాబు, రావు గోపాలరావు, అల్లు రామలింగయ్య, కె. వి. చలం, సారథి, రాజ్యలక్ష్మి, పండరీబాయి తక్కిన పాత్రధారులు. కాశీ విశ్వనాథ్, సత్యం, రాజారాం, కుదరవల్లి, కపిల నాగేశ్వరరావు తెరవెనుక కృషి చేస్తున్నారు.

"రెండు పాటలు, కొన్ని ముఖ్యమైన సన్నివేశాలను చిత్రీకరించాం" అన్నారు ఆర్. త్యాగరాజన్. ఈయన దర్శకత్వంలో దండాయుధపాణి నిర్మించే దేవర్ ఫిలిమ్స్ "రామలక్ష్మణులు" చిత్రంలో కృష్ణంరాజు, జయసుధ నాయకా నాయికలు. ప్రభాకరరెడ్డి, మోహన్‌బాబు, గిరిబాబు, కె. వి. చలం, నిర్మల ఇతర ముఖ్య భూమికలు నిర్వహిస్తున్నారు. 'లక్ష్మణ్' అనే ఏనుగుకు కూడా ఈ చిత్రంలో ప్రధాన పాత్ర ఉంది. హీరో పేరు 'రామ్'. ఆత్రేయ మాటలు, పాటలు రాశారు. చక్రవర్తి సంగీత దర్శకుడు. ఘంటసాల చిరంజీవి సహకార దర్శకుడు. రామ్మూర్తి ఛాయాగ్రాహకుడు.

సినిమా

రెండు భారీ హిందీ చిత్రాలు

★ కర్నాటక ప్రాంతంలో "ఖుర్బానీ" చిత్ర పంపిణీకి బెంగుళూరులోని ఒక డిస్ట్రిబ్యూటర్‌తో అయిదు లక్షలకు మాట్లాడాడట నటుడు, దర్శక నిర్మాత ఫిరోజ్ ఖాన్. కొంత కాలమయ్యాక ఆ రేటును ఎనిమిది లక్షలకు పెంచాడట. "రెండు రోజులు టైమివ్వండి. ఆలోచించి చెప్తా," అన్నాడట ఆ డిస్ట్రిబ్యూటర్. అలాగే రెండు రోజులయ్యాక ఎనిమిది లక్షలకు అంగీకరించినట్లు ట్రంక్ కాల్ చేసి చెప్పాడట. కాని, ఫిరోజ్ "అది చాలా తక్కువ మొత్తం. పదిలక్షలకు ఇవ్వాలను కుంటున్నాను, అదీ ఈరోజు ఒప్పుకునే పక్షంలోనే ఆ రేటు," అని చెప్పాడట. డిస్ట్రిబ్యూటర్ ఆ రేటు ఎక్కువని చెప్పి, ఫోన్ కాల్ ముగించాడు. మళ్ళీ ఏమనుకున్నాడో ఏమో — కొన్నిరోజులయ్యాక పదిలక్షలకు సమ్మతిస్తున్నట్లు తెలియజేశాడట. ఐతే, ఫిరోజ్ "అది ఆ రోజు చెప్పిన రేటు. ఇప్పుడయితే పన్నెండు లక్షలు," అన్నాడట. ఇలా రోజు రోజుకీ రేటును పెంచుతూ, చివరికి ఆ డిస్ట్రిబ్యూటర్‌కే 18 లక్షలకు ఫిరోజ్ విక్రయం చేశాడట ... ఎక్సయిజ్ డ్యూటీ పెరిగినప్పట్నుంచీ ఎక్కువ ప్రింట్లు తియ్యడంలేదు కొందరు నిర్మాతలు. కాని, ఫిరోజ్ "ఖుర్బానీ" చిత్రానికి175 ప్రింట్లు తీయించాడట. కొందరు ప్రేక్షకులు మైసూర్ నుంచి స్పెషల్ బస్సులలో 89 మైళ్ళు ప్రయాణం చేసి, బెంగుళూరులో ఆ సినిమాను చూసి తరించారట. ఫిరోజ్ ఖాన్ జన్మస్థలం బెంగళూరు !

★ మరో నటుడు, దర్శక నిర్మాత మనోజ్‌కుమార్ నిర్మించే భారీ చిత్రం "క్రాంతి"లో అతనితోపాటు దిలీప్‌కుమార్, శశికపూర్, శత్రుఘ్నసిన్హా, ప్రేమ్‌చోప్రా, భగవాన్, జైరాజ్, ఆగా, హేమమాలిని, పర్వీన్‌బాబి, నిరూపారాయ్ పాల్గొన్నారు. బొంబాయి ఎస్సెల్ స్టూడియోలో రెండు బ్రహ్మాండమైన కోట సెట్లు వేయబడ్డాయి. బొంబాయి ఫిలిమ్ సిటీ స్టూడియోస్‌కు దగ్గరగా యుద్ధ సన్నివేశాలు చిత్రీకరించే ముందు నేలను చదును చేయవలసి వచ్చింది. ఇందుకుగాను ఎన్నో బుల్‌డోజర్స్ నెలల తరబడి పనిచేశాయి. ఆ సెట్లు 140 రోజులు అట్టే ఉంచబడింది. దాదాపు 7 వేలమంది ఆ యుద్ధ సన్నివేశాలలో పాల్గొన్నారు. రెండు కొండల నడుమ ఒక వంతెన వేయబడి, చిత్రీకరణలో పేల్చబడింది. జోధ్‌పూర్ మహారాజా పేలెస్‌లో ఏడురోజులపాటు చిత్రీకరింప బడిన తొలి చిత్రమిది. కొన్ని సన్నివేశాల చిత్రీకరణకు ఏడు కెమెరాలు పనిచేశాయి. కాస్ట్యూమ్స్‌లకే రెండు మిలియన్‌ల రూపాయలు వెచ్చించబడ్డాయట. సముద్రంమీద నౌకల్లో రెండు నెలలపాటు షూటింగ్ జరిగింది. ఎలెక్ట్రిక్ జెనరేటర్ కోసం ప్రత్యేకంగా ఒక నౌకను ఏర్పాటు చేశారు. ఒకసారి ఉన్నట్టుండి కుంభపోతగా వర్షం కురిసినందున ఎలెక్ట్రిక్ షార్ట్ సర్క్యూట్ వల్ల మంటలు లేచాయి. వెంటనే వాటిని ఆర్పేశారు. లేకపోతే, ఆ నౌక తగలబడిపోయేదట. ఇలా సముద్రంలో, నదుల్లో, అడవుల్లో, కొండలమీద, గుహల్లో, పేలెస్‌లలో ఎన్నో కీలక సన్నివేశాలు చిత్రీకరించారట. 1825 నుంచి 1875 వరకు స్వాతంత్ర్య సిద్ధికోసం ప్రాణార్పించిన కొందరు యోధుల గాథ "క్రాంతి". 70 ఎం. ఎం., స్టీరియోఫోనిక్ సౌండ్ ట్రాక్‌లలో ప్రింట్లు తీయబడతాయి. మనదేశంలో ఇంతవరకు మరే చిత్రమూ ఇన్ని వ్యయ ప్రయాసలతో నిర్మించ బడలేదట.

'సంధ్య'లో సుజాత




డా. చంద్రశేఖర్ సమర్పించు
శ్రీ విజయలక్ష్మీ మూవీక్రియేషన్స్
తప్పక చూడండి!
శాంతి
స్క్రీన్‌ప్లే
ఎ.సి.త్రిలోకచందర్ M.A.,
నిర్మాత-దర్శకుడు.
పి.వి.సత్యనారాయణరావు
సంగీతం: కె.వి.మహదేవన్
రచన:
బొల్లిముంత శివరామకృష్ణ
సీడెడ్: వీనస్ మూవీస్
మైసూర్:
శాంతి ఎంటర్‌ప్రైజెస్
నైజాం:
కర్లపాటి రత్తయ్య
LAKSHMI PUBS
లక్ష్మీ ఫిలింస్



'కొత్త నీరు'లో చంద్రమోహన్

సినిమా

ప్రేమతరంగాలులో చివరి క్షణాలు

విజయ్ అలసిపోయి, మత్తుతో పిచ్చివాడి లాగున్నాడు. వెళ్ళి, నిషా ఇంటి తలుపు తట్టాడు.

"నిషా !"

నిషా తుళ్ళిపడింది. "మీరెవరో నాకు తెలీదు. వెళ్ళండి !" అంది.

"నన్నింకా చిత్రవధ చెయ్యకు, నిషా ! ఈ లోకంలో నన్ను క్షుణ్ణంగా తెలిసిన మనిషివి నువ్వొక్కర్తివే. తలుపు తియ్యి ! జీవితంలో అన్నీ పోగొట్టుకున్నాను. నా కలలన్నీ క్రూరంగా చెదిరిపోయాయి. ఇక్కడ విశ్రాంతి తీసుకోనియ్యి నిషా ! తియ్యకపోతే తలుపులు బద్దలు కొడతాను."

ఉంగరంలో ఉన్న విషాన్ని నిషా నోట్లో పోసుకుంది. బాధతో మెలికలు తిరిగిపోతూ నేలకూలింది. ఇంతలో తలుపులు బద్దలయ్యాయి. విజయ్ జొరబడ్డాడు. "నిషా! ఏమిటి? ఏమైంది? విషం తీసుకున్నావా ? ఎందుకు ? ఎందుకింత పనిచేశావు, నిషా ?" అంటూ ఆమె తలను చేతుల్లోకి తీసుకున్నాడు.

"జీవితమంతా విషాన్ని మింగుతూ గడిపాను. జీవితాన్ని అంతం చెయ్యడానికి ఆఖరుసారి ఆ విషమే కావలసి వచ్చింది ... మిమ్మల్ని ఈ ఇంట్లోకి రానివ్వనని కుమార్‌కి మాటిచ్చాను. మీ చెల్లెలు జీవితాన్ని నిలబెట్టడానికి ... అబ్బా ... "

"నిషా !"

"బ్రతికి ఎవరికీ ఉపకారం చెయ్యలేకపోయాను. కన్నుమూసి కనీసం ఒకరి జీవితానికైనా అడ్డు తొలగుతున్నాను ... మీరు లేకుండా బ్రతకలేను. మీతో కలిసీ బ్రతకలేను. ఇంతకంటే అందమైన పరిష్కారం ఏముంటుంది ? మీ చేతుల్లో...ఇలా... ప్రాణం వదలడం నాకు అపురూపమైన కల ... నిజమవుతున్న ఒకే ఒక్క కల ... ఇన్నాళ్ళకి — ఇన్నేళ్ళకి — ఇప్పటికి నా జీవితానికీ ఓ చిన్న ప్రయోజనం లభించింది," అంటూ నిషా (జయసుధ) తృప్తితో తుది శ్వాస వదిలింది.

"నిషా !" అంటూ భోరుమన్నాడు.

త్వరలో విడుదలయ్యే ప్రభుచిత్ర వారి "ప్రేమతరంగాలు" చిత్రాన్ని ఎస్. పి. చిట్టిబాబు దర్శకత్వంలో ఎం. వి. హెచ్. రాయపరాజు నిర్మించారు. వీరు సగం పైగా పూర్తి చేసిన ద్వితీయ చిత్రానికి "ప్రియ" అని పేరు పెట్టారు.

ఇల్లాలులో పైడితల్లి పట్టు

కిరణ్ (శోభన్‌బాబు) బ్రహ్మచారి. పనిమనిషి పైడితల్లి (రమాప్రభ), వంటవాడు అప్పన్న (వెంకన్నబాబు) ఇద్దరూ ఇద్దరే! వేడ్నీళ్ళు పెట్టమంటే, ఒళ్ళు రుద్దుతానంటుంది పైడితల్లి. ఇడ్లీ చెయ్యరా అంటే, "వడ రెడీ, సార్ !" అంటాడు అప్పన్న.

ఒక రోజు కిరణ్ ఏదో దీర్ఘంగా ఆలోచిస్తూ కూర్చొనున్నాడు బెడ్‌రూమ్‌లో. పైడితల్లి కప్పు కాఫీతో ప్రత్యక్షమైంది. "అయ్యగారూ, కాఫీ! బుర్ర వేడెక్కితే — ఒకటే మందండి. కాఫీ కడుపులో యేసెయ్యాలండి. తమ యవ్వారం చూస్తే, కొత్త తలనొప్పి కూడా అంటుకున్నట్టుంది. మీకేటి బయం లేదండి, మీ బుర్రకి నా సెయ్యి సమాదానం సెపుతదండి. కళ్ళు మూసుకోండి, బాబూ !" అంటూ కిరణ్ తల పట్టుకుంది.

"నాకేం వద్దు, పైడితల్లీ ! వదులు !"

"సెయ్యి పడ్డాక — నొప్పి తగ్గకగాని ఈ పైడితల్లి ఒదలదండి !"

పైడితల్లి పోరు పడలేక "తగ్గిందిలే! ఇంక వదులు. విన్నే — నీకు దండం పెడతా. వదులు," అన్నాడు కిరణ్.

"దండాలేటి నేను కోరను, బాబూ ! మీ పేణం బాగుంటే, జీతం పెంచుకోండి, బాబూ ! రేపేయేల ఒక్కసారి మీ ఒళ్ళంతా నా చేతికిచ్చేశారంటే, మాలిస్ సేసేత్తాను."

"వద్దులే ! ఈ శరీరాన్ని ఇలా ఉండనీ !"

"యేటి, బాబూ ! సెయ్యి పడేసరికి అలా గుమ్మడిపువ్వులాగ ముడుసుకుపోతారేటి ? పైడితల్లి సెయ్యి పడకరిత్తే, కలవపువ్వులాగ అలాగ ఇడిపోవాలి... యేటి — మరో పట్టు !" అంటూ అతని తల మళ్ళీ పట్టుకుంది. ఆమె చేతిని విదిలించుకొని, 'బతుకుజీవుడా' అనుకుంటూ లేచి నిలుచున్నాడు కిరణ్.

పైడితల్లి, అతన్ని ఆపాదమస్తకం చూస్తూ, కొంకర్లుపోయింది.

అట్లూరి పూర్ణచంద్రరావు సమర్పణలో జి. బాబు నిర్మించే బాబూ ఆర్ట్స్ 'ఇల్లాలు' చిత్రానికి తాతినేని రామారావు దర్శకుడు. జయసుధ, శ్రీదేవి, రంగనాథ్, సత్యనారాయణ, కాంతారావు, అల్లు రామలింగయ్య, మిక్కిలినేని, మధుకర్, బేబీ రోహిణి తెరముందు — గొల్లపూడి, చక్రవర్తి, కన్నప్ప, జి. వి. సుబ్బారావు, కృష్ణస్వామి, బాలు, పూర్ణారావు, సత్యనారాయణ తెరవెనుక కృషి చేస్తున్నారు.

కె. వాసు దర్శకత్వంలో కృష్ణంరాజు

కె. ఎస్. చౌదరి సమర్పణలో వాసిరెడ్డి పద్మాకరరావు నిర్మించే అమరావతి పిక్చర్స్ తొలి చిత్రంలో కృష్ణంరాజు హీరో, చక్రవర్తి సంగీత దర్శకుడని డైరెక్టర్ కె. వాసు తెలియజేశారు.


'మనసులు మారాలి'లో నారాయణరావు, సూస్వి




కె. విశ్వనాథ్ "శుభోదయం" లోని పాటలు











ఆమె: గంధము పుయ్యరుగా పన్నీరు
గంధము పుయ్యరుగా
అందమైన యదునందనుపై
కుందరదన లిరువొందగ
పరిమళ గంధము పుయ్యరుగా

అతడు: తిలకము దిద్దరుగా కస్తూరి
తిలకము దిద్దరుగా
కలకలమను ముఖకళగని
సొక్కుచు పలుకులనమృతము
లొలికే స్వామికి గంధము పుయ్యరుగా

ఆమె: చేలము కట్టరుగా బంగారు
చేలము కట్టరుగా
మాలిమితో గోపాల బాలురతో
ఆలమేపిన విశాలనయనునికి

అతడు: గంధము పుయ్యరుగా

ఆమె: పూజలు సేయరుగా మనసార
పూజలు సేయరుగా
జాజులు మరి విరజాజులు
దవనము రాజిత
త్యాగరాజ వినుతునికి
గంధము పుయ్యరుగా

అతడు: తిలకము దిద్దరుగా కస్తూరి
తిలకము దిద్దరుగా

ఆమె: చేలము కట్టరుగా బంగారు
చేలము కట్టరుగా

అతడు: పూజలు సేయరుగా మనసార
పూజలు సేయరుగా

ఇద్దరూ: గంధము పుయ్యరుగా పన్నీరు
గంధము పుయ్యరుగా

మందార మకరంద మాధుర్యమునదేలు
మధుపంబు బోవునే మదనములకు
నిర్మల మందాకినీ వీచికల తూగు
రాయంచ చనునె తరంగిణులకు

వచనం॥ అదికాదూ వాడక్కడ జేరి


పల్లవి॥ ...ఆ వింత నీకేలరా స్వామీ
నీ చెంత నేనుండగా
సొంతమైన ఈ సొగసురేలక
పంతమేల పూబంతి వేడగ ॥ఆ వింత॥

చరణం॥ నరసాల మనుగడ నగపాలు వేసి
వరసైన నా ఈడు నీ తోడు పెట్టి
అరుదైన మురిపాల పెరుగు మీగడలన్ని
కరిగించి కౌగిళ్ళ తినిపించగ

చరణం॥ ఆ వంక ఆ వెన్నెలమ్మ ఈ వంక ఈ వన్నెలమ్మా
ఏ వంకతని నెలవంక నేనుండ
నీకింక అలకెందుకమ్మా

లలిత రసాల పల్లవ ఖాదియైచొక్కు
కోయిల చేరునే కుటజములకు
పూర్ణేంద్రు చంద్రికాస్ఫురిత చకోరక మీరుగునే
సాంద్రనీహారములకు-వినుత గుణశీల
మాటలు వేయనేల
॥ఆ వింత॥

మాటలు: జంధ్యాల; కెమెరా: కస్తూరి;
సమర్పణ: కూర్పు: జి.జి. కృష్ణారావు; కళ: తోట
నిర్మాత: CH. నరసింహారావు



లక్ష్మీ ఫిలింస్

LAKSHMI PUBS.



'వూరుకి మొనగాడు'లో జయప్రద, కృష్ణ

సినిమా

కాళరాత్రిలో దొందూ దొందే !

సీత (కవిత) బడికి బయలుదేరింది. దారిలో గోపాల్ (శరత్‌బాబు) కారును రివ్వున పోనిస్తూండగా బురద చిమ్మి సీత చీరమీద పడింది. ఆమె కోపంతో "ఇడియట్ !" అంది.

గోపాల్ కారుమంచి దిగాడు. "ఏమన్నావ్ ?" అన్నాడు.

'ఇడియట్ — అన్నాను."

"నే నెవర్నో తెలుసా ?"

"అదే కదా ఇప్పుడు చెప్పాను ?"

"ఎంత గర్వం !"

"నీకే — ధనగర్వం. అందుకే కన్నూ మిన్నూ కానకుండా కారు నడిపావు. నిన్ను అడిగేవాడు లేడనే ధైర్యంతోనే ఇలా చేశావ్. మనిషి అంతస్తునూ, హోదానూ పెంచేది డబ్బూ, దర్పం కాదు. సభ్యత మనిషి గౌరవాన్ని పెంచుతుంది. సంస్కారం మనిషి గొప్పతనాన్ని చాటుతుంది. గుర్తుంచుకో !"

గోపాల్ చిరునవ్వుతో పర్సులోంచి ఐదు వంద రూపాయల నోట్లు తీసి, "ఇదుగో — కొత్తచీర కొనుక్కో," అంటూ ఇచ్చి, కారు డోర్ తెరవగా — కింపనున్న బురదనీటిని అతనిమీదికి సీత రివ్వున చిమ్మింది. తన జాకెట్‌లోంచి ఓ రూపాయి తీసి, ఆ ఐదు వందలతో కలిపి, "ఐదొందల ఒకటి. కొత్త డ్రస్సు కొనుక్కో," అంటూ గోపాల్ చేతిలో ఆ నోట్లుంచి, విసురుగా వెళ్ళిపోయింది.

ఆమె వెళ్తున్నవైపే తీక్షణంగా చూస్తూండి పోయాడు గోపాల్.

ఈశ్వరీ చిత్రవారి "కాళరాత్రి" చిత్రం అక్టోబర్ విడుదల. పి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో పి. బలరామరెడ్డి, జి. రెడ్డిశేఖర్ నిర్మించారు. శిరెట్టి లక్ష్మణరావు సంభాషణలకర్త. ఇళయరాజా సంగీత దర్శకుడు.

సావిత్రి దేహపరిస్థితి

"కాస్త చావెక్కినట్లున్నారు ?" అన్నాను జెమినీగణేశ్‌ను చూడగానే. "క్షమించాలి. పొరబడుతున్నారు. కాస్త ఏం ఖర్మ ? బాగానే చావెక్కాను. రెండేళ్ళుగా ఫీల్డులో లేనుగా ? అసలు మన దేశంలోనే లేను. భూప్రదక్షిణం చేస్తున్నాను. విదేశాల్లోని ఆహార ప్రభావం ఇది," అన్నారాయన లఘువుగా నవ్వుతూ. "సావిత్రిగారు ఇప్పుడెలా ఉన్నారు ?" అన్నాను. "నేను మలేషియాలో ఉండగా ఆమెకు సీరియస్‌గా ఉందని కేబిల్ వచ్చింది. కడసారి చూపుకైనా నోచుకుంటానో — లేనోనని ఎకాయెకీన ఫ్లయిట్‌లో వచ్చి వాలాను. గుండె కాస్త దిటవు పడిందనుకోండి. "కాని, ఏం ప్రయోజనం ? 120 రోజులుగా ఆమె 'కోమా'లో ఉన్న పరిస్థితి చూస్తూంటే — భరించలేకుండా ఉన్నాను," అంటున్నప్పుడు ఆయన కంఠం గాద్గదికమైంది. ఇంతవరకు వైద్యానికి 87వేలదాకా ఖర్చయిందట.★



సురేష్ ఫైనార్ట్స్

రాముడు పరశురాముడు

ఈస్ట్‌మన్ కలర్


దర్శకత్వం: ఎమ్.ఎస్.గోపీనాథ్

నిర్మాత: బి.భువనేశ్వరి నిర్వహణ: బి.కృష్ణమూర్తి

సంగీతం: సత్యం; పాటలు: డా. సి.నారాయణరెడ్డి

లక్ష్మీచిత్ర శ్రీలక్ష్మీచిత్ర

SREE PUBS



నన్నిలా బ్రతకనీ

కిల్లాన మోహన్‌బాబు

రేడియో స్టేషన్‌లో త్వరగా పని ముగించుకుని సిరిపురం జంక్షన్ కొచ్చేసరికి సరిగ్గా ఐదుంపావయింది. అప్పటికే అక్కడ జనం బాగాఉన్నారు. అంటే చాలాసేపటినుంచి బస్ రాలేదన్నమాట! 'ఇంకా ఎంతసేపు నిల్చోవాలో' అని విసుక్కుంటూ అటూ ఇటూ చూస్తూ యిబ్బందిగా నిల్చున్నాను నేను. ఇంతలో నా ముందో కారాగింది.

''రాధా'' అని పిలిచారెవరో!

దగ్గరికెళ్ళి చూస్తే డ్రైవింగ్ సీట్లో కృష్ణ! ఆశ్చర్యపోయాను ఆమె నక్కడలా చూసి! సరిగ్గా ఏడేళ్ళయింది ఆమెను కలసి. బాగా మారిపోయింది. అప్పటి ఆమె రూపురేఖల్తో యిప్పటి కృష్ణను పోల్చి చూస్తే 'హస్తిమశ కాంతరం' ఉంటుంది!

నా నోట మాటలు రాక అచేతనంగా నిల్చున్నాను!

''ఏమిటలా చూస్తున్నావ్ ... కారెక్కు'' అని ఫ్రంటు డోరు తెరిచింది.

అప్పటికే మా యిద్దరివేపూ చుట్టుపక్కల వాళ్ళు వింతగా చూస్తున్నారు.

నేను మవునంగా కారెక్కాను.

''ఇప్పుడు... ఇక్కడ... ఇలా...'' మాటలు తడబడుతున్నాయి నాకు.

''ఓ నెల క్రితమే నాకిక్కడి హాస్పిటల్‌కి ట్రాన్స్‌ఫరయింది. 'అప్ లాండ్స్ వాల్టేర్'లో మా ఫ్రెండ్ ఒకామె ఉంటే చూసివస్తున్నాను. ఇంతలో నువ్వు కన్పించావ్. నువ్వు బెజవాడ రేడియో స్టేషన్‌లో పనిచేసేవాడివి కదా...'' అంది డ్రైవ్ చేస్తూనే.

''అవును. నేనిక్కడికి మారి ఓ సంవత్సరమయింది.'' అన్నాను ఆమెవైపు చూస్తూనే.

ఇంకేం మాట్లాడలేదు కృష్ణ. నే నామెవేపు చూస్తూ యిబ్బందిగా కూర్చున్నాను. గాలికి ఆమె ముంగురులు ముచ్చటగా అటూ యిటూ కదులుతున్నాయ్. ఆమె ముఖం ఏదో వెలితిగా కన్పించింది నాకు. పరీక్షగా చూశాను. ఆమె నుదుటిమీద బొట్టు లేదు!

''డాక్టరయినంత మాత్రాన బొట్టు పెట్టుకోవడం లాంటివి కూడా మూఢనమ్మకాల కిందకి వస్తాయా?'' వ్యంగ్యంగా అన్నాను నేను.

చివాల్న చూసింది నావేపు!

''నీ కిప్పుడేం పనిలేకపోతే అలా బీచ్ వేపొస్తావా?'' అడిగింది.

సరేనన్నట్లు తలూపాను.

మెయిన్ రోడ్ జంక్షన్‌దగ్గర 'టర్న్' చేసి బీచ్‌వైపు తిప్పింది కారుని. మరో ఐదు నిముషాల్లో రామకృష్ణ బీచ్ కొచ్చాం. కారు పార్క్‌చేసి ఇసుకలో కూర్చున్నాం.

''ఇందాక నా గురించి ఎగతాళిగా మాట్లాడావ్. నేను ముందు హిందూ స్త్రీని. తరువాతే డాక్టర్ని! నేను బొట్టు పెట్టుకోకపోవడానికి కారణం ... ... ఆ అర్హతని ఈమధ్యనే పోగొట్టుకోవడం ...''

''కృష్ణ ...'' గట్టిగా అరిచాను నేను.

''ఇది నిజమేనా? నీకెంత అన్యాయం జరిగింది? ఐయామ్ రియల్లీ సారీ... వెరీ సారీ... నిన్ను అనవసరంగా బాధపెట్టాను నిజం తెలియక. నన్ను క్షమించవూ? ప్లీజ్.'' నా కళ్ళలో నీళ్ళు నా మాటల కడ్డొచ్చాయి!

''ఆయనో పెద్ద ఆర్థోపెడీషియన్! హైదరాబాద్‌లోని 'బంజారా హిల్స్'లో ఓ కేసు చూసి వస్తుంటే యాక్సిడెంటయి ... వెంటనే పోయారు! అందుకే నేనా ఊళ్లో ఉండలేక బాబుని తీసుకుని యిక్కడి కొచ్చేశాను, ట్రాన్స్‌ఫర్ చేయించుకుని. బాబు యిప్పుడు కోరుకొండ సైనిక్ స్కూల్లో చదువుతున్నాడు...'' ఆమె గొంతు బరువెక్కడంతో మరి మాట్లాడలేకపోయింది దుఃఖంతో.

''నీకు భగవంతుడు చాలా అన్యాయం చేశాడు కృష్ణ! నన్ను పెళ్లి చేసుకోలేదని నీమీద నాకెంతో కోపం ఉండేది. కానీ... నీదికూడా నాలాగే ఒంటరి బ్రతుకయిపోయిందన్నమాట...'' ఏం మాట్లాడాలో, ఆమెనెలా ఊరడించాలో అర్థం కావడంలేదు నాకు. అలాగే మవునంగా మరో పావుగంట కూర్చున్నాం.

''ఎక్కడుంటున్నావ్?'' అడిగాను.

''డాబా గార్డెన్స్‌లో'' కళ్ళు తుడుచుకుంటూ చెప్పింది కృష్ణ.

''నేను పూర్ణా మార్కెట్ దగ్గరుంటున్నాను'' ఆమె అడగకపోయినా చెప్పాను.

''మరి పెళ్లి చేసుకోవా?'' నావేపు చూస్తూ అడిగింది.

''ఆ ఉద్దేశం నాకున్నప్పుడు నువ్వు కాదన్నావ్! ఆ దెబ్బతో నేను పెళ్లి అనే ఉద్దేశాన్నే కాదన్నాను.''

''రాధా! మనం అనుకున్నవన్నీ జీవితంలో అయిపోవు! కాలేజీ రోజుల్లో నేనూ నిన్ను ప్రేమించాను. కాని నాన్నగారి నిర్ణయానికి కట్టుబడవలసి వచ్చింది కొన్ని కారణాలవల్ల. పరిస్థితులతో రాజీపడడమే జీవితం! లేనిపోని ఆలోచనలు మాని చక్కగా పెళ్లిచేసుకో ...''

నవ్వాను నేను అదోలా. టైం చూశాను. ఏడున్నరయింది.

''ఇహ లేద్దామా'' అంటూ లేచాను.

ఇద్దరం 'క్వాలిటీ'లో కాఫీ తాగి కారెక్కాం... ఆరోజు రాత్రి నాకు సరిగ్గా నిద్రపట్టలేదు. కృష్ణతో నేను గడిపినరోజులు పదేపదే గుర్తుకొచ్చి నన్ను కలవరపెట్టాయి!

''రాధా... రాధా'' అంటూ ఎంత ఆప్యాయంగా పిలిచేది నన్ను!

''నువ్వు అబ్బాయివైనా నీ పేరులో 'రాధ' నేను అమ్మాయినైనా నా పేరులో 'కృష్ణ' భలేగా ఉన్నాయి కదూ...'' అంటూ నా కళ్ళలోకి చూస్తూ గలగలా నవ్వేసేది!

''మనిద్దరం క్రిందటి జన్మలో రాధాకృష్ణులమని తెలిసే నీ పేరు 'కృష్ణవేణి'గా, నా పేరు 'రాధాకృష్ణ'గా పెట్టారు మన పెద్దవాళ్ళు'' అనేవాణ్ణి నేను!

కాని పెళ్ళి మాట వచ్చేసరికి మా యిద్దరి మధ్యా 'అంతస్థు' అడ్డొచ్చింది! ఒక్క కూతురు కావడంవల్ల తండ్రి నెదిరించలేకపోయింది కృష్ణ. అతను కోరినట్లుగా గుంటూరు వెళ్లి 'మెడిసిన్'లో జాయినయింది. నేను మాత్రం నాకున్న నాటకానుభవంతో బెజవాడలో రేడియో స్టేషన్‌లో స్థిరపడ్డాను. అంతే! ఆ తరువాత కాలచక్రం ఇరుసులో మేమిద్దరం యిలా నలిగిపోతున్నామన్న మాట...


ఆ మర్నాడు సాయంత్రం స్టూడియో కొచ్చింది కృష్ణ బస్‌లోనే. మేమిద్దరం బీచ్‌కెళ్ళాం. ఎంతోసేపు కూర్చున్నాం ... ఎన్నో మాట్లాడుకున్నాం. ఆ తరువాత ఎన్నో సాయంత్రాలు అలా గడిచిపోయాయి!

మునుపటిలా మేమిద్దరం సరదాగా మాట్లాడుకోవడం ప్రారంభించాం. ఎండిపోయిన నా ఎదలో మళ్లీ ఏదో అలజడి! బండబారిన నా ఒంటరి బ్రతుకులో ఏదో కొత్తసవ్వడి! నా సాహచర్యంలో ఆమె విందుగా నవ్వగలుగుతోంది! నా కదే పదివేలు!

కాని ... ఆ నవ్వు కలకాలం ఆమె పెదవుల

బొమ్మల మహాభారతం — భా ర త యు ద్ధం — మండపాక సీతారామాంజనేయులు

(గత సంచిక తరువాయి)



ఆంధ్రసచిత్రవారపత్రిక

రచయితలకు గమనికలు

★ ఆంధ్ర సచిత్ర వారపత్రికకు కథలూ యితర రచనలు పంప దలచుకున్నవారు సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీ నగరం, విజయవాడ–520 003 అన్న చిరునామాకి వ్రాయాలి.

★ కవరుమీద శీర్షిక పేరు పేర్కొనడం మంచిది. రచయితలు తమ పూర్తి పేరూ చిరునామా రచన చివరకూడా స్పష్టంగా వ్రాయాలి– హామీ పత్రం జత చెయ్యాలి.

★ గేయాలు తిప్పి పంపబడవు. వీటి పరిశీలనకు కూడా సుమారు ఏడు నుంచి ఎనిమిది వారాల గడువు అవసరం.

★ కథలుగాని, యితర రచనలుగాని తిప్పి పంపబడాలని కోరుకునే వారు– వారి స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు పెట్టడం అవసరం.

★ రచనల గురించి పంపిన వెంటనే గాక ఎనిమిది వారాల తరువాత మాత్రమే వాటిపై నిర్ణయం కోసం ఎదురుచూడడం మంచిది. రచనల గురించి ఉత్తర ప్రత్యుత్తరాలకి తావులేదు కానీ–తప్పనిసరి పరిస్థితులలో వాటిపై వ్రాయవలసివస్తే రచయితలు– రచన పేరు– అది పంపిన తేదీ, వివరంగా వ్రాయందే. వాటి గురించి పరిశీలించడం కష్టం.

★ మా కార్యాలయానికి రచనలు తెచ్చి ఇచ్చేవారు కూడా పై నిబంధనలన్నీ పాటించాలి. వారికి కూడా స్వంత చిరునామా గల తగినన్ని తపాలా బిళ్ళ లంటించిన కవరు జత చెయ్యాలి అన్న నిబంధన వర్తిస్తుంది.

★ కార్టూన్లు పంపేవారు కూడా 8 వారాలలోగా మా మీద ఉత్తరాల దాడి చెయ్యకూడదు... ప్రతి కార్టూన్ వెనుక పూర్తి పేరు, చిరునామా వ్రాయాలి.

★ ప్రత్యేక సందర్భాలుగా వేసిన కార్టూన్ల కవర్లపై ఆ విషయం వ్రాస్తే వాటి పరిశీలన త్వరితంగా జరుగుతుంది.

★ కార్టూన్ల ఎంపిక తరువాత వాటి ప్రచురణ వీలు వెంబడి జరుగుతుంది.

★ రచయితలకు కార్టూనిస్టులకు ఒక్క ఉత్తరాలు, ప్రశ్నావళి, డాక్టర్ సలహాల శీర్షికలో 'పడ్డ' వారికి తప్ప తతిమ్మా అందరికీ; అవి పడ్డ "ప్రతు"లను– కాలక్రమంలో వాటి పారితోషికాలను పంపుతాము. కాపీలు టపాలో పోయే ప్రమాదం వుంటుందే తప్ప పంపకపోవడం జరుగదు. సం.

నన్నిలా బ్రతకనీ!

మీద ఎందుకు ఉండకూడదు? ఈ పరిచయం 'శాశ్వత బంధం' ఎందుకు కాకూడదు? వాడిపోయిన ఆమె జీవితాన్ని ఎందుకు ఉద్ధరించ కూడదు?

ఆరిపోతున్న ఆ దీపానికి 'ఆసరా'గా నిలిచి 'ఆలంబన'గా ఎందుకాదుకోకూడదు?

ఇలాంటి ఆలోచనలతో ఎన్నో రాత్రులు గడిపిన పిమ్మట ఆమెను పెళ్ళి చేసుకోవాలన్న నిర్ణయాని కొచ్చాను.

ఓ రోజు సాయంత్రం బీచ్‌లో...

"కృష్ణా! నీతో ఓ విషయంగూర్చి చాలా సీరియస్‌గా మాట్లాడాలి. నీవు 'వెలుగు నీడలు' సినిమా చూశావు కదూ?" అడిగాను డైరెక్ట్‌గా అడగడం ఎందుకని.

"చూశాను ఏం?" అంది కనుబొమలు ముడిచి.

"అందులో 'కలకానిది... విలువైనది' పాట బావుంటుంది కదూ? 'గాలివీచి పూలతీగె నేలవాలిపోగా... జాలివీడి అటులే దాని వదలివేతువా? చేరదీసి నీరు పోసి చిగురింపనీయవా?' అన్న చరణంమీద నీ అభిప్రాయం?" సూటిగా ఆమె కళ్ళలోకి చూస్తూ అన్నాను.

"రాధా... నీ మనసులో అభిప్రాయం నా కర్థమయింది. ఈ మాటలు నువ్వు నన్ను ఉద్దేశించి అన్నవేనని చెప్పకనే చెపుతున్నాయి! నామీద జాలితో నన్నుద్ధరించడానికి కంకణం కట్టుకుని 'వితంతు వివాహం' చేసుకున్నా... నీవు సుఖపడవని నాకు తెలుసు. ఒకప్పుడు నీవంటే ప్రేమ కాబట్టి నీతో ఇలా మాట్లాడుతున్నాను. నా బాధలు మరచిపోగలుగుతున్నాను. పెళ్ళయిన తరువాత ఆడది ఎంతో ఎదిగిపోతుంది రాధా. నీకు కాలేజీరోజుల్లో తెలిసిన కృష్ణకీ ... ఇప్పటి కృష్ణకీ ఎంతో తేడా ఉంది. గడ్డు పరిస్థితుల నెదుర్కొనే 'మనోబలం' పెళ్ళితో ఆడదానికి వచ్చేస్తుంది తెలుసా?

అదీకాక, నీవేదో ఆవేశంలో ఈ నిర్ణయాన్ని తీసుకున్నావ్. అదికాస్త తగ్గాక, పెళ్ళయి కోరికల వేడి చల్లారాక నేనో 'సెకండ్ హాండ్' వస్తువులా కనిపిస్తాను. ఇపుడున్న ప్రేమస్థానంలో 'ద్వేషం' రావచ్చు. అపుడు మనిద్దరి బ్రతుకులూ నరకమవుతాయి!

ఇహ బాబు ఎలా ఫీలవుతాడో ఊహించావా? మా మూడేళ్ళ దాంపత్యానికో తీపి గుర్తు మా బాబు. వాడి భవిష్యత్తు తీర్చిదిద్దవలసిన బాధ్యత నామీద లేదంటావా?

వృత్తిరీత్యా డాక్టర్ని కాబట్టి గతస్మృతులతో శేషజీవితాన్ని గడుపుతూ... సమాజానికి సేవచేస్తూ గడిపేస్తాను... అంతేకాని నా స్వార్థం నేను చూసుకుని చనిపోయిన ఆయనకూ, బ్రతికున్న మా బాబుకీ అన్యాయం చేయలేను. అంచేత దయచేసి అలాంటి ఉద్దేశాన్ని నీ మనసులోకి రానీకు. ప్లీజ్... నన్నిలా బ్రతకనీ..." ఆవేశంగా ఊగిపోతూ అంది కృష్ణ!

హైదరాబాదు నోట్‌బుక్

వినాయకునికి వీడ్కోలు :

ఈసారి గణేశ నిమజ్జనోత్సవం అనిదంపూర్వంగా జరిగింది. ఈ ఉత్సవంలో దాదాపు ఆరేడు లక్షల మంది పౌరులు పాల్గొన్నారు. వాడవాడల వినాయక చవితినాడు వెలసి, పది రోజులూ పూజలందుకొన్న వినాయకులు సెప్టెంబరు 23న చార్‌మినార్ వద్ద సమావేశమై వూరేగింపుగా బయలుదేరారు. ఈ వూరేగింపులో వినాయకులు ఏనుగులు, ఒంటెలు, ఆధునిక వాహనాలైన జీపులు, లారీలు, ట్రాక్టర్లు ఎక్కి కదిలారు. ఉదయం 11 గంటలకు ప్రారంభమైన వూరేగింపు నాలుగయిదు లక్షల మందితో మొజంజాహి మార్కెటు అపరాహ్ణం 3 గంటలకు చేరుకొంది. ముఖ్యమంత్రి డాక్టర్ చెన్నారెడ్డి అక్కడ వూరేగింపులో కలుసుకున్నారు. వినాయక విగ్రహాలపై పుష్ప వర్షం కురిపించారు. వూరేగింపు ఆబిడ్స్ గుండా హుసేన్‌సాగర్ చేరింది. అప్పటికి జనం ఆరేడు లక్షలయ్యారు. వేద ఘోషతో, భక్తుల భజన గీతాలతో, ఉత్సాహవంతుల నృత్య నినాదాలతో దిక్కులుపిక్కటిల్లాయి. పెద్ద పెద్ద వినాయక విగ్రహాలను క్రేయినుల సహాయంతో నిమజ్జనం చేశారు. మొజంజాహి మార్కెట్ చౌకును వినాయక్ చౌక్ అని, హుసేన్ సాగర్‌ను వినాయక్ సాగర్ అని ఇక నుండి వ్యవహరించాలని ముఖ్యమంత్రి తమ ప్రసంగంలో ప్రకటించారు. వూరేగింపు ఎంతో క్రమశిక్షణతోను, ప్రశాంతంగాను జరిగినందుకు ఆయన నిర్వాహకులను నగర పౌరులను అభినందించారు. నిమజ్జనోత్సవం ప్రశాంతంగా జరగడానికి శ్రీయుతులు వందేమాతరం రామచంద్రరావు, వి. నరేంద్ర, భరత్‌సింగ్, శివప్రసాద్ మున్నగు నాయకులు, పోలీసు డైరెక్టర్ జనరల్ శ్రీ ఎం. వి. నారాయణరావు, పోలీసు కమీషనరు శ్రీ ఐ. వి. సవిత్రన్ మున్నగు అధికారులు విశేషంగా కృషి చేశారు.

బ్రహ్మాండమైన బంద్ :

అధిక ధరలు అరికట్టాలని, రైతాంగం రుణాలను రద్దు చేయాలని, స్త్రీలపై జరిగే అత్యాచారాలు రూపుమాపాలని, ఇతర అత్యవసర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎనిమిది ప్రతిపక్షాల నిర్వహణలో సెప్టెంబరు 24 న రాష్ట్రవ్యాప్తంగా బంద్ విజయవంతంగా జరిగింది. జంటనగరాలలోని ప్రధాన వీధులు నిర్మానుష్యంగా ఉండిపోయాయి. దుకాణాలు, హోటళ్లు చివరకు పాన్ షాపులూ మూసివేశారు. సాయంకాలం వరకు అరటి పళ్లు కూడ దొరకలేదు. ఎక్కడా ఎలాటి అవాంఛనీయాలూ జరగలేదు. జనజీవితం స్తంభించిపోయింది. సుదూర ప్రాంతాల నుంచి కార్యాలయాలకు వచ్చేవారు రానందున అన్ని కార్యాలయాలలోను హాజరుకూడ తక్కువే. వినాయక నిమజ్జనోత్సవం, బంద్ పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం సెప్టెంబరు 23, 24 తేదీలలో విద్యాసంస్థలకు సెలవు ప్రకటించడం వల్ల విద్యార్థులు రాకపోకలకు కష్టపడే ప్రశ్నే ఉత్పత్తిల్లలేదు. రాష్ట్ర రవాణా సంస్థ, సెట్విన్ వాహనాలు మచ్చుకైనా కానరాలేదు. ఇది ప్రతిపక్షాల ఘన విజయమని ప్రజలు భావిస్తున్నారు.

ప్రాకృతం—సుమేరియా సంస్కృతి :

సుమేరియా సంస్కృతిని అధ్యయనం చేయడం వల్ల భారతీయసంస్కృతిలోని పెక్కు సమస్యలకు పరిష్కారం లభించగలదని ప్రముఖ పరిశోధకులు, విజ్ఞాన సర్వస్వం సంకలన కర్త శ్రీ చిపుకుర్తి శేషగిరిరావు ఇటీవల ప్రాకృత అకాడెమీ ప్రసంగించినప్పుడు సూచించారు. భాషను సాంఘిక చారిత్రక భూమికతో అధ్యయనం చేయాలని ఆయన అన్నారు. ప్రాచీన సాంస్కృతులు నైలు నది తీరంలోను, యూఫ్రెటిస్, టైగ్రిస్‌నదుల మధ్యప్రాంతంలోను సింధు లోయలోను, చైనాలో యాంగ్ సీ యాంగ్ తీరంలోను ఆవిర్భవించాయి. సుమేరియా అంటే కొండ లేక భూమి అని అర్థం. దీనికే మెసపొటేమియా అని, బాబిలోనియా అని తర్వాత పేర్లు వచ్చాయి. వేడిది ఇరాక్. ఇక్కడ కల లిపిలో ఉన్న మృణ్మయ ఫలకాలను శ్రీ రాబిన్‌సన్ విద్వాంసుడు కనిపెట్టాడు. దానితో ఎన్నో చారిత్రక రహస్యాలు తెలిసాయి. ఈ బాబిలోనియా ఒవేర జాతకంలో ప్రస్తావించబడింది. సుమేరియనులు ఎరుడ్ అనే దేవతను ఆరాధించే వారు. ఆ దేవతే మన మృడుడు. సుమేరియనులు గొప్ప గణిత శాస్త్రజ్ఞులు. వారు60ని, 64ను యూనిట్ పెట్టుకొని, శాస్త్రం అభివృద్ధిపరిచారు. ఈ సంఖ్యలు నూరు కన్నా సులభంగా భాగించడానికి వీలవుతుంది. సుమేరియనుల, అస్సీరియనుల సంస్కృతి ప్రభావం గ్రీకులపై పడింది. ప్రాకృతంలోని పెక్కు పదాలు సంస్కృతేతరాలు. వాటికి సుమేరియాసంస్కృతితో సంబంధం కనిపిస్తుంది. సింధు లోయ సంస్కృతికి ప్రాచీన బాబిలోనియాతో వ్యాపారసంబంధాలు వుండేవి. సిన్ అనగా సుమేరియా భాషలో చంద్రుడు. ఈ మాట సంస్కృతంలోని సినీవాలి, శింశుమార మున్నగు పదాలలో కనిపిస్తుంది. సుమేరియన్ సంస్కృతికి సంబంధించిన గ్రంథాలు జర్మన్ భాషలో ఉన్నవి గనుక యువకులు భాషను నేర్వాలి. ఒక్క పదం వల్ల సాంస్కృతిక చరిత్ర ఎంతగానో తెలుస్తుంది గనుక, పదాల రక్షణ కళాఖండాల రక్షణ కన్నా ఎక్కువ అవసరం అని శ్రీ శేషగిరి రావు ప్రసంగించారు. ప్రాకృత అకాడెమీ అధ్యక్షుడు శ్రీ తిరుమల రామచంద్ర ప్రారంభంలో స్వాగతం చెబుతూ, ఏ భాషా పరిశుద్ధం కాదని, నదులలాగే భాషలు కూడా పలు ఉపనదులతో పెరుగుతాయని అన్నారు. కార్యదర్శిని డాక్టరు కమల వందనసమర్పణ చేశారు.


అసభ్య చిత్రాలు, ప్రకటనలు :

స్త్రీమూర్తి చిత్రణ కళకు పరమావధి కావడం కళా పిపాసులెవరూ కాదనలేరు. కాని, ఈ చిత్రణ సభ్యతను మించిపోయినప్పుడు ఎవరికైనా రోత పుడుతుంది. ఇటీవల విడుదలయిన సినిమాల ప్రకటనలు అసభ్యంగా ఉండటం నగరంలోని మహిళలను కలవరపరిచింది. అసభ్య చిత్రాలకు వ్యతిరేకంగా థియేటర్ల ముందు పికెటింగ్ చేయడం, వూరేగింపులు జరపడం, పోస్టర్లనుతొలగించడం మున్నగు కార్యక్రమాలు ప్రారంభించడానికి కాకతీయ కళా సమితి నిర్ణయించినట్లు శ్రీమతి కె. అంజమ్మ తెలిపారు. శ్రీమతి శకుంతలరెడ్డి అధ్యక్షతన జరిగిన రాష్ట్ర భారతీయ జనతా పార్టీ మహిళా విభాగం సమావేశంలో పోస్టర్లపై అసభ్య భంగిమలను పలువురు తీవ్రంగా విమర్శించారు.

ఉ ప శ్రు తి :

రాజుల వెనక కూర్చుంటే మంచిది— అని అంటూ డాక్టర్ బోయి భీమన్న మాజీ మంత్రి శ్రీ మూర్తిరాజు వెనుక కూర్చున్నారు, కళాభవన్‌లో జరిగిన సమావేశంలో. వెనక కూర్చుంటే లాభం లేదు. రాజులు మీ మాట వినడానికి మరొకరిని పక్కన కూర్చోబెట్టుకోవాలి— అని చలోక్తి విసిరారు శ్రీ మూర్తిరాజుగారు.

—తిరుమల రామచంద్ర





everest/80/SH/76/tl

విష్ణు భక్తుని లక్షణం

ధర్మ పథం

శివ కేశవుల కిద్దరికీ భేదం లేదనీ, భేదం పాటించకూడదనీ 'శివాయ విష్ణురూపాయ శివరూపాయ విష్ణవే.' మొదలైన శ్లోకాల వల్ల తెలుస్తున్నది. కొందరు భక్తులు వీరిద్దరినీ సమానంగానే చూస్తూ శివాలయాలకూ, విష్ణువు ఆలయాలకూ కూడా వెళ్లి పూజిస్తారు. కాని కొందరు భేదభావం కలిగి వుంటున్నారు. శైవులు శివునే పూజిస్తారు. శివాలయాలకు మాత్రమే వెళ్లుతూ ఉంటారు. వైష్ణవులు విష్ణువునే పూజించి, ఆ దేవుని ఆలయాలకు మాత్రం వెళ్తారు. ఈ రెండు తెగలవారూ ''మా దేవుడే గొప్ప అంటే మా దేవుడే గొప్ప'' అని అనవసరంగా విద్వేషాలు పెంచుకొని పోట్లాడుకోవటం కూడా జరుగుతుంది. వారి వారి గ్రంథాలలో కూడా ఈ ద్వేష భావాన్ని వ్యక్తం చేసే అంశాలు కూడా కానవస్తాయి. ఊర్ధ్వ పుండ్రాలు ధరించి చంద్రాంకితులు అయిన వారే విష్ణు భక్తులని కొందరి భ్రాంతి. అలాగే రుద్రాక్ష మాలలు ధరించి తిర్యక్ పుండ్రాలు పెట్టుకున్నవారే శివ భక్తులని శైవులలో కొందరి భ్రాంతి. కాని కొన్ని పురాణాలను బట్టి చూసిన వారికి ఈ భ్రాంతులు తొలగిపోతాయి.

విష్ణుపురాణం విష్ణుదేవుని వైశిష్ట్యాన్ని ప్రతిపాదించే పురాణం. ఆ పేరును బట్టి అందులో శివుని ప్రాధాన్యత చెప్పబడలేదు. బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులకు అభేదం తెలుపబడింది.

యముడు, తన సేవకునితో విష్ణు భక్తుని జోలికి మాత్రం పోవద్దని చెప్పగా, ఆ విష్ణు భక్తుని లక్షణం ఏమిటో చెప్పవలసిందని అతడు అడిగినప్పుడు యముడు బాహ్య లక్షణాలను ప్రస్తావించనేలేదు.

యముడు చెప్పిన విష్ణుభక్తుడి లక్షణాలివి—

విష్ణు భక్తుడు తన వర్ణ ధర్మాలను అతిక్రమించకూడదు. శత్రువును మిత్రునితో సమానంగా చూడాలి. ఎవ్వరికీ హింస తలపెట్టకూడదు. అతని మనస్సు కాలుష్యంలేక పరిశుద్ధంగా వుండాలి. మనస్సులో భగవంతుడగు విష్ణువునే ధ్యానిస్తూ ఉండవలెను. ఇతరుల సొమ్మును ముట్టరాదు. దానిని తృణప్రాయంగా చూడాలి. మద, మాత్సర్యాదులకు దూరంగా ఉండవలెను. మాయ, మర్మం లేకుండా అందరితోను స్నేహంగా ఉండాలి. చెడ్డ పనులు ఏవీ చెయ్యకూడదు. పేరాశ ఉండకూడదు. సర్వ ప్రాణులయందు భగవంతుడు ఉన్నాడనే భావంతో ఉండవలెను. ఇలా ఉత్తమమైన గుణాలున్నవాడే విష్ణుభక్తుడు.

దీన్నిబట్టి చూస్తే చిహ్నాలు ధరించినంత మాత్రాన ప్రయోజనం లేదనీ, ఉత్తమశీలం ఉండాలనీ, ఆ ఉత్తమ శీలం ఉన్నవాడే విష్ణు భక్తుడనీ తెలుస్తున్నది.

ఇతర దేవతల దూషణ అతని శీలానికి భంజకమే కాని రంజకం కాదు.

— బులుసు వేంకటరమణయ్య


ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!
లిప్టన్ టాప్ స్టార్ టీ
చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ.
నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి.
పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజా చిక్కగా, కమ్మగా మీరు కోరినటు వుంటుంది.
LIPTON
TOP STAR
LIPTON
TOP STAR
FINEST EXPORT QUALITY DUST TEA
LT/CAS-I/77R TEL
సంతృప్తి నిచ్చే
స్ట్రాంగ్ టీ



వారఫలం

24-10-1980 శుక్రవారం మొదలు 30-10-1980 గురువారం వరకు

మేషం: ముఖ్య గ్రహాలు మీరాశికి సర్వవిధాల అనుకూలంగా ఉంటాయి. ఆరింటగల శని అనేక విధాల శుభఫల ప్రదాత. వ్యాపారంలో అభివృద్ధి సంభవం. రావలసిన బాకీలు వసూలవుతాయి. సాహిత్య కళా రంగాలలో అభివృద్ధి చెప్పదగి ఉన్నది. స్త్రీలకు : ఉద్యోగానుకూలం, అప్రయత్న ధనాదాయం, సభా గౌరవం, చాలామందికి రచనా వ్యాసంగం ఫలించటం చెప్పదగిన అంశాలు.

వృషభం: చాలసార్లు ప్రయత్నించి, మధ్యలో వదలిపెట్టిన వ్యవహారాలకు ఒక దారి ఏర్పడుతుంది. వ్యాపార లాభం, వ్యవహారంలో అనుకూలత చెప్ప దగిన వారం. మధ్య మధ్య గల అంతరాయాల విష యం అంతగా పట్టించుకోనవసరంలేదు. దైవాను గ్రహం వలనా, పెద్దల అనుగ్రహాన, మిత్రుల ఆదరణ వలన, ముఖ్య రంగాలలో మీకు విజయ సిద్ధి గలదు. స్త్రీలకు: ఉద్యోగానుకూలత, గౌర వాభివృద్ధి బంధుప్రీతి కవకాశం గల వారం.

మిథునం: ధైర్యంతో వృత్తి వ్యాపారాలు సాగిం చండి. కుటుంబంలో శుభకార్యాలోచనలు ఉండగలవు. కొందరి పట్ల కార్యాచరణము లేకుండాపోలేదు. చాలా మందికి క్రీడారంగంలో గౌరవ సమకూడటం కూడ సంభవమే. విద్యార్థులకు చాలా ఉత్సాహవంతమైన కాలం. స్త్రీలకు : ఉద్యోగ వ్యాపారానుకూలత, నగలు కొనే అవకాశం, కళారంగ ఖ్యాతి గల వారం.

కర్కాటకం : గ్రహ బలం బాగున్నది. మీకేం లోపం? మీ యశస్సు దిక్కు దిక్కులకు ప్రాకే అవకాశమున్నది. మీ ఆరోగ్యంలో లోపంకూడా చెప్పదగి ఉన్నా. దీర్ఘ వ్యాధులు కలవారు చాలా జాగ్రత్తగా ఉండదగిన వారం. మంత్ర, ఔషధ సేవ కూడ తప్పదనిపించగల వారం. సాహిత్య సేవ ఫలించగలదు. స్త్రీలకు : వ్యాపారానుకూలం, గృహ నందం, సంతానమూలకమైన ఆనందం చెప్ప దగిన వారం.

సింహం: చేసే వ్యాపారంలో క్రమ వికాసం. ఏలినాటి శని బాధ క్రమంగా తగ్గుముఖం పట్టు చున్నా. చాలమంది విషయంలో శుభకార్యాలోచన లుండగలవు. చిత్రరంగంలో, కళారంగంలో సాహిత్య రంగంలో, క్రీడారంగంలో చాలమందికి గౌరవ, అనుకూలత ఏర్పడగలదు. స్త్రీలకు: ద్రవ్యానుకూలత అప్పులు వసూలు కావటం చెప్పదగిన వారం.

కన్య: చిక్కులు క్రమంగా తగ్గుముఖం పట్ట గలవు. ఆశించిన విషయాలలో చెప్పదగిన ఫలిత ముండగలదు. క్రీడారంగంలో విజయం సిద్ధించ గలదు. ఏమైనా ఆరోగ్య లోపమున్నది. రావలసిన సైకం వసూలు కాగల యోగ్యత గలదు. స్త్రీలకు: కళారంగంలో, పత్రికాముఖాన వ్యాసాలు రాసే మార్గ ములో, గ్రంథ రచనలో లబ్ధిగల వారం.

తుల: ఆలోచనలకు అంతరాయముంటుంది. మీ పనులకు విఘ్నాలుండగలవు. మీ కృషి రాణించే వారంగా గ్రహించాలి. మీ కోర్కె లీడేరాలంటే, ఇంకా కొంతకాలం పట్టవచ్చు. సాహితీరంగంలో ప్రగతి గలదు. స్త్రీలకు : ఉద్యోగ వృత్తులందు అనుకూలం ద్రవ్యాదాయానికి సద్యానుకూలమైన వారం.

వృశ్చికం: ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతవి. వ్యాపారంలో అధికాసక్తి చూపవలసి ఉన్నది. క్రొత్త మిత్రులు చేరే అవకాశమున్నది. నూతన విధాల ఆదాయం వృద్ధి కాగలదు. ఇటీవలి సంఘటనలు మానసికంగా బాధింపనున్నవి. ఆప్త బంధు వియో గం, మనస్సును కలవరపరచగలదు. స్త్రీలకు అశాంతి, గృహ కార్యాలలో ఇబ్బంది, పనులలోను విఘ్నాలు సంభవింపగల వారం.

ధనుస్సు: రావలసిన ధనం చేతికందే మార్గ మున్నది. అలనాటుగా చేసే వ్యాపారంలో అనుకూలత గలదు. అద్భుతమైనది, చాలాకాలంగా ఆశించే విషయంలో, సుముఖత కలుగనున్నది. స్త్రీలకు : నగలు కొనటం, భూముల మూలంగా ఆదాయం సంభవించుట, చాలామందికి వాహన సౌఖ్యం చెప్ప దగిన వారం.

మకరం: పలువిధాల యోగ్యతగల వారం. విద్యాభి వృద్ధి, వ్యాపారానుకూలం, అనేక విషయాలు తెలిసి కొనుట మిత్రుల మూలానకార్యసిద్ధి, సభాగౌరవం సాహిత్యరంగంలో గౌరవ, ఇత్యాది సత్ఫలితాలు చెప్పదగిన వారం. స్త్రీలకు: వస్తుసేకరణకు, కుటుం బానందానికి, బంధువుల రాకకు అనువైన వారం.

కుంభం: ఎంత కృషి చేస్తే అంత లాభమున్నది. ఎంతగా పట్టుదలచూపితే, అన్నివిధాల మేలుచేకూర నున్నది. నగలు సేకరించుటకు, అప్రయత్న ధనాదా యానికి, చాలామందికి తోటల మూలానధనం గడించేం దుకు తగిన వారం. స్త్రీలకు: కుటుంబభారం అధికం కావటం, చాలమందికి తగిన ప్రాయం వారికి శుభ కార్యాలోచనలకు తగిన వారం.

మీనం: మిత్రుల మూలాన లాభమున్నది. వారి ఆలోచనలను వినుట మూలాన, మీకు ద్రవ్యా దాయం కనిపించగలదు. మీ సాహిత్య జ్ఞానం మీకు ధనలబ్ధికి కారణం కాగలదు. స్త్రీలకు : సర్వరంగా లలో అనుకూలత గలదు. కొందరకు ఉద్యోగంలో ప్రమోషన్ లభించె వారమిది. గ్రహించండి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


ఇప్పుడు! హాయిగా సేవించండి సంతృప్తి నిచ్చే చిక్కని, కమ్మని టీ!
లిప్టన్ టాప్ స్టార్ టీ
చిక్కని కమ్మని టీ కోసం నిజంగా మీరు ఎదురు చూస్తున్నారు. అదే క్రొత్త లిప్టన్ టాప్ స్టార్. అత్యుత్తమమైన మంచి ఎగుమతి రకం డస్ట్ టీ రకాలను మేళవించి చిక్కటి కమ్మని టీ కోసం చూచే మీలాంటి వారి కోసమే యీ టీ. నేడే లిప్టన్ టాప్ స్టార్ కావాలని అడగండి. పూర్తిగా ఫాయిల్‌లోనే ప్యాక్ చేసారు గనుక తాజా! చిక్కగా, కమ్మగా మీరు కోరినటు వుంటుంది.
LIPTON
TOP STAR
FINEST EXPORT QUALITY DUST TEA
LT/CAS-I/77R TEL
సంతృప్తి నిచ్చే స్ట్రాంగ్ టీ

వారఫలం

24-10-1980 శుక్రవారం మొదలు 30-10-1980 గురువారం వరకు

మేషం: ముఖ్య గ్రహాలు మీరాశికి సర్వవిధాల అనుకూలంగా ఉంటాయి. అరిరిటగల శని అనేక విధాల శుభఫల ప్రదాత. వ్యాపారంలో అభివృద్ధి సంభవం. రావలసిన బాకీలు వసూలవుతాయి. సాహిత్య కళా రంగాలలో అభివృద్ధి చెప్పదగి ఉన్నది. స్త్రీలకు: ఉద్యోగానుకూలం, అప్రయత్న ధనాదాయం, సభా గౌరవం, చాలామందికి రచనా వ్యాసంగం ఫలించటం చెప్పదగిన అంశాలు.

వృషభం: చాలసార్లు ప్రయత్నించి, మధ్యలో వదలిపెట్టిన వ్యవహారాలకు ఒక దారి ఏర్పడుతుంది. వ్యాపార లాభం, వ్యవహారంలో అనుకూలత చెప్ప దగిన వారం. మధ్య మధ్య గల అంతరాయాల విష యం అంతగా పట్టించుకోనవసరం లేదు. దైవానుగ్రహం వలనా, పెద్దల అనుగ్రహాన, మిత్రుల ఆదరణ వలన, ముఖ్య రంగాలలో మీకు విజయ సిద్ధి గలదు. స్త్రీలకు: ఉద్యోగానుకూలత, గౌర వాభివృద్ధి బంధుప్రీతి కవకాశం గల వారం.

మిథునం: ధైర్యంతో వృత్తి వ్యాపారాలు సాగించండి. కుటుంబంలో శుభకార్యాలోచనలు ఉండగలవు. కొందరి పట్ల కర్యాచరణము లేకుండాపోలేదు. చాలా మందికి క్రీడారంగంలో గౌరవ సమకూడటం కూడ సంభవమే. విద్యార్థులకు చాలా ఉత్సాహవంతమయిన కాలం. స్త్రీలకు: ఉద్యోగ వ్యాపారానుకూలత, నగలు కొనే అవకాశం, కళారంగ ఖ్యాతి గల వారం.

కర్కాటకం: గ్రహ బలం బాగున్నది. మీకేం లోపం? మీ యశస్సు దిక్కు దిక్కులకు ప్రాకే అవకాశమున్నది. మీ ఆరోగ్యంలో లోపం కూడా చెప్పదగి ఉన్నా. దీర్ఘ వ్యాధులు కలవారు చాలా జాగ్రత్తగా ఉండదగిన వారం. మంత్ర, ఔషధ సేవ కూడ తప్పదనిపించగల వారం. సాహిత్య సేవ ఫలించగలదు. స్త్రీలకు: వ్యాపారానుకూలం, గృహా నందం, సంతానమూలకమైన ఆనందం చెప్ప దగిన వారం.

సింహం: చేసే వ్యాపారంలో శ్రమ ఎక్కువ. ఏలినాటి శని బాధ క్రమంగా తగ్గుముఖం పట్టి చున్నా. చాలమంది విషయంలో శుభకార్యాలోచన లుండగలవు. చిత్రరంగంలో, కళారంగంలో సాహిత్య రంగంలో, క్రీడారంగంలో చాలమందికి గౌరవ, అనుకూలత ఏర్పడగలదు. స్త్రీలకు: ద్రవ్యానుకూలత అప్పులు వసూలు కావటం చెప్పదగిన వారం.

కన్య: చిక్కులు క్రమంగా తగ్గుముఖం పట్ట గలవు. ఆశించిన విషయాలలో చెప్పదగిన ఫలిత ముండగలదు. క్రీడారంగంలో విజయం సిద్ధించ గలదు. ఏమయినా ఆరోగ్య లోపమున్నది. రావలసిన సైకం వసూలు కాగల యోగ్యత గలదు. స్త్రీలకు: కళారంగంలో, పత్రికాముఖాన వ్యాసాలు రాసే మార్గ ములో, గ్రంథ రచనలో లబ్ధిగల వారం.

తుల: ఆలోచనలకు అంతరాయముంటుంది. మీ పనులకు విఘ్నాలుండగలవు. మీ కృషి ఫలించే వారంగా గ్రహించాలి. మీ కోర్కె తీరేదాకా లేకపోతే, ఇంకా కొంతకాలం పట్టవచ్చు. సాహితీరంగంలో ప్రగతి గలదు. స్త్రీలకు: ఉద్యోగ వృత్తులందు అనుకూలం ద్రవ్యాదాయానికి సర్వానుకూలమైన వారం.

వృశ్చికం: ఉద్యోగంలో బాధ్యతలు పెరుగుతవి. వ్యాపారంలో అధికాసక్తి చూపవలసి ఉన్నది. క్రొత్త మిత్రులు చేరే అవకాశమున్నది. నూతన విధాల ఆదాయం వృద్ధి కాగలదు. ఇటీవలి సంఘటనలు మానసికంగా బాధింపనున్నవి. ఆప్త బంధు వియో గం, మనస్సును కలవరపరచగలదు. స్త్రీలకు అశాంతి, గృహ కార్యాలలో ఇబ్బంది, పనులందు విఘ్నాలు సంభవించగల వారం.

ధనుస్సు: రావలసిన ధనం చేతికందే మార్గ మున్నది. అలవాటుగా చేసే వ్యాపారంలో అనుకూలత గలదు. అద్భుతమైనది, చాలాకాలంగా ఆశించే విషయంలో, సుముఖత కలుగనున్నది. స్త్రీలకు: నగలు కొనటం, భూముల మూలంగా ఆదాయం సంభవించుట, చాలామందికి వాహన సౌఖ్యం చెప్ప దగిన వారం.

మకరం: చాలవిధాల యోగ్యతగల వారం. విద్యాభి వృద్ధి, వ్యాపారానుకూలం, అనేక విషయాలు తెలిసి కొనుట మిత్రుల మూలానకార్యసిద్ధి, సభాగౌరవం సాహిత్యరంగంలో గౌరవ, ఇత్యాది సత్ఫలితాలు చెప్పదగిన వారం. స్త్రీలకు: వస్తుసేకరణకు, కుటుం బానందానికి, బంధువుల రాకకు అనువైన వారం.

కుంభం: ఎంత కృషి చేస్తే అంత లాభమున్నది. ఎంతగా పట్టుదలచూపితే, అన్నివిధాల మేలుచేకూర నున్నది. నగలు సేకరించుటకు, అప్రయత్న ధనాదా యానికి, చాలామందికి తోటల మూలానధనం గడించేం దుకు తగిన వారం. స్త్రీలకు: కుటుంబభారం అధికం కావటం, చాలమందికి తగిన ప్రాయం వారికి శుభ కార్యాలోచనలకు తగిన వారం.

మీనం: మిత్రుల మూలాన లాభమున్నది. వారి ఆలోచనలను వినుట మూలాన, మీకు ద్రవ్యా దాయం కనిపించగలదు. మీ సాహిత్య జ్ఞానం మీకు ధనలబ్ధికి కారణం కాగలదు. స్త్రీలకు: సర్వరంగా లలో అనుకూలత గలదు. కొందరకు ఉద్యోగంలో ప్రమోషన్ లభించే వారమిది. గ్రహించండి.

— విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


గెలవండి తెలుపు యుద్ధం
Bonus
DETERGENT BAR
బోనస్ బార్ సిద్ధం
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్
బోనస్ శక్తిని పరీక్షించి చూడండి.
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్. సాటిలేని పొదుపు—
గుర్తింపు గల మరే డిటర్జెంట్ బార్‌తోనైనాసరే దీని
పనితనాన్ని, వెలనీ పోల్చిచూడండి.
పసుపు, ఆకుపచ్చ రంగుల్లో దొరుకుతుంది
కొత్త బోనస్ డిటర్జెంట్ బార్
Bonus
DETERGENT BAR
టాటావారి తయారీ

మువ్వల మురళి

[12 వ పేజీ తరువాయి]

అప్పుడే తను యింటి నుండి బయలు దేరింది. తను అలా బయలుదేరగానే వాళ్ళు యిలా యింటికి వచ్చారన్నమాట.

హరిత ఆలోచిస్తూంది, అతని మన స్తత్వం అర్థంకాక

తల్లీ, వదినా ఇద్దరూ అతన్ని పొగుడు తూనే వున్నారు. ఆయనని దేముడుతో సమానం అన్నారు. వారితో మరొకరికి పోలిక లేదు అన్నారు. ఆయనని మనమే పొరపాటుగా అర్థం చేసుకున్నాం. తప్పు మనదే అన్నారు. ఇంకా వాళ్ళు ఏమేమో మాటాడుతూనే వున్నారు. హరిత అలా బొమ్మగా వుండి పోయింది.

ఆరోజు నుండీ సుబ్బారావు హత్యకేసు కోర్టులో విచారణ మొదలు అయింది. రోజులు గడుస్తున్నాయి. అందరి ఆశలూ, ప్రాణాలు అరిచేతులో పెట్టుకుని రోజులు గడుపుతున్నారు.

కృష్ణసుమంత్ కేసుకి సంబంధించిన బలమైన ఆధారాలకోసం రాత్రి, పగలూ కష్టపడుతున్నాడు. అతనికి వేళకి తిండి, కంటికి నిద్రా లేదు. మొదట్లో కాస్త కుంటు పడినా, తరువాత తరువాత బలమైన ఆధారాలు, సాక్ష్యాలు దొరకగానే కృష్ణ సుమంత్‌ది పైచెయ్యి అయింది.

అవతలి లాయర్ తికమక పడసాగాడు, అనుకోకుండా ఇలా అయిందేమిటూ ? అని. నిన్నమొన్నటివరకూ విజయం తనదే! అని ఆశించాడు.

వాదన చురుకుగా సాగుతూంది. న్యాయాధిపతి వారి వాదనలు వింటూ కొన్ని కొన్ని ముఖ్య అంశాలు వ్రాసుకోసాగారు.

కృష్ణసుమంత్ ప్రతివాయిదాకు ఒక్కొ మెట్టూ పైకి ఎక్కేస్తున్నాడు. హరిత, విశాలి, గోవిందమ్మా అంతా ఆతృతగా వేచి చూడసాగారు. బలమైన సాక్ష్యాలతో మల్లిఖార్జునరావు నిర్దోషి అని బుజువు చేశాడు, కృష్ణసుమంత్.

తీర్పు కోసం కేసు వాయిదా పడింది.

మల్లిఖార్జునరావు సుబ్బారావు యింటికి కారులో వెళ్ళి, అక్కడ కారు ఆపి, లోపలకు వెళ్ళి సుబ్బారావు గది తలుపులు కొట్టటం, ఇది అంతా ఎదురింటిలో వున్న డెబ్బయి



మువ్వల మురళి

ఎనిమిది సంవత్సరాల వృద్ధుడు గదిలో లైటు ఆర్పేసుకుని మంచంమీద పడుకుని కిటికీలో నుండి చూస్తున్నాడు. ఆయనకి లేచి నడిచే ఓపికలేదు. కొద్దిరోజులుగా అస్వస్థతగా వుండి మంచంమీద వున్నాడు. మల్లిఖార్జునరావు ఆ గదిలోకి వెళ్ళకముందు, ఇద్దరు వ్యక్తులతో కలసి సుబ్బారావు ఆ గదికి మూడుగంటల క్రితమే వచ్చాడు. ముగ్గురూ తలుపులు మూసుకున్నారు. లోపలఁత్రాగుతూ, పేకాట ఆడుతున్నట్టుగా అర్థం అవుతూనే వుంది, సుబ్బారావు అలవాట్లు అటువంటివే గనుక. సుబ్బారావు ఫ్రెండ్స్ ఇద్దరూ చాలాసార్లు ఆ గదికి రావటం, ఆ ముసలాయనకే కాక చుట్టుపక్కల అందరికీ తెలుసు. వాళ్ళు వచ్చిన తరువాత మూడుగంటల అనంతరం సుబ్బారావు గదిలోంచి పెద్ద కేక వినిపించింది. ముసలాయన ఆ కేక వినటంతోనే చెవులు రిక్కించి, కళ్ళు చిట్లించి అటే ఆ గదివైపే చూడసాగాడు. తరువాత ఎలాటి కేక వినిపించలేదు. సర్లే, కుఁరాళ్ళు కదా ఏవో కేకలువేసి నవ్వుకుంటున్నారేమో ! అనుకున్నారు ఆయన. ఇరుగూపొరుగూ ఆ కేకలు అంత పట్టించుకోలేదు. పది నిముషాలకి మల్లిఖార్జునరావు వెళ్ళి తలుపు కొట్టగానే అంతవరకూ వెలుగుతున్న లైటు ఆరిపోయింది. మల్లిఖార్జునరావు తలుపులు టకటక కొడుతున్నాడు. కొద్ది సేపటికి మల్లిఖార్జునరావు లోపలికి ప్రవేశించాడు. అతను గదిలోకి ప్రవేశించగానే, గదిలో నుండి ఇద్దరు వ్యక్తులు పరుగెట్టుకుంటూ రోడ్డు మీదకు రావటం, ఆయాసం ఆపుకుంటున్నట్టుగా ఒక్క క్షణం ఆగి చుట్టూ చూశారు. తమని ఎవరూ చూడలేదని గ్రహించుకుని ఇద్దరూ కలసి పారిపోయారు. స్ట్రీట్‌లైట్ల కాంతిలో ఆ ఇద్దర్నీ ఆ ముసలాయన కిటికీలో నుండి స్పష్టంగా చూశారు. అయినా అంత పట్టించుకోలేదు. మల్లిఖార్జునరావు ఆ గదిలోకి వెళ్ళిన కొద్ది నిమిషాలకి లైటు వెలిగింది. లైటు వెలిగిన పది నిమిషాలకి మళ్ళీ లైటు ఆరిపోయింది. కిటికీలో నుండి చూస్తున్న ముసలాయనకి ఇది అంతా ఆశ్చర్యంగా వుంది. అలాగే చూడసాగారు ఆయన.

అంతే! మల్లిఖార్జునరావు గది బయటకు వచ్చేయటం, అప్పటికే ఇద్దరు వ్యక్తులు ఆ గదిలోకి వెళ్ళటం, లైటు వెయ్యటం, వెంటనే 'ఖూనీ ఖూనీ' అని అరవటం, వెళ్తున్న మల్లిఖార్జునరావువైపు చూపిస్తూ, పారిపోతున్నాడు పట్టుకోండి అని అరవటం, మల్లిఖార్జునరావు కంగారుగా, భయంగా పరుగెత్తి కారులోకూర్చుని కారు స్టార్ట్ చెయ్యటం, కారు తుర్రు మనటం జరిగిపోయింది. సుబ్బారావుని ఎవరు ఖూనీ చేశారో ఆ ముసలాయనకి తెలిసిపోయింది. అయినా తనకే తెలియనట్టు గప్‌చిప్‌గా వూరుకున్నాడు.

అయితే కృష్ణసుమంత్ బుఁర చాలా చురుకైనది. కేసులోని న్యాయా న్యాయాలు పరిశీలించి, ఆ చుట్టుపక్కలవున్నవాళ్ళందర్నీ మొత్తం ఆరా తీయించగా, అప్పుడు తెలిసింది ఆ ముసలాయన అంతా చూసినట్టు. ఆయనకి ధైర్యంచెప్పి, పర్వాలేదు చెప్పమంటే అంతా చెప్పారు ఆయన. ఆ స్నేహితుల పోలికలు బట్టి, చుట్టుపక్కల వున్నవాళ్ళని మిగతా ఫ్రెండ్స్‌ని ఆరాతియ్యగా వాళ్ళ పేర్లు వివరాలు చెపితే, ఆ మనుష్యులకోసం గాలిస్తే అతికష్టంమీద వాళ్ళు దొరికారు.

ఒకడు ఏలూరు పారిపోయాడు. తెల్సిన వాళ్ళ యింట్లో వున్నాడు. అతడి పేరు జగన్నాథరావు.

మరొకతను సామర్లకోట పారిపోయాడు, వాళ్ళయింటికి. అతడి పేరు రాఘవరావు.

ఇద్దర్నీ బంధించి, తెప్పించి వారిచేత నిజం అతికష్టంమీద ఒప్పించాడు.


సుబ్బారావుతో అతని రూమ్‌కి వెళ్ళిన జగన్నాథరావు, రాఘవరావు పేకాట ఆడుతూ డబ్బు విషయంలో మాటా మాటా వచ్చి పోట్లాటకు దిగారు. సుబ్బారావు ఒక్కడూ ఒకటి, రాఘవరావు, జగన్నాథరావు ఇద్దరూ ఒకటి అయిపోయారు. ఆ పోట్లాటల్లో అక్కడున్న బాటిల్స్ పగిలిపోయాయి. కసి దీరక బాటిల్ పెంకుతో సుబ్బారావు వీపుమీద గట్టిగా పొడిచేడు రాఘవరావు. ఆ పొడవటంలో గాజుపెంకు గీరుకుని అతని చేతికి గాయంకూడా అయింది. అనుకోకుండా ఖూనీ జరిగిపోవటంతో ఇద్దరు స్నేహితులూ గజగజలాడిపోయి, తాము వచ్చిన గుర్తులేమీ అక్కడ వుండకుండా జాగ్రత్తపడి, సుబ్బారావుని అతి కష్టం మీద కిటికీ తలుపుకి ఆనుకుని గోడకు చేరబడి నిలబడినట్టు నిలబెట్టుంటే, గది తలుపులు కొట్టినట్టు అయితే లైటు ఆర్పేసి సుబ్బారావు శవాన్ని అలా అతి కష్టంమీద నిలబెట్టేసి



బ్రూక్ బాండ్
గ్రీన్ లేబిల్

మంచి కాఫీకి సారవంతమైన రుచికి
ఎల్లప్పుడూ నమ్మవచ్చును






గ్రీన్ లేబిల్ యొక్క రుచి మీరు దీనిని కొన్ని సంవత్సరాలుగా ఇష్టపడేలా చేసింది. సువాసన మరియు సంతృప్తి నిస్తుంది.

మీ కుటుంబ సాంప్రదాయకంగా వచ్చున రుచి

OBM.6306A1TEL

Eswar



మువ్వల మురళి

మెల్లగా తలుపు తీసి తలుపు పక్కని ఒదిగి నిలబడి, మల్లిఖార్జునరావు లోపలకు రాగానే ఆ చీకట్లో అతనికి తెలియకుండా బయటకు పారిపోయారు. ఆ వూళ్ళో వుండడానికి భయపడి ఏలూరు, సామర్లకోట పారిపోయారు.

46

కృష్ణసుమంత్ విజయోత్సాహంతో కోర్టు నుండి బయటకు వచ్చాడు. మల్లిఖార్జునరావు కృతజ్ఞతగా అతని చేతులు పట్టుకున్నాడు.

"బావగారూ! మీ ఋణం నేని జన్మలో తీర్చుకోలేను." అంటున్న అతనికి కళ్లనీళ్లు గిర్రున తిరిగాయి.

"ఇందులో నేను చేసింది ఏముంది? లాయర్‌గా నా ధర్మం నేను నిర్వర్తించాను. న్యాయంకోసం పోరాడాను. నేరస్తుడ్ని నేరస్తుడిగా, నిర్దోషిని నిర్దోషిగా నిరూపించాను. అంతే!" అంటూ చిరునవ్వు నవ్వాడు, ఇదేమంత గొప్ప విషయం కాదు అన్నట్టు.

నిజంగానే అతను ఎన్నోకేసులు గెలిచి, ఎందరి అభిమానాలనో చూరగొన్నాడు. అతనికి అంతా అలా కృతజ్ఞతలు తెలపటం అలవాటే!

విశాలి కూడా కళ్ళనీళ్ళతో అంది, "అన్నయ్యగారూ! మీ మేలు ఎన్నిజన్మలు ఎత్తినా మర్చిపోలేను" అంటూ చేతులు జోడించింది.

"ఏమిటమ్మా ఆ మాటలు" అంటూ ఆమె భుజంపై ఆనీ ఆన్నట్టు చేతో మెల్లగా తట్టాడు.

గోవిందమ్మ నిశ్శబ్దంగా కళ్ళు తుడుచుకుంది.

హరిత అందరికీ దూరంగా నిలబడిపోయింది.

కృష్ణసుమంత్ ఆమెవైపు అసలు చూడలేదు. అతను కారులో వెళ్లిపోయాడు.

మల్లిఖార్జునరావు, విశాలి, గోవిందమ్మ, హరిత అంతా టాక్సీలో యింటికి వచ్చేశారు.

* * *

హరిత పుట్టింటికి వచ్చేసి మూడునెలలు అవుతూంది. కృష్ణసుమంత్ ఆమెను యింటికి రమ్మని కబురు చెయ్యలేదు. యింట్లో అంతా అసలు ఆ మాటే మర్చిపోయారు. మల్లిఖార్జునరావుకి మెడ్రాసు వెళ్ళి రావాలన్న ఆలోచన కూడా లేదు.

రోజులు గడుస్తున్నాయి. రెండు రోజులకొకసారి విశాలి, మల్లిఖార్జునరావు ఎక్కడికో వెళ్లి వస్తున్నారు. ఎక్కడికి వెళ్ళింది వాళ్ళు చెప్పటం లేదు. హరిత అడగటం లేదు.

రోజా ఆ యింట్లోనే వుందా? లేదా? అన్న విషయం ఆమెకు తెలియటం లేదు.

తల్లి కూడా కృష్ణసుమంత్ గురించి మాట్లాడటం లేదు. హరితకు అంతా ఆశ్చర్యంగా, మనసులో దుఃఖంగా అనిపించసాగింది. తనపై తనకే అసహ్యం కలగసాగింది. జీవితం అంటే విరక్తి అయిపోతూంది.

ఇప్పుడు తను చావడానికి కూడా అవకాశం

శ్రేదు ఆ అవకాశం కూడా పోగొట్టుకుంది. హరిత రాత్రి, పగలూ అలా కుమిలి కుమిలి ఏడ్వసాగింది. కళ్ళు మూసుకుంటే భయంకర మైన కలలు, పిచ్చి ఆలోచనలు తనని ఒంటరిదాన్ని చేసి, పీడిస్తున్నాయి.

తొందరపడి యింట్లోంచి పారిపోయి వచ్చానేమో! అనీ, కాసేపు పారిపోయి వచ్చే యడమే మంచి పని అయింది అనీ, అలా ఆలోచిస్తూ రోజులుబరువుగా దొర్లిస్తూంది.

ఆ రోజు ఆదివారం ఉదయం పది గంట లకు గోవిందమ్మ, విశాలి గుడికి వెళ్ళారు. మల్లిఖార్జునరావు యింటివద్ద లేడు. హరిత ఒక్కర్తే వుంది యింట్లో. తలుపులు దగ్గరకు చేరవేసి వున్నాయి. హరిత గదిలో చీర యిస్త్రీ చేసుకుంటూంది.

పక్కకు తిరిగి గుమ్మం దగ్గర చప్పుడు అవటంతో తలతిప్పి చూసింది.


కృష్ణసుమంత్ గుమ్మంలో నిలబడి వున్నాడు. చేతిలో యిస్త్రీపెట్టె, పక్కన పెట్టి నిటారుగా నిలబడిపోయింది. అతను చిరునవ్వుతో ఆమెవైపే చూస్తూ—

"ఇంట్లో ఎవరూ లేరా?" మృదువుగా ప్రశ్నించింది, అతని కంఠస్వరం.

లేరన్నట్టు తల తిప్పింది.

"హరితా! నీతో మాట్లాడాలనివచ్చాను."

ఏమిటి? అన్నట్టు చూసింది, కొద్దిగా ఇటు తిరుగుతూ. అప్పుడు చూశాడు ఆమెను పరీక్షగా.



హరిత మునుపటి కంటే రంగు వచ్చి పచ్చగా వుంది. కొద్ది ఒళ్ళు వచ్చినట్టు నిండుగా వుంది. ఆ శరీరంలో మార్పులు, ఆ నిండుతనం చూస్తూనే కృష్ణమూర్తి కళ్ళు ఆనందంతో తళుక్కుమన్నాయి.

ఆపుకోలేని సంతోషంతో, "హరితా!! నువ్వు,నువ్వు నాకీసంగతి ఎందుకుచెప్పలేదు" అంటున్న అతని కంఠం కాస్త వణికింది.

హరిత తన యింటికి వచ్చినప్పుడు సన్నగా, నీరసంగా, కళ్ళు లోతుకుపోయి, మనిషి దిగులుగా ఎలాగోవుంది. అప్పుడు చూశాడు. మల్లిఖార్జునరావు కేసు గొడవల్లో పడి ఆమెను అసలు సరిగ్గా చూడనేలేదు. ఆమెను మూడునెలలు తరువాత సరిగ్గా ఇప్పుడే చూడటం. అత్యంత అపురూపమైన భావన అతని గుండెల్లో వెల్లువలా పొంగుతూంది.

అతని కళ్లల్లో కాంతి, ముఖంలో గర్వరేఖ చూస్తూనే హరిత ముఖం ఎర్రబడిపోయింది. అతనికి సమాధానం చెప్పలేనట్టు తల వంచేసింది.

"హరితా ! ఈ సంగతి అమ్మానాన్నగారికి తెలిస్తే ఎంత సంతోషిస్తారో" అన్నాడు సంతోషంగా.

ఆ మాటలు వింటూనే చివ్వున తలఎత్తి చూసింది. రోషావేశాలతో గుక్కతిప్పుకోకుండా అంది—

"సంతోషం ఎవరికి ! మీకా ! మీరు మన స్ఫూర్తిగానే ఆ మాట అంటున్నారా ? ఒక అభాగ్యురాలి కడుపున పుట్టబోతున్న నా బిడ్డ దురదృష్టవంతుడు."

"హరితా !" వినలేనట్టుగా అతని ప్రాణం విలవిల్లాడింది.

"ఏం ! ఎందుకు ? వున్నమాట అంటున్నాను. పుట్టపోతున్న నా బిడ్డ తండ్రికి దూరం అయి పెరగవలసిందేగా ! వాడికి తల్లి వుండీ లేనట్టే. అసలు వాడు ఏమి ఆశించి ఈ భూమ్మీద పుట్టబోతున్నాడో నాకు అర్థం కావటంలేదు. నా దురదృష్ట జీవితమే నాకు భారమైతే, వాడి భారం కూడా నా నెత్తిన పడేస్తున్నాడు ఆ దేముడు. వాడు పుట్టగానే ఛస్తే పీడా వదిలిపోతుంది."

"హరితా!" పట్టరాని ఆవేశంతో అరిచాడు.


"నీకు అసలు ఒంటిమీద తెలివి వుందా? నువ్వు ఏం మాట్లాడుతున్నావో నీకు తెలుస్తూందా ?"

"ఆహా!" అంది నిర్లక్ష్యంగా. "వాడు పుట్టి సుఖపడేదేముంది! వాడ్ని చూసి నేను ఏడ్వాలి. నాలాటి దురదృష్టవంతురాలి కడుపున పుట్టినందుకు వాడుఏడ్వాలి. అదే ఏ రోజా కడుపునో పుడితే మీ చేతుల్లో అల్లారు ముద్దుగా పెరిగేవాడు" అంది కన్నీళ్ళతో.

ఆ మాటలు వినటంతోనే అతని ముఖం గంభీరంగా, రాయికంటే కఠినంగా మారిపోయింది. బలవంతంగా కోపం ఆపుకుంటూ అడిగాడు—

"నేను రేపు ఫ్లయిట్‌లో మద్రాసు వెళ్తున్నాను. నువ్వు వస్తావా? రావా? అమ్మా, నాన్నగారు నిన్ను తీసుకురమ్మని మరీ మరీ చెప్పారు."

ఆ మాటలతో రోషంగా తల ఎత్తింది. "అమ్మా, నాన్నగారు నన్ను తీసుకురమ్మని చెప్పారు. అందుకు మీరు నన్ను రమ్మని పిలవడానికి వచ్చారు." 'లేకపోతే రాకపోదురు' అన్నట్టు చూసింది. [ఇంకా వుంది]



ఉత్తరాలు

ముఖచిత్రం

10—10—80వ తేదీనాటి మా అభిమాన ఆంధ్ర సచిత్ర వారపత్రిక ఎన్. టి. రామారావు, జయసుధ జంట ముఖచిత్రం ఎంతో ఆకర్షణీయంగా ఉంది. ప్రపంచంలో జరిగే వింతలను మీరు ఫాల్కన్ని డైరీ ద్వారా అందిస్తున్నందుకు థాంక్స్.

జావీద్, సుదర్శన్, బ్రహ్మేశ్వరరెడ్డి (అం ౦ పూరు)

* * *

'శారద' ముఖ చిత్రముతో వెలువడిన సంచిక అత్యంత ఆకర్షనీయంగ ఉంది. 'మేడవేసిచూడు' అనే పెద్దకథ చాలా బాగుంది. ఆకథ మా ఇంటిల్లిపాదిని ఆకర్షించింది. 'ప్రేమతీర్థం'సీరియల్ చాలా బాగుంది. చాలా మంచి సీరియల్‌ను ప్రచురిస్తున్నారు. 'ఫాల్కన్ని డైరీ'లోని విషయాలు చాలా బాగున్నాయి. మీరు ప్రచురించిన కార్టూన్స్ మమ్మల్ని చాలా నవ్వించాయి. ప్రతివారం ఎక్కువగా కార్టూన్‌లను ప్రచురిస్తున్నారు. మా అభిమాన ఆంధ్ర సచిత్రవారపత్రికపై ప్రతివారం అందమైన ముఖచిత్రాలు ప్రచురిస్తున్నందుకు మా స్పెషల్ థ్యాంక్స్.

కె. లలిత, శ్రీరాంరెడ్డి, రవీందర్‌రెడ్డి, నరేందర్‌రెడ్డి (వనపర్తి)

* * *

నటి 'అంజలీనాయుడు' ముఖ చిత్రంతో వెలువడిన 3—10—80 మా అభిమానపత్రిక ఆకర్షనీయంగా ఉన్నది. మంచి ముఖచిత్రాలనే ప్రచురించే మీరు అట్టకు వెనుక వైపు మంచిదృశ్యాలు ప్రచురిస్తే బాగుంటుంది.

ఇందులో ప్రచురించిన మూడు కథలూచిన్నవే అయినా బాగున్నాయి. మువ్వలమురళి ఎక్కువగా ప్రచురించినా తక్కువే అనిపించేంత ఇంటరెస్టింగుగా సాగుతోంది.

ఎన్. అన్వర్‌హుస్సేన్ (గిరింపేట)

వ్యాసం

మూడుసార్లు "ఊర్వశి"అవార్డులు సాధించి, తెలుగు జాతికి గర్వకారణంగా నిలిచిన, "సహజనటి" శారద ముఖచిత్రంలో వెలువడిన ఈవారం "పత్రిక" నిండుతనంగా ఉంది. 37వ పేజీలో "భూమిమీద ప్రాణికోటి ఏనాటిది" వ్యాసం బహు విజ్ఞానదాయకంగా ఉండి, చక్కటి విషయాలు తెలియపరిచింది. కాలిఫోర్నియా, ఆస్ట్రేలియా శాస్త్రవేత్తలు అన్వేషణ అపురూపమైనది. ఆ విశ్వవిద్యాలయ శాస్త్ర పరిశోధకులకు "మానవజాతి" ఎంతో ఋణపడి ఉంటుంది. ప్రపంచంలో సైన్స్‌ను మించిన ప్రగతి మరేది ఉండబోదన్న సత్యం మరింత బలమై, నిరూపించింది. పెన్మత్స సూరిబాబు (హైదరాబాద్)

Printed and Published by S. Nageswara Rao at the Andhra Patrika Press, Mallikarjuna Rao Street Gandhinagar, Vijayawada-3. Editor : S. Radhakrishna.

"అల్లరి బావ"లో జయప్రద, కృష్ణ.

